తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-3-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 39, పేజీలు : 12 వెల : 6.50



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


మూడోసారి చైనా అధ్యక్షుడిగా జిన్‌పింగ్ 5లో

హెచ్3 ఎన్2 వైరస్‌తో ఇద్దరు మృతి

# నిందితుడు భాస్కర్ రిమాండ్‌కు తిరస్కృతి

## స్కిల్‌డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో కీలకపరిణామం

## సిఐడి పిటిషన్‌కు కోర్టు నిరాకరణ

**విజయవాడ,మార్చి10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది.ఈ కేసుల్లో కీలక నిందితునిగా ఉన్న జీవీఎస్ భాస్కర్‌ను సీఐడీ ఉత్తర ప్రదేశ్‌లోని నోయిడాలో అరెస్ట్ చేసింది. ఆయనను ట్రాన్సిట్ వారెంట్‌పై విజయవాడ సీఐడి కోర్టు తీసుకుని వచ్చారు.కోర్టు ఆయనకు రిమాండ్ పంపేందుకు నిరాకరించింది. ఆ మేరకు సిఐడి దాఖలు చేసిన పిటిషన్ కోర్టు తిరస్కరించింది.భాస్కర్‌ను సీఐడీ అధికారులు విచారించాలనుకుంటే 41-ఏ సీఆర్పీసీ ప్రకారం చేయవచ్చునని కోర్టు ఆదేశాలు జారీ చేసింది.దీంతో ఆ ఆదేశాలపై ఏపీ హైకోర్టును సీఐడీ ఆశ్రయించింది.హైకోర్టులో లంచమోషన్ పిటిషన్ వేసింది.ఈ పిటిషన్‌ను విచారణకు హైకోర్టు అనుమతించింది.సీమెన్ ఇండ స్ట్రియల్ సాఫ్ట్‌వేర్ ప్రైవేటు లిమిటెడ్ మాజీ ఉద్యోగి జీవీఎస్ భాస్కర్‌ను ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో ఆయన నివాసంలో సిఐడీ అదుపులోకి తీసుకుంది.అనంతరం ఆయన్ని కోర్టులో హాజరు పరిచి ట్రాన్సిట్ వారెంట్‌పై విజయవాడకు తీసుకుని వచ్చారు.నిబంధనలను అనుసరించి విజయవాడలోని సీఐడీ కోర్టులో ఆయనను హాజరు పరిచారు. జీవీఎస్ భాస్కర్‌తో పాటు ఈ కేసులో ఇప్పటి వరకు 8మందిని సిఐడీ అరెస్ట్ చేసింది. ప్రాజెక్టు వ్యయాన్ని భారీగా పెంచేసి రూ.371కోట్ల ప్రజా ధనాన్ని గత ప్రభుత్వ హయాంలో దారి మళ్లించినట్లు ఆరోపణలున్నాయి. ఈ స్కామ్‌లో జీవీఎస్ భాస్కర్ ప్రధాన పాత్రను పోషించారని సీఐడీ దర్యాప్తులో వెల్లడించింది. టీడీపీ ప్రభుత్వం సీమెన్స్ కంపెనీ ముసుగులో డొల్ల కంపెనీలతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం రూపకల్పనలో భాస్కర్ కీలకంగా ≫2

# ఎపి ఆర్థికవృద్ధిరేటు అధికం

## ఎస్ఎల్‌బిసి సమావేశంలో సిఎం జగన్

## వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యసాధనా అధికమే

## విద్యా, గృహరుణాలు మరింతగా ఇవ్వాలని బ్యాంకులను కోరిన సిఎం



శుక్రవారం ఎస్ఎల్‌బిసి చైర్మన్ ఎ.మణిమేకలై తదితరులు సిఎం జగన్‌ను సత్కరిస్తున్న దృశ్యం

**విజయవాడ,మార్చి10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో బ్యాంకింగ్ వ్యవస్థ అద్భుత విజయాలను సాధిస్తోందని,2022-23 ఆర్థిక సంవత్సరానికి సబంధించి మొదటి తొమ్మిది నెలల్లోనే వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలకు మించి సాధించిందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.ఇది 124.69శాతంగా ఉందని చెప్పడానికి సంతోషకరంగా ఉందన్నారు.ప్రభుత్వం చురుకైన విధానాల వలన గత ఆర్థిక సంవత్సరం రాష్ట్రం 11,43శాతం జీఎస్‌డీపీ వృద్ధి రేటను సాధించిందన్నారు.ఇది దేశంలోని అన్ని రాష్ట్రాలకన్నా అధిక వృద్ధి రేటు సాధించామన్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ లక్ష్యాలను అధిగమస్తామన్నారు. విద్యా, గృహ నిర్మాణాలకు బ్యాంకర్లు మరింత అధికంగా రుణాలు ఇవ్వాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధ్యక్షతన శుక్రవారం ముఖ్యమంత్రి మజిలీ కార్యాలయంలో రాష్ట్రస్థాయి బ్యాంకుల సమావేశం (ఎస్ఎల్‌బీసీ)222 జరిగింది.ఈ సమావేశంలో ఎస్ఎల్‌బీసీ గత ఏడాది ఎంతమేర రుణ ప్రణా ళిక లక్ష్యాలను చేరుకున్నట్లు తెలిపింది. ప్రాథమిక రంగానికి ఇవాల్సిన రుణాలన్ని దాదాపు ఇచ్చామని తెలిపింది.మిగిలిన రంగాలకు నిర్దేశించుకున్న లక్ష్యాల కన్నా ఎక్కువ రుణాలను ఇచ్చామని వెల్లడి చేసారు. ప్రాథమిక రంగానికి 2022-2రుణ ప్రణాళికలక్ష్యం రూ. 2,35,680 కోట్లు ఇచ్చిన రుణాలు రూ. 2,34,442 కోట్లు అని తెలిపింది.99.47శాతం లక్ష్యాన్ని చేరుకున్నామని ఎస్ఎల్‌బీసీ తెలిపింది. వ్యవసాయరంగానికి రుణాల లక్ష్యం రూ.1,64,740 కోట్లు నిర్దేశించినట్లు ఎస్ఎల్‌బీసీ తెలిపింది. అంతకన్నా ఎక్కువగా రూ.1,72,225 కోట్లు ఇచ్చామని ఎస్ఎల్‌బీసీ తెలిపింది. అంటే 104.54 శాతం చేరుకున్నామని ఎస్ఎల్‌బీసీ వివరించింది. ఎంఎస్ఎంఈ రంగానికి రుణాలు లక్ష్యం రూ.50,100 కోట్లు నిర్దేశించామన్నారు. అంతకన్నా ఎక్కువగా 5,149 కోట్లు ఇచ్చామని ఎస్ఎల్‌బీసీ వెల్లడించింది. ప్రాథమికేతర రంగానికి రూ.83,800కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్య నిర్దేశితమని ఎస్ఎల్‌బీసీ తెలిపింది.దాదాపు రెట్టింపు స్థాయిలో రూ.1,63,903 కోట్లు అంటే 195.59శాతం మేర రుణాలు ఇచ్చామని ఎస్ఎల్‌బీసీ సమావేశంలో స్పష్టం చేసింది. ఎస్ ఎల్ బీసీలో సీఎం జగన్ మాట్లాడుతూ కొన్ని రంగాలకు సంబంధించి పనితీరు చాలా ప్రశంసనీయంగా ఉందన్నారు. అయినప్పటికి ≫2

# వైఎస్సార్సీ హయాంలో స్కీమ్‌ల కంటే స్కామ్‌లే ఎక్కువ

## మదనపల్లెను జిల్లా కేంద్రం చేస్తాం

## బహిరంగసభలో నారా లోకేష్

**మదనపల్లె, మార్చి 10 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో స్కీమ్‌ల కంటే స్కామ్‌లే ఎక్కువుగా జరుగుతున్నాయని మాజీ మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ తెలిపారు. శుక్రవారం మదనపల్లె సమీపంలోని టికెఎం వెంచర్‌లో జరిగిన బహి రంగసభలో ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ ఏ పథం ప్రారంభించిన అందులో ఎక్కువ అవి నీతే ఉంటుందన్నారు. చంద్రబాబు పాలనలో సన్‌రైజ్ ఏపిగా ఉంటే జగన్ పాలనలో ఫినిష్ ఆంధ్రాగా ఉంటుందన్నారు. ముస్లింల కోసం ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేస్తామని, రాష్ట్రం లోనే టమోటా వ్యాపార లావాదేవీలకు పేరుపొందిన మార్కెట్‌యార్డును దత్తత తీసుకొని రైతులను అన్ని విధాల ఆదుకొంటామన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే మదనపల్లె, తంబళ్లపల్లె, పుంగనూరు, పీలేరు నాలుగు నియోజకవర్గాలను కలిపి మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటి స్తామన్నారు. ఎంతో పవిత్రభూమిగా పేరుపొందిన మదనపల్లె స్వాతంత్ర్య ఉద్యమాలకు పుట్టిన గడ్డ అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మగాంధీ మదనపల్లెకు వచ్చినపుడు భారీగా విరాళాలు ఇచ్చి గొప్ప మనసును చాటుకొన్నా రన్నారు. బ్రిటీష్‌వాళ్ళను తరిమికట్టేలా బిటి కళాశాల విద్యార్థులు ముందుకు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారన్నారు. జాతీయ గీతమైన జనగణమనను విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ ఇదే మదనపల్లెలోని బెంగాళి నుంచి ఆంగ్లంలోకి అనువధించారన్నారు. మంత్రి పెద్దిరెడ్డి కుటుంబం మదనపల్లెను నిర్లక్ష్యం చేస్తూ ఈ ప్రాంత ప్రజలను అవమానపరుస్తున్నారన్నారు. ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక ఎంపి, మంత్రి ఉండికూడా పట్టణానికి అన్యాయం చేశారన్నారు. ఉమ్మడి చిత్తూరుజిల్లాలో పెద్దిరెడ్డి కుటుంబం ఇసుక, మట్టి, భూకబ్జాలు, అక్రమ క్వారీల పేరుతో వేల కోట్లు దోచుకొంటున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే వక్ఫ్‌బోర్డు ఆస్థులకు సంబంధించి అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. అక్రమాల్లో ఎంపి, ఎమ్మెల్యే, మంత్రులు భాగస్వామ్యం అని తెలిపారు. బాహుదా ప్రాజెక్టు నుంచి రోజుకు 100ట్రిప్పర్లు అక్రమంగా తరలిస్తూ లక్షలాదిరుపాయలు దండుకొంటున్నారన్నారు. బిల్డప్ బాయ్‌గా జగన్ వ్యవహరిస్తున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాలు అన్ని కొనసాగిస్తామన్నారు. వైకాపా పాలనలో ఎస్సీ, ఎస్టిలతో పాటు మైనార్టీలకు రక్షణ కరువైందన్నారు. వైకాపా దాడులు అరికట్టాలంటే టిడిపిని ఆదరించాలని కోరారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా వైకాపా అరాచకాలు ఎక్కువ అవుతున్నాయన్నారు. చంద్రబాబు పాలనలో ముస్లింలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. కల్తి మద్యంతో ప్రజల ఆరోగ్యాలతో ఆడుకొం ≫2



శుక్రవారం మదనపల్లెలో జరిగిన సభలో మాట్లాడుతున్న నారా లోకేష్

# ఆందోళనలు కొనసాగిస్తాం

## షెడ్యూల్‌ను సిఎస్‌కు అందజేసిన ఉద్యోగ సంఘం నేతలు

**సచివాలయం, మార్చి 10, ప్రభాతవార్త:** ఏపిజెఏసి అమరావతి రాష్ట్ర కమిటి అధ్యర్యంలో ఉద్యోగుల ఆందోళనా కార్యక్రమాల షెడ్యూల్‌ను సిఎస్‌కి సియస్ క్యాంపు కార్యాలయంలో అందజేసినట్లు ఆ సంఘనాయకులు బొప్పరాజు, పలిశెట్టి దామోదరరావు తెలిపారు. ఏపిలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక,రిటైర్డు, కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్యధోరణికి నిరసనగా ఉద్యోగుల నుండి వస్తున్న వత్తిడి మేరకు దశల వారిగా ఆందోళనా కార్యమ్రాలను కొనసాగించాలని రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్ణయం తీసుకున్న విషయం తెలసిందేనన్నారు. రెండు సంవత్సరాలుగా ఉద్యోగులకు చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకపోవడం, ఉద్యోగులకు చట్ట ప్రకారం చెల్లించాల్సిన అన్నీ రకాల ఆరియర్సు, లీవ్ ఎన్ క్యాష్మెంట్లు, మెడికల్ రీయింబర్స్ మెంటు బిల్లులు, డిఏ బకాయిలు, కొత్తగా ఇవ్వాల్సిన డిఏలు తదితర ఆర్థికపరమైన అంశాలతో పాటు ప్రభుత్వమే హామీ ఇచ్చిన ≫2

# పోలీసు వలలో హవాలా దోపిడీ ముఠా

## భారీగా డబ్బును పక్కా ప్లాన్‌తో దోపిడి చేసిన కేరళ ముఠాను పట్టుకున్న అనంత పోలీసులు

## మధ్యప్రదేశ్ తుపాకుల ముఠా, నైజీరియన్ ముఠాలకు చెక్ పెట్టిన అనంత పోలీసులు

## ఆపరేషన్ అనంతతో శ్రీధరన్ ముఠాలోని నలుగురి అరెస్టు

## రూ.1.89 కోట్ల నగదు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న డబ్బును పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

**అనంతపురం క్రైం, మార్చి 10 ప్రభాతవార్త:** ఇటీవల కాలంలో మధ్యప్రదేశ్‌కు చెందిన తుపాకుల ముఠాలు, బెంగళూరు రౌడీషీటర్ల అరాచకాలు/అక్రమాల గుట్టు రట్టు తర్వాత నైజీరియన్ డ్రగ్స్ ముఠా ఆగడాలు పసిగట్టాక నటోరియస్ శ్రీధరన్ గ్యాంగుపైఆపరేషన్ అనంత చేపట్టి చాకచక్యంగా హవాలా సొమ్మును దోపిడి చేసిన కేరళ ముఠాను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని వారినుంచి రూ.1.89కోట్లనగదు, 2 కార్లు, 5మొబై ≫2

# 13 దాకా అవినాష్‌ను అరెస్టు చేయొద్దు

## సిబిఐకి హైకోర్టు ఆదేశం



**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** వై.ఎస్ వివేకా హత్య కేసులో సిబిఐ తనను అకారణంగా వేధిస్తోందని కడప ఎంపి అవినాష్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో దాఖలు చేసిన అత్యవసర పిటిషన్ శుక్రవారం నాడు విచారణకు వచ్చింది. దీనిపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అవినాష్ రెడ్డిని సోమవారం వరకు అరెస్టు చేయవద్దని సిబిఐని హైకోర్టు ఆదేశించింది. అంతకుముందు అవినాష్ రెడ్డి హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో పలు సిబిఐ గురించి పలు ఆరోపణలు చేశారు. వివేకానంద రెడ్డి హత్య కేసుకు సంబంధించి విచారణలో భాగంగా తనపై సిబిఐ తీవ్రమైన చర్యలు తీసుకోకుండా చూడాలని అవినాష్ రెడ్డి తన పిటిషన్‌లో కోరారు. ఓవైపు ఈ కేసుకు సంబంధించి అవినాష్‌రెడ్డి కోఠిలోని సిబిఐ కార్యాలయంలో విచారణలో వుండగానే దీనిపై హైకోర్టులో విచారణ సాగింది. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి తరపున ఆయన న్యాయవాది వాదించారు. సిబిఐ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు తన క్లయింట్ సమాధానాలు ఇచ్చారని, విచారణకు పూర్తిగా సహకరిస్తూనే వున్నారని తెలిపారు. అయితే విచారణలో భాగంగా అవినాష్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలాన్ని సిబిఐ యధాతథంగా నమోదు చేస్తు ందనే నమ్మకం లేదని న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. దీనిపై సిబిఐ తరపున వాదించిన న్యాయవాది అవినాష్ రెడ్డి విచారణకు సంబంధించి వీడియో రికార్డింగ్ చేస్తున్నామని తెలిపారు. ఇందులో ఎలాంటి అపనమ్మ ≫2


వివేకా హత్య ఆస్తుల కోసమే 6లో

సిబిఐ విచారణ సవ్యంగా సాగడంలేదు: అవినాష్





**VISAKHAPATNAM: PENDURTHI:** VARUN MOTOR: 7799224440 | **GAJUWAKA:** VARUN MOTOR: 9642225148 | **SRIKAKULAM:** VARUN MOTOR-PEDDAPADU: 8886521999 | **MURALINAGAR:** VARUN MOTOR: 9885555857 | **VIZIANAGARAM:** JAYABHERI-BALAJI JUNCTION: 8886662205 | **RAJAHMUNDRY:** SB MOTOR: 9701681124 | VARUN MOTORS: 9885808444 | **KAKINADA:** SB MOTOR: 8886661920, VARUN MOTOR: 8142332266, 9885555857 | **JAYABHERI:** 8919907003, 7780636899.



శుక్రవారం న్యూఢిల్లీలోని హైదరాబాద్‌హౌస్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ప్రధాని మోడీ, ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్

## భారతీయుల భద్రతకు ఆస్ట్రేలియా ప్రధాని హామీ

### ఆలయాలపై జరిగిన దాడులను ప్రస్తావించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మార్చి 10:** ఆస్ట్రేలియాలోని భారతీయుల భద్రతపై ఆ దేశ ప్రధాని ఆంటోనీ అల్బనీస్ తనకు హామీ ఇచ్చారని ప్రధాని మోడీ తెలిపారు. ఇటీవల ఆస్ట్రేలియాలోని హిందూ ఆలయాలపై జరిగిన దాడుల విషయం ఇద్దరి మధ్యా జరిగిన చర్చల్లో ప్రస్తావనకొచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఇద్దరు ప్రధానులు సంయుక్త మీడియా సమావేశం నిర్వహించారు. ప్రధాని మోడీ మాట్లాడుతూ.. 'ఆస్ట్రేలియాలో దేవాలయాలపై దాడులకు సంబంధించిన నివేదికలు చూశాను. ఆ అంశాన్ని ఆస్ట్రేలియా ప్రధానికి తెలియజేశాను. ఆయన ఆస్ట్రేలియాలోని భారతీయుల భద్రత, శ్రేయస్సుకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని మాట ఇచ్చారు' అని తెలిపారు. గతవారం బ్రిస్బేన్‌లోని హిందూ ఆలయం శ్రీలక్ష్మీ నారాయణ్ ఆలయంపై ఖలిస్థాన్ మద్దతుదారులు దాడి చేశారు. ఆస్ట్రేలియాలో గత రెండు నెలల్లో హిందూ ఆలయాలపై జరిగిన దాడుల్లో ఇది నాలుగోది. అలాగే ఇరు దేశాలకు సంబంధించిన ద్వైపాక్షిక అంశాలపైనా ఇరువురు ప్రధానులు చర్చించారు. 'భారత్,ఆస్ట్రేలియా క్వాడ్‌లో సభ్యదేశాలు. ఈ యేడాది మేలో జరగనున్న సమావేశం కోసం ఆస్ట్రేలియా ప్రధాని నన్ను ఆహ్వానించారు. సెప్టెంబర్‌లో జరిగే జి 20 సమావేశానికి హాజరు కావాలని ఆయనను ఆహ్వానించాను' అని ప్రధాని మోడీ తెలిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ రంగం, ఖనిజ తవ్వకాలులాంటి అంశాల్లో సంబంధాలు మెరుగుపరచుకోవడం లక్ష్యంగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇండోపసిఫిక్ ప్రాంతంలో చైనా సైనిక కార్యకలాపాలు పెరుగుతున్న నేపథ్యంలో స్థానిక పరిస్థితులపై నేతలు సమీక్ష జరిపారు. గురువారం ఇరువురు ప్రధానులు బోర్డర్..గావస్కర్ సిరీస్‌లో భాగంగా అహ్మదాబాద్‌లో జరుగుతున్న నాలుగో టెస్ట్ మ్యాచ్‌ని తిలకించారు. 75 యేళ్ల ఇండో..ఆస్ట్రేలియా మైత్రి సంబరాల్లో భాగంగా మోడీ, అల్బనీస్ స్టేడియానికి వెళ్లారు.

# ఎపి ఆర్థికవృద్ధిరేటు అధికం

>> కొన్ని రంగాలకు సంబంధించి గమనించిన అంశాలను బ్యాంకింగ్ రంగం దృష్టికి తీసుకువస్తున్నానన్నారు. విద్య,గృహ నిర్మాణ రంగాలకు సంబంధించి నిర్దేశించుకున్న లక్ష్యాల స్థాయి కన్నా రుణాలు తక్కువగా ఉన్నాయన్నారు. విద్యారంగానికి కేవలం 42,91శాతం, గృహ నిర్మాణ రంగానికి 33.58శాతం మాత్రమే రుణాలు ఇచ్చాయన్నారు. సామాజిక – ఆర్థిక ప్రగతిలో ఈ రెండు రంగాలు అత్యంత కీలకమన్నారు.బ్యాంకింగ్ రంగాలు విద్య,గృహ నిర్మాణం రంగాల పట్ల మరింత సానుకూల దృక్పథంతో,అనుకూల కార్యచరణత ముందడుగు వేయాలని కోరుతున్నట్లు తెలిపారు.30.75 లక్షల ఇళ్ళ పట్టాలు పంపిణీ చేసామన్నారు. ప్రభుత్వమే ఈ ఇళ్ళ స్థలాలు సేకరించి, లబ్దిదారులకు ఉచితంగా పంపిణీ చేసిందన్నారు.ఈ ఏప్రిల్ నెలలో మరో 3లక్షల ఇళ్ళను నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. వీటితో కలిపి మొత్తం 25లక్షల ఇళ్ళు నిర్మించబోతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ళ నిర్మాణానికి ఉచితంగా ఇసుకను అందిస్తోందన్నారు.సిమెంటు, స్టీలు రాయితీ ధరలకు అందిస్తోందన్నారు. వీటికి అదనంగా ఇళ్ళ నిర్మాణ లబ్దిదారులకు రూ.35వేలు రుణం,3శాతం వడ్డీతో అందించాలని బ్యాంకులతో చర్చిచామన్నారు.గృహనిర్మాణ రంగంలో బ్యాంకులు మరింత ఊతం ఇవ్వాలన్నారు. వ్యవసాయ రంగా నికి వస్తే స్వల్పకాలిక పంట రుణాల విషయంలో నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చూస్తే కేవలం 83.36శాతం మాత్రమే చేరుకున్నామన్నారు. ఎస్ఎల్‌బీసీ దీనికి సంబంధించిన కారణాలపై దృష్టి పెట్టాలని సీఎం జగన్ కోరారు.ఇక కౌలు రైతులకు రుణాలు ఇచ్చే విషయంలో బ్యాంకింగ్ రంగం బాగా సహకరించాలన్నారు. నిర్దేశిత లక్ష్యాలకన్నా చాలా తక్కువగా 49.37శాతం మాత్రమే రుణాలను ఇచ్చా రన్నారు.1,63,811 మంది కౌలు రైతులకు మాత్రమే వారి ఖాతాలకు క్రెడిట్ పొడిగించారన్నారు. కౌలు రైతులకు బ్యాంకులు మరింత బాసట నిలవాలన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇచ్చే రుణాలపై వడ్డీ విషయంలో బ్యాంకర్లు పునర్ పరిశీలన చేయాలన్నారు.

మహిళలు దాచుకున్న డబ్బుపై నాలుగు శాతం వడ్డీని ఇస్తూ వారికి ఇచ్చే రుణాలపై అధిక వడ్డీలు సరికాదన్నారు.తక్కువ వడ్డీకి వారికి రుణాలు ఇవ్వాలన్నారు.వీరి పట్ల బ్యాంకులు ఉదారతతో ఉండాలన్నారు. సున్నా వడ్డీ,చేయూత,ఆసరా వంటి పథకాల వల్ల నేడు ఆంధ్రప్రదేశ్‌లో స్వయం సంఘాల మహిళలు దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచారన్నారు. చిరు వ్యాపారులు సాంప్రదాయ చేతి వృత్తుల వారి అవసరాలను తీర్చడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జగనన్న తోడు పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. రూ.10,000 చొప్పున రుణాలను అందిస్తూ,వీటిపై వడ్డీ బారాన్ని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందన్నారు.ఇప్పటి వరకు 25 లక్షల మంది రుణాలు పొందారన్నారు. వీరికి రుణాలు ఇవ్వడానికి బ్యాంకింగ్ రంగం కూడా చక్కటి ఉత్సా హన్ని ప్రదర్శించిందన్నారు.ఈ ఏడాది కూడా బ్యాంకర్లు అదే ఉత్సాహన్ని కొనసాగించాలని కోరారు. జగనన్న తోడు తదుపరి దశను 2023 జూలైలో ప్రారంభించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా సిద్దమ వుతుందన్నారు.

రాష్ట్రంలో వ్యాపార అనుకూల వాతావరణం,దృఢమైన మౌలిక సదుపాయాల లభ్యత, నైపుణ్యం కలిగిన మానవశక్తి, స్వాభావిక సహజ ప్రయోజనాల కారణంగా ఈ నెల 3,4 తేదీల్లో విశాఖ పట్టణంలో గ్లోబల్ ఇన్వస్టర్ సమ్మిట్ కార్యక్రమానికి అద్భుతమైన స్పందన లభించిందన్నారు.

ఈ సదస్సు వేదికగా రాష్ట్రంలో పెట్టుబడులకు తమ కృత నిశ్చయాన్ని వ్యక్తం చేసారు.352 ఎంవోయులు ఈ సదస్సులో కుదిరాయన్నారు. రూ.13,05,663 కోట్లు పెట్టుబడులు, 6,03,2234 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. ఎలాంటి అవంతరాలు లేకుండా ఈ పెట్టుబడులు పెట్టేందుకు రుణాలు లభ్యత అనేది చాలా ముఖ్యమన్నారు. అలాగే అనుబంధ యూనిట్లుకు అవసరమైన మద్దతుకు కూడా బ్యాంకింగ్ రంగం అందిస్తుందన్నారు.దీనికి సంబంధించి అధికారులు ఎప్పటికప్పుడు వస్తున్న పరి శ్రమలు తదితర అంశాలకు సంబంధించి సమాచారాన్ని బ్యాంకులకు అందిస్తారన్నారు.ఈ సమాచారం ఆదారంగా వారికి క్రెడిట్ సౌకర్యాన్ని కల్పించే దుకు బ్యాంకులు ముందుకు రావాలన్నారు. ఎస్ఎల్‌బీసీ చర్చింకుకున్న అంశాలన్ని లాజికల్ ఎండ్‌కు రావాలన్నారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, గ్రామవార్డు సచివాలయాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్, పురపాలక పట్టణాభివృద్ది స్పెషల్ సీఎస్ యర్రా శ్రీలక్ష్మి, ఆర్థికశాఖ కార్యదర్శి కెవివి సత్యనారాయణ, మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శి ఏ.ఎండీ ఇంతియాజ్,ఏపీ టీడ్కో ఎండీ సీహెచ్ శ్రీధర్, వ్యవసాయశాఖ కమిషనర్ సీహెచ్ హరికిరణ్, ఏపీఐఐసీ వీసీ అండ్ఎండీ జి.సృజన,ఇతర ఉన్నతాధికారులు, ఎస్ ఎల్‌బీసీ చైర్మన్ ఏ.మణిమేకలై,ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ నవనీత్‌కుమార్, నాబార్డు సీజీఎం ఎంఆర్ గోపాల్, డీజీఎం ఏపీ, వికాస్ .జైస్వాల్ పలువురు బ్యాంకర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సమా వేశంలో ఎస్ఎల్‌బీసీ చైర్మన్ ,యూనియన్ బ్యాంకు ఎండీ, సీఈవో ఏ.మణిమేకలై సీఎం జగన్‌ను సత్కరించారు.



శుక్రవారం న్యూఢిల్లీలో హెల్త్ టెక్నాలజీపై అంతర్జాతీయ సదస్సును జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

## ఆందోళనలు కొనసాగిస్తాం

>> సిపిఎస్ రద్దు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్దీకరణ, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పెంపుదల తదితర ఆర్దికేతర అంశాలు పరిష్కరించేలా చూడనందున ఈ ఉద్యమ కార్యచరణను కొనసాగిస్తున్నామన్నారు. ఏపిజెఏసి అమరావతి అధ్వర్యంలో మార్చి 9 వ తేదీన నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు నల్ల బ్యాడ్జీలతో నిరసనలు, 17 మరియు 20 తేదీలలో ఉద్యమానికి మద్దతు కోరుతూ అన్నీ ప్రభుత్వ కార్యాలయాల సందర్శన కార్యక్రమాలు, 21 వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా అందరూ ఉద్యోగులు వర్కుటూరూల్, 27 వ తేదీన కారుణ్య నియామకాలు పొందని కుటుంబాల ఇండ్ల సందర్శన తదితర ఆందోళణా కార్యక్రమాలు గూర్చి ఈ నెల 9న జరిగిన రాష్ట్ర కార్యవర్గంలో తీసుకున్న ఆందోళన కార్యక్రమాల షెడ్యూల్ నోటీసును ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి విజయవాడలోని వారి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అందజేశామని ఏపిజెఏసి అమరావతి స్టేట్ ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు, అసోషియట్ ఛైర్మన్ ఫణిపేర్రాజు, కోశాధికారి వి.వి. మురళీకృష్ణ నాయుడు, బి.కిషోర్ కుమార్, వి.అర్లయ్య, ఏ.సాంబశివరావు, యస్.మల్లీశ్వరరావు, బి. జగదీష్ తదితరులు ఒక ప్రకటనలో తెలిపారు.

## స్కీమ్‌ల కంటే స్కామ్‌లే ఎక్కువ

>> టున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా సంపూర్ణ మద్యపానం చేస్తామని చెప్పిన జగన్ దాని ఊసే ఎత్తడం లేదన్నారు. అనంతరం లోకేష్ సమక్షంలో మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో రాజంపేట ఎంపి అభ్యర్థి గంటానరహరి, మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, మార్పూరి సుధాకర్‌నాయుడు, డిఆర్ తులసీప్రసాద్, ఎస్ఎ.మస్తాన్, భవానిప్రసాద్, మోడెం సిద్దప్ప, ఎస్ఎం.రఫి, మాజీ కౌన్సిలర్లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రిమాండ్‌కు తిరస్కృతి

>> వ్యవహరించినట్లు అభియోగం.సీమెన్స్ ఇం డియా లిమిటెడ్‌కు అప్పట్లో ఎండీగా ఉన్న సుమన్ బోస్‌తో కుమ్మకై అప్పటి ప్రభుత్వంలోని కీలక వ్యక్తులు ఎంవోయూ కుదుర్చుకున్నట్లు ఆరోపణలున్నాయి. అయితే జీవీఎస్ భాస్కర్‌ను రిమాండ్‌కు పంపాలని సీఐడీ దాఖలు చేసిన పిటిషన్ సీఐడీ కోర్టు అంగీకరించలేదు.ఆయనను 41–ఏ సీఆర్పీసీ ప్రకారం నోటీసులు ఇచ్చి విచా రించాలని కోరింది. ప్రస్తుతం సిఐడీ కోర్టు ఆదేశాలపై సిఐడీ ఏపీ హైకోర్టులో దాఖలు చేసిన లంచమోషన్ పిటిషన్‌ను న్యాయస్థానం స్వీక రించింది.కేసు విచారణకు అనుమతించింది.

# అరెస్టు చేయొద్దు

>> కానికి తావులేదని ఆయన వెల్లడించారు. ఈ విషయంలో జోక్యం చేసుకున్న హైకోర్టు అవినాష్ రెడ్డి విచారణ ఏ దశలో వుందో తెలపాలని ఆదేశించిం ది. ఈ కేసుకు సంబంధించి పూర్తి ఫైల్‌ను సోమవారం తమకు సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. దీనిపై స్పం దించిన సిబిఐ తరపు న్యాయవాది అవినాష్ రెడ్డి విచారణకు సంబం ధించిన ఆడియో, వీడియో రికార్డింగ్ హార్డ్ డిస్క్, కేసు ఫైల్ ఇప్పుడే ఇచ్చేందుకు సిద్దంగా వున్నామని తెలిపారు. అవినాష్ రెడ్డికి సిఆర్‌పిసి 160 కింద నోటీసు ఇచ్చామని, అవసరం అ యితే అవినాష్ రెడ్డితో పాటు ఆయన తండ్రి భాస్కర్ రెడ్డిని అదు పులోకి తీసుకునే అవకాశం వుందని సిబిఐ తరపు న్యాయవాది హైకోర్టుకు వివరించారు. దీనిపై స్పందించిన న్యాయ మూర్తి అవినాష్ రెడ్డి విచారణకు సంబంధించిన వివరాలన్నీ సోమవారం నాడు సీల్డ్ కవర్‌లో తమకు సమర్పించాలని న్యాయమూర్తి ఆదేశించారు. అప్పటి వరకు అవినాష్ రెడ్డిని అరెస్టు చేయరాదని ఆయన ఆదేశించారు.

**వివేకా హత్య కేసు విచారణ మార్చి 31కి వాయిదా**

ఇదిలావుండగా వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్యపై విచారణ జరుపుతున్న హైదరాబాద్‌లోని సిబిఐ కోర్టు శుక్రవారం నాడు మరోసారి విచారించింది. ఈ సందర్భంగా ఈ కేసులో నిందితులుగా జుడిషియల్ కస్టడీలో వున్న సునీల్ యాదవ్, ఉమాశంకర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డితో పాటు బెయిలుపై వున్న గంగి రెడ్డి, దస్తగిరిలు హాజరయ్యారు. నిందితులను బందోబస్తు మధ్య పోలీసులు కోర్టుకు తీసుకువచ్చారు. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి తదుపరి విచారణను ఈ నెల 31వ తేదీకి వాయిదా వేసింది. అనంతరం చంచల్‌గూడ జైల్లో రి మాండులో వున్న సునీల్ యాదవ్, ఉమాశంకర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డిలను జైలుకు తరలించారు.

## పోలీసు వలలో హవాలా దోపిడీ ముఠా

>> ల్స్,13 నెంబరు ప్లేట్లు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను శుక్రవారం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లాఎ స్పీ డాక్టర్ కె.పక్కీరప్ప వెల్లడించారు.

**అరెస్టు చేసిన ముఠా సభ్యుల వివరాలు :** కొలపురంబిల్ నిషాద్ (40) ఆలువ వెస్ట్ గ్రామం, ఎర్నాకులం జిల్లా, కేరళ రాష్ట్రం, జాక్సన్ ఫిలిప్ (29) చెంగానచేరి కొట్టాయం జిల్లా కేరళ రాష్ట్రం, కన్నన్ రియాగు (25) వేలం కులంగర, హరిపాడు పోస్టు, అలప్పుజా జిల్లా కేరళ రాష్ట్రం, ఓతవాత్ షమీమ్(38) కేజాల్‌పోస్టు, వడకర గ్రామం కాలికట్ జిల్లా కేరళ రాష్ట్రం.

హవలా దోపిడిలో పేరు మోసిన కేరళ శ్రీధరన్ ఆధ్వర్యంలో పలు గ్యాంగులు ఈ తరహా దోపిడిలు చేస్తున్నట్లు అనంతపురం పోలీసులకు సమాచారం, కేరళ శ్రీధరన్ ముఠా సభ్యులను పట్టుకోవడంలో అనంత పోలీసులు సేవలు శ్లాఘనీయం, 400 కిలోమీటర్ల పరిధిలో ఉన్న వందలాది సిసి కెమెరాలను పరిశీలించిన అనంత పోలీసులు 40 టోల్ గేట్ల నుంచి వేలాది హవాలా నెంబర్ ప్లేట్లు, వాహనాల రాకపోకలు సమాచారం సేకరించినట్లు తెలిపారు. 5 రాష్ట్రాలలో 25 పోలీసు బృందాలు సంచరించి సమాచారం రాబట్టిన అనంత పోలీసులు జిల్లా చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లా ఎస్పీ డాపక్కీరప్ప కాగినెల్లి పర్యవేక్షణలో అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు, డిఎస్పీలు జి.ప్రసాదరెడ్డి, బి.శ్రీనివాసులు, ఎస్.మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో 100 మ ందికిపైగా ఆపరేషన్‌లో పాల్గొన్నారు. రాప్తాడు పోలీసు స్టేషణ్ పరిధిలో గత నెల 23న జరిగిన దారి దోపిడి ఈ ముఠానే పాల్పడినట్లు విచారణలో వెల్లడైందన్నారు. హవాలా సొమ్ము ఇంకా రికవరీ కావాల్సి ఉంది. (సిఆర్ నెం.49/2023 యు/ఎస్ 363, 395 ఐపిసి అండ్ సిఆర్ నెం.58/2023 యు/ఎస్ 395 ఐపిసి ఆఫ్ రాప్తాడు పిఎస్) హవాలా దోపిడి ముఠాల నేతలను అరెస్టు చేసేందుకు ప్రణాళికలు సిద్దం చేసినట్లు తెలిపారు. కేరళ శ్రీధర్ ముఠా ఆగడాలపై మరింత నిఘా పెట్టి ఆపరేషన్ కొనసాగింపు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. హవాలా సొమ్మును కార్ (కెఎ 02 ఎంపి 6658)లో తరలిస్తున్న భరత్, రామచంద్రలను అదుపులోకి తీసుకుని హవాలా సొమ్ము మూలాల గురించి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. హవాలా డబ్బు దోపిడిల ఘటనల్లో పేరు మోసిన నటోరియస్ కేరళ శ్రీధర్ ముఠా సభ్యులను పట్టుకుని భారీగా రూ.1.89 కోట్ల నగదు, 2 కార్లు, తదితరాలు స్వాధీనం చేసుకున్న అనంత పోలీసులను రాష్ట్ర డిజిపి కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డి ఆపరేషన్‌లో పోలీసులకు సహకరించిన తమిళనాడు, కర్ణాటక పోలీసులకు జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి, ప్రస్తుతం రికవరీ చేసిన ఈ హవాలా డబ్బును తదుపరి చర్యల్లో భాగంగా ఇనకం ట్యాక్స్ శాఖకు పంపనున్నాట్లు తెలిపారు.

**పోలీసు అధికారులు, సిబ్బందికి రివార్డులు :** అనంతపురం డిఎస్పీ జి.ప్రసాదరెడ్డి, కళ్యాణదుర్గం డిఎస్పీ బి.శ్రీనివాసులు, అనంతపురం సిసిఎస్ డిఎస్పీ ఎస్.మహబూబ్ బాషా, ఇటుకలపల్లి సిఐ మోహన్, అనంతపురం నాల్గవ పట్టణం సిఐ జాకీర్ హుస్సేన్, కళ్యాణదుర్గం సిఐ టౌన్ తేజోమూర్తి, కళ్యాణదుర్గం రూరల్ సిఐ శ్రీనివాసులు, రాయదుర్గం రూరల్ సిఐ యుగంధర్, అనంతపురం మూడవ పట్టణం కత్తి శ్రీనివాసులు, పామిడి సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డిలకు రివార్డులను ప్రకటించారు.

**సబ్ ఇన్స్‌పెక్టర్లు :** రాప్తాడు ఆంజినేయులు, టెక్నికల్ విభాగం ఎస్సై సుధాకర్‌యాదవ్, ఆర్ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, అనంతపురం వన్‌టౌన్‌ఎస్ఐ జయపాల్‌రెడ్డి, అనంతపురం రూరల్ ఎస్సై నభిరసూల్, అనంతపురం 3 టౌన్ ఎస్ః వలి బాషా, కళ్యాణదుర్గం రూరల్ ఎస్సై సుధాకర్, శెట్టూరు ఎస్సై యువరాజ్, కణేకల్లు ఎస్సై దుగ్గిరెడ్డి, బొమ్మనహాళ్ ఎస్సై శివ, ముదిగుబ్బ ఎస్సై హేమంత్‌కుమార్, బత్తలపల్లి ఎస్సై వెంకట శ్రీహర్షవర్ధన్, పెద్దవడుగూరు ఎస్సై ఎం.రాజశేఖర్‌రెడ్డి, గుత్తి ఎస్సై వెంకటరామిరెడ్డి, ఆత్మకూరు ఎస్సై రంగడు యాదవ్, స్పెషల్ పార్టీ, టెక్నికల్ విభాగం బృంద సభ్యులు, హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుళ్ళు, హోంగార్డులు ప్రశంస పత్రాలు అందుకున్నారు.



అరెస్టు అయిన వారిని, స్వాధీనం చేసుకున్న నెంబర్‌ప్లేట్లను చూపుతున్న జిల్లా ఎస్పీ, పక్కన డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది

## వారం - వర్జ్యం

**11-3-2023 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర
చవితి రా.08-12; స్వాతి తె.06-19
వర్జ్యం ఉ.11-41 ల 01-18
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** స్త్రీల వల్ల సమస్యలు వస్తాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**వృషభం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది.

**మిథునం:** వ్యవసాయదారులకు చిన్న చిన్న సమస్యలు ఉంటాయి.

**కర్కాటకం:** ఆరోగ్య సమస్యలుంటాయి. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**సింహం:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. సామాన్య ధన లాభం.

**కన్య:** కుటుంబ సమస్యలు పరిష్కారం. ఉత్సాహంగా గడుస్తుంది.

**తుల:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆకస్మిక ధన లాభం.

**వృశ్చికం:** వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది. ముఖ్య నిర్ణయం అమలు.

**ధనుస్సు:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరం. ముఖ్యమైన పనులు పూర్తి.

**మకరం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. వ్యాపారులకు సామాన్యం.

**కుంభం:** గృహ సౌఖ్యం. శారీరక మానసిక ఒత్తిడికి లోనవుతారు.

**మీనం:** శుభ కార్యాలకు హాజరవుతారు. వ్యాపారులకు రుణాలు లభిస్తాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:10/03/23

DAY - SINGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 253427
2nd Prize Rs.7000/- 64287
3rd Prize Rs.3500/-
02548 06829 11396 14914 25793
31117 77198 81532 85380 90131
4th Prize Rs.200/-
0403 1334 1948 2992 3185 4385 4431
5389 5709 9845
5th Prize Rs.100/-
0088 1021 1987 3970 4789 4883 7498
7681 8007 8757
6th Prize Rs.50/-
0021 1751 2957 4240 6116 7907 9030
0142 1765 2961 4466 6158 7944 9168
0427 1782 3426 4538 6391 7952 9228
0458 1866 3556 4571 6534 8193 9301
0579 2004 3610 4594 6648 8414 9306
0583 2014 3652 4607 6826 8418 9323
0932 2215 3738 4619 6905 8452 9605
0948 2338 3769 4699 6946 8569 9757
0989 2439 3798 5247 6963 8585 9919
1186 2542 3807 5398 7219 8698 9974
1295 2573 4030 5534 7309 8818
1393 2843 4037 5944 7526 8864
1465 2875 4166 5984 7583 8931
1569 2883 4169 6001 7701 9003
1708 2888 4196 6084 7804 9004

DAY - KUIL SERIES Dr No:177
1st Prize Rs.100000/- 125286
2nd Prize Rs.7000/- 94805
3rd Prize Rs.3500/-
02562 13671 29224 37755 53545
58422 78141 78940 79630 95320
4th Prize Rs.200/-
1456 1689 2043 3960 4597 4703 5061
5278 5824 6389
5th Prize Rs.100/-
0010 1620 2564 2926 3088 3235 3609
4753 9215 9953
6th Prize Rs.50/-
0071 1132 2419 4039 5980 8088 9151
0214 1356 2477 4065 6068 8137 9248
0362 1417 2549 4413 6485 8221 9275
0443 1427 2617 4524 6535 8319 9306
0475 1745 2656 4582 6546 8514 9394
0476 1753 2697 4644 6623 8579 9517
0547 1863 2911 4698 6631 8633 9676
0752 1864 2912 4817 7067 8732 9748
0771 1933 2942 4927 7305 8769 9804
0822 2056 2992 4967 7447 8852 9834
0838 2137 3060 5201 7523 8885
0842 2193 3261 5243 7832 8921
0890 2204 3547 5473 7923 8982
0896 2341 3722 5812 7957 9004
0931 2388 3833 5847 8087 9010

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:10/03/23

DAY - ROSA SERIES Dr No:177
1st Prize Rs.100000/- 367149
2nd Prize Rs.7000/- 17216
3rd Prize Rs.3500/-
00356 39359 43888 60119 62984
66251 75691 79017 92186 97907
4th Prize Rs.200/-
0540 0627 0687 1401 1967 3477 3884
6679 6953 8423
5th Prize Rs.100/-
0463 2208 2651 4096 4852 5960 6821
8922 9423 9932
6th Prize Rs.50/-
0098 1825 2957 4801 6312 7497 9369
0122 1838 2978 5152 6314 7528 9438
0458 1878 3005 5223 6324 7651 9471
0565 1928 3090 5242 6345 7878 9475
0812 1957 3120 5258 6371 8494 9580
0817 1973 3184 5284 6533 8508 9674
0962 2058 3402 5440 6537 8539 9748
0969 2072 3520 5560 6538 8694 9861
0979 2179 3578 5687 6568 8796 9862
1062 2417 3765 5690 6604 8809 9954
1257 2654 3936 5788 6980 8859
1262 2730 4002 5949 7090 9052
1281 2774 4218 6098 7255 9144
1314 2806 4634 6119 7442 9206
1348 2953 4745 6211 7460 9267

DAY - DEAR SERIES Dr No:177
1st Prize Rs.100000/- 776465
2nd Prize Rs.7000/- 62586
3rd Prize Rs.3500/-
03897 09157 40546 40928 61478
84193 90004 93338 97004 98005
4th Prize Rs.200/-
0292 1088 1281 1614 1674 2320 4424
4468 8823 9536
5th Prize Rs.100/-
1747 2391 3632 5018 5690 5940 6203
6692 7856 8631
6th Prize Rs.50/-
0026 1037 2610 3933 6154 7574 9353
0232 1155 2678 4058 6307 7583 9417
0298 1181 2764 4103 6320 7776 9422
0307 1208 3134 4259 6377 7807 9439
0319 1365 3140 4351 6518 7836 9597
0458 1384 3172 4494 6606 8055 9715
0531 1516 3376 4546 6635 8316 9760
0568 1677 3465 4786 6645 8584 9826
0639 1718 3477 4881 6672 8695 9911
0756 1726 3489 5239 6681 8757 9912
0854 1819 3544 5242 6721 8894
0942 1878 3555 5250 6856 8895
0958 1933 3662 5282 6977 8912
1002 2229 3748 5754 7045 9181
1034 2243 3872 5953 7115 9282

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:10/03/23

DAY - THANGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 535598
2nd Prize Rs.7000/- 07250
3rd Prize Rs.3500/-
25311 31085 31253 43940 45923
46642 55263 92983 96277 98937
4th Prize Rs.200/-
1099 1268 1388 1465 1560 5118 6158
6623 8533 9361
5th Prize Rs.100/-
0015 0151 2371 3951 4023 5634 6141
6487 7802 7976
6th Prize Rs.50/-
0049 1757 3570 4755 6721 7892 9325
0148 1836 3585 4821 6726 7909 9401
0553 1979 3635 5008 6867 8029 9449
0586 2151 3801 5058 6896 8110 9516
0753 2492 3815 5248 6947 8451 9652
0851 2501 3894 5403 7127 8612 9726
0890 2543 3910 5435 7140 8666 9762
1143 2809 4130 5459 7174 8703 9803
1190 2961 4144 5478 7237 8780 9919
1219 2964 4161 5498 7380 8784 9987
1350 3169 4238 5808 7459 8939
1473 3181 4494 5840 7578 8951
1500 3331 4669 5951 7581 9107
1646 3439 4704 6014 7616 9275
1675 3534 4739 6384 7721 9307

DAY - VAIRAM SERIES Dr No:36
1st Prize Rs.50000/- 921932
2nd Prize Rs.7000/- 45839
3rd Prize Rs.3500/-
01400 02099 03107 03926 07495
17407 54029 76408 79893 90810
4th Prize Rs.200/-
0456 1048 1499 3847 4512 5491 8300
8578 8641 9001
5th Prize Rs.100/-
0080 0473 0713 1154 4433 5955 7211
8053 8535 9190
6th Prize Rs.50/-
0024 1825 3628 4646 6147 7105 8828
0033 1854 3671 4787 6286 7147 9118
0139 2188 3758 4906 6314 7415 9228
0172 2457 3821 5105 6442 7554 9248
0245 2469 3901 5255 6448 7556 9316
0704 2561 3910 5295 6454 7575 9334
0813 2576 3925 5385 6477 7875 9377
0885 2902 3947 5517 6575 7956 9669
0920 2978 3960 5627 6646 8106 9735
1262 3364 4078 5666 6696 8258 9937
1405 3373 4131 5777 6734 8314
1534 3380 4189 5876 6821 8523
1631 3581 4217 6040 6839 8599
1706 3611 4352 6074 6980 8614
1720 3621 4537 6141 7067 8683

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:10/03/23

DAY - NALLANERAM SERIES Dr No:177
1st Prize Rs.50000/- 147478
2nd Prize Rs.7000/- 50459
3rd Prize Rs.3500/-
15374 15508 15849 16971 29810
40426 49242 69124 70020 97426
4th Prize Rs.200/-
0801 1099 1543 4064 4885 5261 5843
6706 7537 7886
5th Prize Rs.100/-
1493 1637 3696 4238 4486 6206 6325
6465 8191 9919
6th Prize Rs.50/-
0118 1245 2669 4397 5662 7528 8741
0185 1320 2911 4479 5669 7643 8839
0285 1454 2977 4517 5838 7653 9059
0391 1489 3093 4696 6029 7805 9066
0427 1491 3170 4747 6065 7841 9142
0442 1510 3376 4782 6126 7893 9344
0457 1511 3608 4850 6263 8038 9413
0486 1516 3792 4919 6416 8067 9448
0642 1781 3821 5115 6647 8122 9883
0896 1962 3831 5133 6753 8201 9896
0940 2067 3974 5174 6768 8244
0969 2189 4078 5296 6837 8339
0987 2405 4079 5485 7381 8396
1215 2443 4288 5518 7436 8499
1240 2494 4388 5654 7454 8581

DAY - MANI SERIES Dr No:36
1st Prize Rs.50000/- 253649
2nd Prize Rs.7000/- 22698
3rd Prize Rs.3500/-
02997 38572 48574 62786 63124
67233 74442 75425 92698 94370
4th Prize Rs.200/-
1168 2031 2359 3304 4278 5365 5499
6381 7704 8002
5th Prize Rs.100/-
1983 2755 3491 3883 5599 6143 6234
8242 9559 9596
6th Prize Rs.50/-
0012 1630 3321 4931 6496 8321 9462
0213 1817 3327 5047 6553 8429 9522
0236 2294 3602 5136 6625 8490 9567
0319 2309 3616 5170 6653 8579 9597
0514 2396 3819 5309 6775 8586 9654
0527 2454 3846 5432 7074 8619 9676
0569 2483 3878 5433 7169 8630 9739
0624 2511 3885 5539 7181 8857 9746
0900 2600 3911 5745 7242 8888 9861
1231 2608 3990 5818 7477 8918 9935
1414 2656 4117 5862 7505 9145
1459 2798 4256 6055 7924 9213
1507 3073 4280 6192 7986 9286
1579 3223 4581 6360 8100 9317
1597 3239 4664 6400 8301 9394

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:10/03/23

DAY - KUMARAN SERIES Dr No:177
1st Prize Rs.50000/- 963974
2nd Prize Rs.7000/- 44301
3rd Prize Rs.3500/-
00869 01630 08277 09126 29395
33806 46311 67433 67796 85012
4th Prize Rs.200/-
0274 0504 1527 3761 4952 5475 5478
9052 9261 9622
5th Prize Rs.100/-
1601 2501 3398 3513 4913 5736 6502
7964 8495 9015
6th Prize Rs.50/-
0146 1269 2542 4552 5925 6958 8828
0270 1316 2786 4618 5971 7106 9070
0363 1431 3027 5035 6133 7453 9162
0383 1432 3095 5150 6195 7599 9171
0402 1571 3192 5194 6262 7786 9400
0411 1861 3508 5212 6366 7923 9731
0658 2076 3535 5396 6437 7981 9876
0725 2080 4081 5555 6631 8013 9935
0777 2126 4114 5568 6648 8193 9970
0878 2281 4134 5606 6653 8261 9988
0899 2360 4140 5637 6748 8342
0936 2365 4143 5683 6760 8385
0951 2366 4263 5737 6851 8500
0979 2400 4466 5814 6854 8515
1078 2411 4526 5871 6882 8760

DAY - VISHNU SERIES Dr No:177
1st Prize Rs.50000/- 558501
2nd Prize Rs.7000/- 37689
3rd Prize Rs.3500/-
05685 09199 40814 57931 60880
70669 72846 80860 87420 99986
4th Prize Rs.200/-
0196 1461 1914 2056 2138 3350 3449
3614 4658 7648
5th Prize Rs.100/-
0169 1640 1680 1787 6167 6648 7253
7840 8778 8967
6th Prize Rs.50/-
0114 1283 3086 4511 5675 7450 8763
0139 1421 3122 4724 5746 7547 8792
0167 1432 3238 4747 5815 7814 9196
0298 1434 3239 4773 5871 7828 9283
0319 1481 3459 4814 6122 7833 9428
0348 1556 3516 4935 6226 7880 9432
0490 1659 3528 5108 6590 7883 9589
0506 1721 3557 5142 6913 7949 9859
0651 1796 3567 5235 6993 8081 9918
0875 2243 3647 5277 7041 8109 9963
0952 2399 3658 5294 7066 8193
0958 2519 3711 5343 7096 8390
1062 2605 4184 5539 7379 8432
1179 2709 4385 5554 7380 8546
1201 3077 4408 5639 7393 8561

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:10/03/23

SWARNALAXMI SERIES Dr No:177
1st Prize Rs.50000/- 396217
2nd Prize Rs.7000/- 96841
3rd Prize Rs.3500/-
17926 28979 39530 39954 41821
52958 63372 63801 74716 85618
4th Prize Rs.200/-
0372 1853 3112 4575 5158 5356 5669
5747 7178 7201
5th Prize Rs.100/-
0583 1257 2533 2552 3698 7252 8079
8401 9434 9733
6th Prize Rs.50/-
0055 1259 2482 3938 5312 7310 8916
0106 1292 2504 4137 5392 7319 8919
0311 1319 2556 4156 5404 7396 9079
0427 1394 2736 4182 5676 7411 9149
0555 1433 2914 4218 5990 7428 9331
0563 1453 2964 4302 6250 7879 9396
0596 1564 2972 4370 6264 8111 9579
0623 1738 3091 4507 6363 8329 9661
0743 1819 3344 4529 6751 8544 9684
0817 1823 3396 4714 6910 8555 9934
0877 2016 3486 4840 7022 8567
0903 2028 3554 4970 7085 8675
0912 2029 3732 5021 7172 8724
1014 2038 3798 5190 7234 8880
1222 2202 3811 5226 7240 8896

DAY - LION SERIES Dr No:36
1st Prize Rs.50000/- 527776
2nd Prize Rs.7000/- 49151
3rd Prize Rs.3500/-
16901 27116 38528 49603 51933
62404 62712 73598 84320 95310
4th Prize Rs.200/-
0668 1263 1459 2024 3010 4527 4843
6625 7303 9972
5th Prize Rs.100/-
0822 1782 2549 3121 4343 4565 5352
5364 6299 8249
6th Prize Rs.50/-
0155 1628 3508 4882 6187 7320 8632
0193 1721 3633 4891 6234 7402 8743
0262 1988 3702 4965 6242 7482 8906
0304 2059 3726 4974 6467 7602 8975
0385 2072 3827 4976 6491 7682 9205
0583 2386 3999 5115 6608 7703 9340
0750 2502 4023 5133 6747 7731 9401
0860 2703 4255 5225 6853 7786 9698
0875 2785 4283 5280 6872 7900 9800
1029 2810 4301 5502 6908 8097 9814
1131 3123 4366 5561 6962 8156
1228 3357 4571 5585 6999 8165
1346 3438 4816 5688 7001 8401
1443 3478 4838 5734 7107 8489
1580 3490 4858 5947 7275 8536

# ప్రజావ్యతిరేక విధానాలతో అధికార పార్టీకి గడ్డు పరిస్థితులే

## రాష్ట్రంలో టిడిపి విజయకేతనం తథ్యం: అచ్చెన్నాయుడు

**శ్రీసత్యసాయిజిల్లా, మార్చి 10, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అధికార పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ఆ పార్టీకి గడ్డుపరిస్థితులు దాపురించాయని రాష్ట్ర టిడిపి అధ్యక్షులు అచ్చంనాయుడు పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తి సమీపంలో బ్రాహ్మణపల్లి వద్ద ఓ ఫంక్షన్ హాలులో జరిగిన జిల్లా టిడిపి ముఖ్య నేతలు, కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాబోయే ఎన్నికలలో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ 160అసెంబ్లీ స్థానాల్లో విజయకేతనం ఎగురవేయడం తథ్యమన్నారు. భగవాన్ సత్యసాయి బాబా నడయాడినీ ప్రదేశం నుండి చెప్తున్నా ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో విజయదుందుఃభి మోగిస్తుందన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్‌సిపి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నదని, అన్ని వర్గాలలోనూ అధికార పార్టీపై వ్యతిరేకత చోటు చేసుకున్నదన్నారు. ఈ రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా ముఖ్యమంత్రి జగన్ చేస్తున్నారని, ప్రజల నుండి వివిధ రూపాలలో గుమ్మడికాయంత దోచుకుంటూ, ఆవగింజంత ప్రయోజనాన్ని చేకూరుస్తున్నారన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం సొంత చిన్నాననే చంపుకున్న ఘనత జగన్‌ది అన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో అరాచకపాలన సాగుతోందన్నారు. డ్రగ్స్ విక్రయంలోను దేశంలో మన రాష్ట్రం మొదటి స్థానంలో నిలస్తుందని, జగన్ ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి నేటి వరకు దాదాపు 10 లక్షల కోట్లు అప్పుచేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టుతున్నటువంటి ఘనుడన్నారు. ఈయన చేసే అరాచకాలతో రాష్ట్రానికి కొత్తపరిశ్రమలు రాకపోగా, ఉన్నటువంటివి సైతం పక్కరాష్ట్రాలకు తరలిపోవడం విచారకరమన్నారు. కల్లిబొల్లి మాటలతో నిరుద్యోగ యువతను నమ్మించి గద్దెనెక్కిన ముఖ్యమంత్రి జగన్ నేడు వారికి మొండి చెయ్యి చూపడం రాష్ట్రంలో అభివృద్ధిని అటకెక్కించడం, ఉద్యోగుల సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించడం తదతర అనేక అంశాలతో ప్రజలు విసిగి వేసారుతున్నారన్నారు. రాష్ట్ర ప్రజలు రాబోయే ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పేందుకు సంసిద్ధంగా ఉన్నారన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఉద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు. నేతల మధ్య చిన్నపాటి విభేధాలు వీడి సమైక్యంగా పనిచేసి ప్రస్తుతం జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేస్తున్న టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అక్రమ కేసులు బనాయించిన అధికారులకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సిన సమయం దగ్గరలో ఉందన్నారు. ప్రస్తుతం అధికారపార్టీ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటుకు 5 నుండి 10 వేలు పంపిణీ చేసి విజయం సాధించేందుకు తహతహలాడుతున్నదన్నారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి బీదర్ రవీంద్ర, మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థసారథి, ప్రధాన కార్యదర్శి అంబిక లక్ష్మి నారాయణ, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద్, అత్తర్ చాంద్‌బాషా, ఈరన్న, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ, స్థానిక నేతలు కన్వీనర్ రామాంజినేయులు, రాష్ట్ర ముస్లిం మైనారిటీ కార్యదర్శి మహమ్మద్ రఫి తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం బ్రాహ్మణపల్లిలో జరిగిన టిడిపి ముఖ్యనేతలు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

## పోలీసు కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీ కోసం జరగాల్సిన ఫిజికల్ ఈవెంట్స్‌టెస్ట్ వాయిదా

**విజయవాడ,మార్చి10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 6100 పోలీసు కానిస్టేబుల్ పోస్టుల భర్తీకోసం ఈ నెల 14వ తేదీ నుంచి జరగాల్సిన పిజికల్ ఈవెంట్స్(పీఎంటీ/పిఈటీ) టెస్ట్‌వాయిదా పడ్డాయి.పోలీసురిక్రూట్‌మెంట్ బోర్డు ఈ విషయాన్ని ప్రకటించింది. అసెంబ్లీ సమావేశాలు, ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న క్రమంలో ఈ ఈవెంట్స్‌ను వాయిదా వేస్తున్నట్లు బోర్డు తెలిపింది.ఈ పరీక్షలను నిర్వహించే కొత్త తేదిలను తరువాత ప్రకటించనున్నట్లు వెల్లడించింది.అభ్యర్దులకు కలిగిన అసౌకర్యానికి బోర్డు చింతిస్తున్నట్లు పేర్కొంది.ఈ పరీక్షలకు సంబంధించి ఎప్పటికప్పుడు తాజా సమాచారం కోసం తమ వెబ్‌సైట్‌ను చెక్ చేసుకోవాలని రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్ మనీష్ కుమార్ సిన్హా విజ్ఞప్తి చేసారు.ప్రిలిమ్స్ పరీక్షల్లో అర్హత సాధించి ఫేజ్-2 పరీక్షల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్దులు ఫిజికల్ ఈవెంట్స్‌కు హాజరయ్యేందుకు ఇటీవలే హాల్ టిక్కెట్లును వెబ్‌సైట్‌లో ఉంచారు.జనవరి22 ప్రాథమిక పరీక్ష(ప్రిలిమ్స్) జరిగాయి.4,59,182 మంది హాజరయ్యారు.వారిలో 95,20 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు,ఈ పరీక్షలో అర్హత సాధించిన 95,209 మందికి త్వరలో పిజికల్ ఈవెంట్స్‌లో టెస్ట్ జరుగుతుంది.


**KAKINADA MUNICIPAL CORPORATION**

**'e' PROCUREMENT NOTIFICATION**

Roc No. E.1614/2023/E3. Dated: 10-03-2023

Tenders invited through ap e procurement platform for 36 works with an estimated contract value of Rs. 5,49,78,206/- from the eligible contractors in the following manner.

**Twenty Seven Works for an amount of Rs. 1,92,42,026/-**

Last date and time for downloading bid documents :20.03.2023 upto 10-00 AM

Last date and time for submission of bids: 20.03.2023 upto 10-30 AM

**Nine for an amount of Rs. 3,57,32,180/-**

Last date and time for downloading bid documents: 29.03.2023 upto 10-00 AM

Last date and time for submission of bids: 29.03.2023 upto 10-30 AM

Tender Inviting Authority: Commissioner, Municipal Corporation, Kakinada. Mail: kkd mplcorp@yahoo.com

Call Centre Phone:0884-2357722

Further details can be seen at 'e' procurement market place @ www.apeprocurement.gov.in

Yours faithfully,

Sd.. **K.Ramesh,** Commissioner,

Municipal Corporation, Kakinada



# శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొత్త కౌంటర్లు ప్రారంభం

**శ్రీకాళహస్తి,మార్చి 10 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల సదుపాయాలకు పెద్ద పీట వేస్తున్నామని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఆలయంలో నూతనంగా నిర్మించిన కౌంటర్లను చైర్మెన్ శ్రీనివాసులు పూజలు జరిపి భక్తులకు అంకితం చేసారు.ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి భక్తులకు సకల సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. వచ్చిన భక్తుడు సుదర్శనం, సత్వర దర్శనానికి పలు



ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు.ఈ నేపథ్యంలో పరిపాలనకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ముఖ్యంగా కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈనెల 5వ తేదీ వార్త దినపత్రికలో 'అనధికారిక కౌంటర్ల అడ్డులేదు: దేవస్థానం కౌంటర్లకు దిక్కులేదు' అనే వార్తకు స్పందించిన చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధికారులను పరుగులు తీయించారు.సిద్దం చేసి ప్రారంభించారు.

**దేవస్థానం భవనాల ప్రారంభోత్సవం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజల సామగ్రిని ప్యాక్ చేసే మండపం రాహుకేతుదోష నివారణ పూజలు రూ.750లు నిర్వహించే మండపం పక్కన ఉంది. అలాగే రాహుకేతుదోష నివారణ పూజాల టిక్కెట్లు (రూ.500లు, రూ.750ల)విక్రయించే కౌంటర్లు ఇక్కడే ఉన్నాయి. ఈ పూజా సామగ్రి స్టోర్స్‌కు పంపటానికి రూ.750ల పూజల మండపం ఎదురుగా ఉన్న క్యూలైన్లను దాటుకొని రావాల్సి ఉంది. దాంతో ఈ సమస్యలను గుర్తించిన దేవస్థానం అధికారులు,ఇంజనీరింగ్‌శాఖ మంచినిర్ణయం తీసుకున్నారు. పాతాళ వినాయక ఆలయం ఎదురుగా రూ.8.5లక్షలతో ఓ భవనం నిర్మించారు. అలాగే మరో రూ.2.7 లక్షలతో రాహుకేతుదోష నివారణ టిక్కెట్లు విక్రయించే కౌంటర్లను ఏర్పాటు చేసారు. వాటిని శుక్రవారం చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పట్టుబట్టి ప్రారంభోత్సవం చేసారు.ఈ కార్యక్రమాల్లో బోర్డు సభ్యులు పసల సుమతి, రమాప్రభా,లక్ష్మీపతి,ఎఇఒసతీష్‌మాలిక్, సూపరింటెండెంట్ నాగ భూషణం యాదవ్,హరి,ప్రతాప్,సుదర్శనం రెడ్డి,వేదపండితులు పాల్గొన్నారు.



## తిరుపతి జిల్లాలోనే 7 వేల దొంగ ఓట్లు

### ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్‌కు తెలుగుదేశం నాయకుల ఫిర్యాదు

**చిత్తూరు, మార్చి 10 ప్రభాతవార్త:** ఒక్క తిరుపతి జిల్లాలోనే ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో అధికార వైకాపానాయకులు 7వేల దొంగ ఓట్లను నమోదు చేశారని దీనిపై విచారించి చర్యలుతీసుకోవాలని ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తెలుగుదేశం నాయకులు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఎస్వీసెట్ ఇంజనీరింగ్ కళాశాలలో తెలుగుదేశం నాయకులు నిమ్మల రామానాయుడు, జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు పులివర్తినాని, ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు తదితరులు జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో దొంగ ఓట్ల నమోదుపై తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తోందని, ఈ విషయంపై ఇప్పటికే తిరుపతి పరిధిలోని పోలీస్ స్టేషన్లలో 18 పోలీస్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. అలాగే తిరుపతి జిల్లా కలెక్టర్‌కు సైతం ఈ విషయంపై ఇప్పటికే ఫిర్యాదు చేశామన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో డిగ్రీ పూర్తి చేసిన వారు ఓటు హక్కు పొందడానికి అర్హులని అయితే తిరుపతి జిల్లాలో టెన్త్ ఫెయిల్ అయిన వారిని సైతం డిగ్రీ పూర్తి చేసినట్లు చూపి ఓటర్లుగా నమోదు చేశారని ఆరోపించారు. ఈ విషయంపై విచారించి తగు చర్యలు తీసుకోవాలని వారు జాయింట్ కలెక్టర్‌ను కోరారు.

## వారసుడితో సినీనిర్మాత దిల్‌రాజు వెంకన్న దర్శనం

**తిరుమల,మార్చి 10ప్రభాతవార్తప్రతినిధి:** తన వారసుడితోబాటు కుటుంబంతో కలసి సినీనిర్మాత దిల్‌రాజు శుక్రవారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కుటుంబసభ్యులతో కలసి ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకుని మూలవిరాట్టునుదర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనా యకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఎస్వీ జూ పార్కుకు చేరుకున్న పులి పిల్లలు

### అందులో ఒక పులి పిల్ల పరిస్థితి విషమం

### 24 గంటలు వైద్యుల పర్యవేక్షణలో ఉంచాం

### ఫారెస్ట్ అసిస్టెంట్ కన్జర్వేటర్ నాగభూషణం వెల్లడి

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మార్చి 10 ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం,పెద్దగుమ్మడాపురం గ్రామ సమీపంలోని అడవిలో తల్లి నుండి విడిపోయి దారి తప్పి గ్రామంలోకి వచ్చిన నాలుగు పులి పిల్లలను తిరుపతి ఎస్వీ జూ పార్కుకు సురక్షితంగా తీసుకొచ్చామని ఫారెస్ట్ అసిస్టెంట్ కన్జర్వేటర్(ఎసిఎఫ్) నాగభూషణం తెలిపారు.శుక్రవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర జంతుప్రదర్శన శాల నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన జూ పార్కు వెటరినరీ వైద్యుడు అరుణ్‌కుమార్,ఫారెస్ట్ రేంజర్ మాధవరావులతో కలిసి మాట్లాడుతూ..ఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ కొత్తపల్లి అటవీ ప్రాంతంతలో గత నాలుగు రోజుల క్రితం నాలుగు పులి పిల్లలు దారి తప్పి సమీప గ్రామంలోకి రావడం,ఆ విషయం అక్కడి ప్రజలు అటవీ అధికారులకు తెలపడం,ఆ తల్లి పులి వద్దకు పులి పిల్లలను చేర్చాలనే ప్రయత్నం విఫలం కావడం అన్న విషయం అందరికీ విధితమేనన్నారు.తల్లి పులి కోసం వందల మంది అటవీ సిబ్బంది చేసిన ప్రయత్నం ఫలించకపోవడంతో శుక్రవారం ఉదయం 7 గంటలకు ఎస్వీ జూకు వాటిని ప్రత్యేక వాహనంలో తీసుకురావడం జరిగిందన్నారు.తీసుకొచ్చిన పులి కూనలను జూలోని వెటరినరీ ఆసుపత్రిలో ఓ ప్రత్యేక గదిలో ఉంచి వాటికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు.పులి కూనల వయసు సుమారు 50 రోజులు ఉంటుందన్నారు. అయితే అవి ప్రస్తుతం డీహైడ్రేషన్‌లో ఉన్నాయని, ఒక పులి పిల్ల మాత్రం చాలా నీరసంగా ఉందన్నారు. వాటికి ఆహారంగా రాయల్ కెనాన్ పౌడర్‌లో 100 గ్రాముల చికెన్ లివర్ కలిపి అందిస్తున్నామన్నారు.అలాగే ఎస్వీ వెటరినరీ డాక్టర్ల పర్యవేక్షణలో వాటిని ఉంచి ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు.వాటికి సంపూర్ణ ఆరోగ్యం వచ్చే వరకు 24 గంటల పాటు అనుభవజ్ఞులైన వైద్యులచే చికిత్స అందిస్తామన్నారు.వాటికి స్వతహాగా తమ ఆహారాన్ని తామే వేటాడి తినే శక్తి వచ్చే వరకు తమ ఆధీనంలో ఒక ఎన్‌క్లోజర్‌లో ఉంచి సంరక్షిస్తామన్నారు. తమ ఆహారం కోసం జంతువులను వేటాడడానికి ముందుగా 50 సార్లు పరీక్షించి,అందులో అవి నైపుణ్యం కనబరిస్తే..అప్పుడు వాటిని అధికారుల నిర్ణయం మేరకు అటవీ ప్రాంతంలో సురక్షితంగా వదిలి పెట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎసిఎఫ్ నాగభూషణం

# 2024 ఎన్నికల్లో పోటీ చేస్తాం! త్వరలో పార్టీ పేరు ప్రకటిస్తాం

### బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకర రావు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మార్చి 10 ప్రభాతవార్త:** 75 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో నాటి నుండి నుండి నేటి వరకు అన్ని రాజకీయ పార్టీలు బిసి లను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నాయి.అయితే తమకంటూ ఏ రం గంలోను సముచిత స్థానం కల్పించలేదు కాబట్టే రాష్ట్రంలోని బిసిలకు,ఎస్సీ ఎస్టీ,మైనారిటీలకు ప్రాతినిధ్యం వహిస్తూ 2024 ఎన్నికల్లో పోటీ చేస్తామని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకర్రావు స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక కపిలతీర్థం సమీపంలోని ఓ ప్రైవేట్ హోటల్లో బిసి సం క్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.నాగరాజు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి నాయకుల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేశన శంకర్రావు మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో పోటీ చేసే విషయంపై గత ఏడాది కాలంగా సన్నాహాలు చేస్తున్నామన్నారు.రాష్ట్రంలోని బిసి లందరినీ ఐక్యం చేసే విషయంలో,అలాగే సోదర బహుజనులను సమైక్యం చేసే విషయంలో ఏపి బిసి సంక్షేమ సంఘం కృషి చేస్తోందన్నారు.నూటికి 80 శాతం బహుజనులకు గత 70 ఏళ్లుగా సరైన ప్రాతినిధ్యం లేకుండా పోతోందన్నారు.ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు ఉన్నప్పటికీ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రాతినిధ్యం లభించడం లేదని వాపోయారు. చట్టసభల్లో బిసిలకు రాజకీ రిజర్వేషన్లు లేని కారణంగా రాజ్యాంగం ప్రకారం 50 శాతం రావాల్సి ఉన్నా 25 శాతం కూడా స్థానాలు దక్కడం లేదన్నారు. రాజ్యాధికారం లేని కారణంగా విద్య,ఉద్యోగ రంగాల్లో బహుజనులు చాలా నష్టపోతున్నారని అన్నారు.ఆధిపత్య కుల రాజకీయ పార్టీల ద్వారా బహుజనులకు సామాజిక న్యాయం లభిస్తుందని ఇంకా గుడ్డిగా నమ్మే పరిస్థితి లేదని తేల్చి చెప్పారు.అందుకే ఎస్సీ ఎస్టీ మైనారిటీలతో కలిసి ఏపి బిసి సంక్షేమ సంఘం ద్వారా కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేయడానికి రాష్ట్రంలోని 26 జిల్లాలలో ఇప్పటికే కార్యకర్తలు,నాయకులను ఏర్పాటు చేసుకుని పటిష్టమైన పార్టీ నిర్మాణ దిశగా అడుగులేస్తున్నామని తెలిపారు.రానున్న ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ మైనారిటాలను కలుపుకుని 175 అసెంబ్లీ,25 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేయాలనే గట్టి సంకల్పంతో ఉన్నామని,దీనికి అందరూ సంసిద్ధంగా ఉండాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సోమశేఖరాచారి, రాష్ట్ర నాయకులు కుమ్మరి క్రాంతికుమార్, రఘుపతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీష్,సురేంద్ర,రాష్ట్ర అధికార ప్రతినిధి సి.శంకర్,తిరుపతి పట్టణ అధ్యక్షుడు కె.సెంథిల్,చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్,యువజన నాయకులు కిషోర్,వాసు,జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డు చంద్ర,తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక రుగ్మతలు రూపుమాపితేనే రాజ్యాంగ స్ఫూర్తి సాధ్యం

### జాతీయ సదస్సులో విసి ప్రొఫెసర్ రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి10, ప్రభాతవార్త:** సమాజంలో ఉన్న సామాజిక రుగ్మతలను రూపుమాపితేనే రాజ్యాంగ స్ఫూర్తి నెరవేరు తుందని వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో రెండురోజుల జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న వీసి మాట్లాడుతూ గతంలో కుల వర్గం ప్రాతిపదికగా అణచివేతకు గురౌతున్న ప్రజల కోసం పూలే జరిపిన నిరంతర పోరాటాలతోనే డా॥అంబేద్కర్ లాంటి గొప్ప నాయకులు కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడేందుకు స్ఫూర్తి లభించిందన్నారు. సమాజంలో కులం అనేది మనిషి పుట్టుక నుంచి శాసిస్తుందన్నారు. కులాన్ని సమాజం నుంచి తరిమేయాలని పేర్కొన్నారు. ముఖ్యంగా మన మెదళ్ళ నుంచి కులం, వర్గం అనే ఆలోచనా భావాన్ని తీసివేయాలని పిలుపునిచ్చారు. దేశంలో ఉచిత, ఖచ్చితమైన విద్య అందరికి అందాలని పాఠశాలలు స్థాపించి విద్యావ్యాప్తికి కృషి చేసిన ఘనత విద్యావేత్తగా పూలేకు దక్కుతుందన్నారు. పూలే స్ఫూర్తితో నేటి సమాజం చైతన్యవంతమైన సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు కృషి చేయాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ మాట్లాడుతూ దేశ చరిత్రలో లింగ సమానత్వం గురించి పోరాడిన గొప్ప నాయకుడు పూలే అన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య స్వరూపరాణి మాట్లాడుతూ దేశంలోని బ్రాహ్మణ ఆధిపత్య వ్యవస్థ సూద్ర, అతిశూద్ర కులాలుగా అంటరాని కులాలుగా విభజించి బహుజనులను అణచివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలోని ఉస్మానియా వర్సిటీకి చెందిన ప్రొఫెసర్ సత్యన్నారాయణ, ఆలిండియా రేడియో వార్తా విభాగాధిపతి డా॥కొండలరావు, ఆచార్య రెహమాన్‌లు మాట్లాడుతూ సోషల్ డెమోక్రసీని ఒక సిద్దాంతంగా పూలే ప్రతిపాదించాలరు. సంఘ సంస్కర్తలు ఎవరు చెప్పని మహిళా విద్య ద్వారా మాత్రమే సామాజిక చైతన్యం వస్తుందనే విషయాన్ని పూలే పేర్కొన్నారన్నారు. జనాభాలో 50 శాతం ఉన్న మహిళలు విద్యావంతులు అయిన ప్పుడే సామాజిక సమా నత్వం, నిజమైన స్వాతంత్ర్యం సిద్ధిం చినట్లన్నారు. పరాయిపా లనలోని పొరపాట్లను విమర్శిస్తూనే సమాజంలో సానుకూల అంశాలను పూలే సమర్ధించారని వివరించారు. సదస్సుకు పూలే అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య త్రిమూర్తిరావు సదస్సు ఉద్దేశాలను వివ రించారు. ఈ సదస్సులో ఆచార్య సర్వతీ రాజు అయ్యర్, సిద్దార్థ లా కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్‌బాబు, ఆచార్య అశోక్‌కుమార్, ఓఎస్‌డి సునీత, మహిళా అధ్యయన కేం ద్రం డైరెక్టర్ డా॥ కె.వి.శాంతిశ్రీ తదితరులు పాల్గొన్నారు.


Ref: B1/92/2023, date: 07-03-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు
రాజమహేంద్రవరం

**ఫారం - సి**

**ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు**

(10 ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11 వ విభాగం క్రింద),
(6/12 నియమం చూడండి) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అల్లూరి సీతారామరాజు జిల్లా

క్రింది చూపిన విధముగా ప్రజా ప్రయోజనం అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురగుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న వర రామచంద్ర పురం మండలం, ములకలపల్లి మరియు ఇప్పూరు గ్రామం లోని గిరిజన రైతులకు భూమిని కేటాయించు నిమిత్తము భూమి స్థలసేకరణ నిమిత్తం ఏటపాక మండలం, కన్నాయిగూడెం గ్రామము నందు ఎ .9.75 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

మండలం: ఏటపాక — షెడ్యూలు — గ్రామం: కన్నాయిగూడెం

| క్రమ సంఖ్య | సర్వే నెం సబ్ డివిజన్ నెం | పూర్తి విస్తీర్ణం ఎకరాలు | భూ సేకరణ కుసేకరించిన విస్తీర్ణం ఎకరాలు | భూ స్వభావం | యజమాని / పట్టాదారుని పేరు లేదా అనుభవదారుని పేరు | దిక్కులువివరములు: ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | భూమి పై వున్న భవనము లు లేదా మొక్కలు లేదా ఇతరము లు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1 | 43 | 5.00 | 4.05 | జిరాయితీ పుంజ | పాపినేని సీతారత్నం భర్త సీతారామారావు | సర్వే నెం 39, సర్వే నెం40 మరియు వాగు | సర్వే నెం 40 మరియు సర్వే నెం,42 | సర్వే నెం 46 మరియు సర్వే నెం 49 | సర్వే నెం 44 | జామల్ తోట |
| 2 | 43పి | 2.45 | 2.45 | జిరాయితీ పుంజ | పాపినేని కృష్ణ కుమార్ తండ్రి సీతారామారావు | సర్వే నెం 39, సర్వే నెం40 మరియు వాగు | సర్వే నెం 40 మరియు సర్వే నెం,42 | సర్వే నెం 46 మరియు సర్వే నెం 49 | సర్వే నెం 44 | జామల్ తోట |
| 3 | 42/2 | 3.25 | 3.25 | జిరాయితీ పుంజ | పోకల మోహనకృష్ణ తండ్రి వెంకట చలపతి రావు | సర్వే నెం 41 | సర్వే నెం 63 | సర్వే నెం 42/3 | సర్వే నెం 42/1 | మిర్చి |
| మొత్తం: | | 10.70 | 9.75 | | | | | | | |

పని గంటల సమయంలో ఏదేని పని రోజున పని గంటలలో (సమయంలో) స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్ ను పరిశీలించవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఏటపాక యూనిట్-1, చింతూరు వారు మరియు వారి సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి, ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింద పొరను త్రవ్వడానికి లేదా తొలచడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్నీ ఇతర చర్యలను చేయడానికి స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ విధమైన లావా దేవీలు చేయకూడదు లేదా అటువంటి భూమి పై ఏ విధమైన ఋణ భారములను సృష్టించరాదు. భూసేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే, మరియు నష్ట పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం. ఆసక్తి ఉన్న/ప్రభావిత వ్యక్తులందరి క్లైయిములను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15(పదిహేను రోజులు లోపు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం//- సి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం



Ref: B1/93/2023, date: 07-03-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు
రాజమహేంద్రవరం

**ఫారం - సి**

**ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు**

(10 ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11 వ విభాగం క్రింద)
(6/12 నియమం చూడండి) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అల్లూరి సీతారామరాజు జిల్లా

క్రింది చూపిన విధముగా ప్రజా ప్రయోజనం అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురగుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న వర రామచంద్ర పురం మండలం, కొటూరు గొమ్ము గ్రామం లోని గిరిజన రైతులకు భూమిని కేటాయించు నిమిత్తము భూమి స్థలసేకరణ నిమిత్తం ఏటపాక మండలం, రామగోపాలపురం గ్రామము నందు ఎ 10.00 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ). పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

మండలం: ఏటపాక — షెడ్యూలు — గ్రామం: రామగోపాలపురం

| క్రమ సంఖ్య | సర్వే నెం సబ్ డివిజన్ నెం | పూర్తి విస్తీర్ణం ఎకరాలు | భూ సేకరణ కుసేకరించిన విస్తీర్ణం ఎకరాలు | భూ స్వభావం | యజమాని / పట్టాదారుని పేరు లేదా అనుభవదారునిపేరు | దిక్కులువివరములు: ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | భూమి పై వున్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1 | 48/2 | 1.70 | 1.70 | జిరాయితీ పుంజ | రాయని వెంకమ్మ భర్త అప్పయ్య | సర్వే నెం. 48/1 | సర్వే నెం. 46 | సర్వే నెం. 48/3 | సర్వే నెం. లింగంపల్లి (వి). | జామల్ తోట |
| 2 | 48/3 | 1.66 | 1.66 | జిరాయితీ పుంజ | రాయని సీతయ్య తండ్రి అప్పయ్య | సర్వే నెం .48/2 | సర్వే నెం. 46 | సర్వే నెం.48/4 | సర్వే నెం. లింగంపల్లి (వి). | జామల్ తోట |
| 3 | 48/4 | 1.66 | 1.66 | జిరాయితీ పుంజ | రాయని రాజేశ్వరి భర్త గంగాధరరావు | సర్వే నెం.48/3 | సర్వే నెం.48/6 | సర్వే నెం.48/5 | సర్వే నెం. .లింగంపల్లి (వి). | జామల్ తోట |
| 4 | 48/5 | 1.66 | 1.66 | జిరాయితీ పుంజ | రాయని సత్యం తండ్రి అప్పయ్య | సర్వే నెం.48/4 | సర్వే నెం.47 | సర్వే నెం.48/1 | సర్వే నెం. .లింగంపల్లి (వి). | జామల్ తోట |
| 5 | 48/6 | 1.66 | 1.66 | జిరాయితీ పుంజ | రాయనిరమణయ్య తండ్రి అప్పయ్య | సర్వే నెం.46 | సర్వే నెం.48/7 | సర్వే నెం.48/1 | సర్వే నెం.48 /3,48/4 | జామల్ తోట |
| 6 | 48/7 | 1.66 | 1.66 | జిరాయితీ పుంజ | రాయని నరసింహా రావు తండ్రి అప్పయ్య | సర్వే నెం.46 | సర్వే నెం.48/1 | సర్వే నెం.48/1 | సర్వే నెం.48 /6 | జామల్ తోట |
| మొత్తం: | | 10.00 | 10.00 | | | | | | | |

పని గంటల సమయంలో ఏదేని పని రోజున పని గంటలలో(సమయంలో) స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్ ను పరిశీలించవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఏటపాక యూనిట్-1, చింతూరు వారు మరియు వారి సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి, ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింద పొరను త్రవ్వడానికి లేదా తొలచడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్నీ ఇతర చర్యలను చేయడానికి స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ విధమైన లావా దేవీలు చేయకూడదు లేదా అటువంటి భూమి పై ఏ విధమైన ఋణ భారములను సృష్టించరాదు.

భూసేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే, మరియు నష్ట పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ప్రభావిత వ్యక్తులందరి క్లైయిములను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15(పదిహేను) రోజులు లోపు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం//- సి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం


# వారాంతంలో టైమ్‌స్లాట్ టోకెన్ల కోసం బారులు

**తిరుమల,మార్చి10 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి ముందే తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు కోసం భక్తులు భారీగా చేరుకున్నారు. నాలుగునెలల తరువాత మళ్ళీ తిరుపతిలో విపరీతంగా భక్తుల రద్దీ కనిపంచింది. వరుససెలవులు కావడం, వారాంతం రెండవశని,ఆదివారాలు కలసి రావ డంతో శనివారం ఉదయం 5గంటలకే అటు తిరుమలలో ఇటు తిరుపతిలోనూ భక్తులు పోటెత్తారు. 30వేల మం దికి పైగా భక్తులు తమిళనాడు,కర్నాటకతో బాటు తెలుగురాష్ట్రాలనుంచి తరలివచ్చారు. ఉదయం 5గంట లకే తిరుపతి ఆర్టీసి బస్టాండు సమీపంలోని శ్రీనివాసం వసతి సముదాయం, రైల్వేస్టేషన్‌కు వెనుకవైపు ఉన్న టిటిడి ఉచిత సత్రాలు,అలిపిరి భూదేవికాం ప్లెక్స్‌లోని టోకెన్ జారీ కౌంటర్ల వద్ద కిలోమీటర్లు దూరం భక్తులు బారులు తీరినిలబడ్డారు. 25వేల టైమ్‌స్లాట్ టోకెన్లు కోసం 30వేలమంది వరకు చేరుకోవడంతో రద్దీగా మారింది.

మరోవైపు తిరుమలలోనూ 90వేలవరకు భక్తులు ఉన్నారు.ఇటు తిరుపతిలో అటు తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. ఏడుకొండల వెంకన్న దర్శనానికి భక్తులు భారీగా చేరారు. సాధారణ సర్వదర్శనంలో టోకెన్ లేని భక్తులను కూడా తిరుమలకు అనుమతినిస్తుండటంతో వేలాదిగా భక్తులు దేశం నలుమూలల నుంచి తరలివస్తున్నారు. శుక్రవారం సాయంత్రానికి వైకుంఠమ్ 2లో 16కంపార్టుమెంట్లలో భక్తులు నిరీక్షిస్తూ, స్వామివారి సర్వ దర్శనానికి 15గంటలు వేచివుండాల్సి వస్తోంది.

తిరుపతిలోనూ మరో 20వేలమంది వరకు భక్తులు సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు కోసం నిరీక్షిస్తున్నారు. ప్రత్యేక ప్రవేశ దర్శనానికి, టైమ్‌స్లాట్ టోకెన్లు ఉన్న భక్తులకు దర్శనానికి నాలుగైదుగం టలపైగానే సమయం పడుతుంది. శుక్రవారం సాయంత్రం వరకు 52వేలమంది భక్తులకు సర్వదర్శనంలో మహాలఘు దర్శనం చేయిం చారు.

ఇంకా 20వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శ నం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి.

సాధారణంగా వారాంతం శని,ఆదివారాలు భక్తులు భారీగా తిరుమలకు వస్తారు. తిరుమలేశునికి ఎంతో ముఖ్య మైన శనివారంరోజు స్వామివారిని దర్శించుకుంటే రెట్టిం పు ఆశీస్సులు లభిస్తాయనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం. భక్తులు భారీగా తిరుమలకు చేరుకోవడంతో గదుల కోసం సామాన్యభక్తులు నిరీక్షిస్తున్నారు.

వార్త

ఉపదేశం కన్నా ఉదాహరణ గొప్ప ప్రతిభాశాలిగా కన్పిస్తుంది.

-శామ్యూల్ జాన్సన్

# చట్టం అందరికి సమానమేనా?


'దొరతనంబునందు దొంగతనంబునందు భాగ్యవంతునికి ఏదైనా బాధలేదు' అన్నారు పెద్దలు. ఏ సందర్భంలో ఎవరిని ఉద్దేశించి ఈ లోకోక్తి పుట్టిందేమోకానీ ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే వారుచెప్పింది నిజమేమోననిపిస్తున్నది. మన రాజ్యాంగ నిర్మాతలు ఇవేవీ దృష్టిలో పెట్టుకోకుండా కుల, మత, వర్గ, లింగ, భేదాలు లేకుండా అందరికి సమానంగా వర్తించేవిధంగా శాసనాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు. అవి నిష్పక్షపాతంగా అమలుచేస్తారని ఆశించారు. కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడులకు లొంగో లేదా దక్షిణలకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారేమో. ఫలితంగా వందలాది కరుడుగట్టిన నేరస్తులు ప్రజలను, బ్యాంకులను వేలాది కోట్ల రూపాయలు దోచుకుంటున్న వైట్‌కాలర్ నేరస్తులు తప్పించుకోగలుగుతున్నారు. సమర్థవంతంగా దర్యాప్తు జరిపి పటిష్టంగా రికార్డులు తయారు చేసి అవసరమైన సాక్ష్యాలతో కోర్టుముందు నిలబెట్టి నేరాన్ని రుజువు చేయడంలో దర్యాప్తు అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావంవల్ల దర్యాప్తు సక్రమంగా ముందుకు నడవకపోతే మరికొన్ని సందర్భాల్లో అధికారులే కేసులు వీగిపోయే విధంగా రికార్డులు తయారు చేస్తున్నారు. మరికొన్ని సందర్భాల్లో అధికారులు సకల అవస్థలుపడి కోర్టుల ముందు రుజువుకు సర్వంసిద్ధం చేసిన తరుణంలో పాలకులే ఏకంగా మోకాలొడ్డుతున్నట్లు వస్తున్న ఆరోపణలను కొట్టివేయలేం. అలాంటి చర్యలు సమర్థవంతంగా దర్యాప్తు చేసే అధికారులలో నిరాశానిస్పృహ పెంచుతుంది. దీనికి తోడు ఆనాటిపరిస్థితులకు అనుగుణంగా తయారు చేసిన సిఆర్‌పీసీ, ఐపీసీ నిబంధనలను కాలానుగుణంగా సవరించాలని పోలీసు అధికారుల వాదన కూడా సమంజసమే. కానీ ఉన్న నిబంధనలను, చట్టాలను ఏమేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారనేదే ప్రశ్న. ధనిక, పేద తేడా లేకుండా ఎంతవరకు చిత్తశుద్ధితో వ్యవహరించగలుగుతున్నారనేదే ముఖ్యం. ఏ అండలేని నిరుపేదలు పోలీసు స్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. పోలీసుల ప్రవర్తనాశైలిలో మార్పులు తీసుకురావాలని దశాబ్దాల తరబడి ప్రయత్నాలు జరుగుతున్నా ఆశించిన మేరకు ఫలితాలు చేకూరలేదనే చెప్పొచ్చు. మనదేశంలో బ్యాంకులను మోసం చేసి వేలాది కోట్లరూపాయలు ముంచి విదేశాలకు పారిపోయిన ఘరానా మోసగాళ్లను మెడలువంచి ఇప్పటికీ దేశానికి తీసుకువచ్చి శిక్షలు వేయించలేకపోతున్నారు. ఇక దేశంలో అనేక బోగస్ ఫైనాన్స్ కంపెనీలు కోట్లాదిమంది అమాయకుల కష్టార్జితాన్ని కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. ఇందులో రికవరీ మాట ఎలాఉన్నా నిందితుల్లో పదిశాతం మందిపైకూడా చర్యలు తీసుకున్న దాఖలాలు కన్పించవు. ఇలా ప్రజలను నిలువున ముంచిన ఘరానా పెద్దలు ఎలాంటి భయం, సిగ్గులేకుండా బాహాటం గానే తిరుగుతున్నారు. ఇరవైఐదు లక్షల రూపాయల నుంచి ఐదారువందల కోట్లవరకు మోసం చేసిన ఫైనాన్స్ కంపెనీల యజమానులపై చర్యలు తీసుకోవడంలో నిందితులను పట్టుకొని బాధితులకు న్యాయం చేయడంలో విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. రియల్‌ఎస్టేట్ వ్యాపారంలో జరుగుతున్న మోసాలు అన్నీ ఇన్నీకావు. ఒకే ఫ్లాట్‌ను ఇద్దరు, ముగ్గురికి అమ్ముతున్నారు. ప్రభుత్వం నుంచి అనుమతులు పొందకుండానే పొందినట్లు నకిలీ రికార్డులతోప్లాట్లు అమ్ముకుంటున్న పెద్దలుకూడా ఎందరో ఉన్నారు. చాలావరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఏదోరకంగా డబ్బు సంపాదించగలిగితే తమను ఎవరూ ఏమీ చేయలేరనే భావన రోజురోజుకు పెరిగిపోతున్నది. ఇలా దగాచేసి సంపాదించిన దాంట్లో పదిశాతం ఖర్చుచేస్తే కేసుల నుంచి బయట పడవచ్చుననే నమ్మకం కూడా బలపడుతున్నది. అందుకే ఒకరిని చూసి ఒకరు పోటీపడి ప్రజలను మోసంచేసి కోటీశ్వరులు అయిపోతున్నారు. మొన్న ఈమధ్య హైదరాబాద్ నగరంలో పేరుమోసిన పెద్ద వ్యాపారిని ముంబాయి పోలీసులు అరెస్టు చేసి తీసుకు వెళ్లారు. ఈ విషయాల్లో సామాన్య బాధితులు పోలీసు స్టేషన్‌కు వెళ్లితే న్యాయం సంగతి ఎలావున్నా అసలు కేసు నమోదు చేసుకోవడానికి కూడా ఇష్టపడడం లేదు. మమ్మల్ని అడిగి ఇచ్చావా? ఇచ్చేటప్పుడు తెలివిలేదా? లాభం వస్తే మావద్దకువచ్చేవాడివా? అంటూ ప్రశ్నల వర్షంకురిపించి బాధితులు మళ్లీ పోలీసు స్టేషన్ మెట్లెక్కకుండా చేసి పంపుతున్నారు. ఇలాంటి ఫిర్యాదులన్నీ నమోదుచేస్తే పోలీసులు వేరేపనిచేయలేరనే వాదన కూడా వాస్తవమేకావచ్చు. పెరిగిన నేరాలతోపాటు పోలీసుల బాధ్యతలు కూడా పెరిగిపోయాయనడంలో సందేహం లేదు. ముఖ్యంగా వివిఐపిల బందోబస్తులోనే ఎక్కువ సమయం గడుపుతున్నారు. ఆయాప్రాంతాల్లో దోపిడీలు, దొంగతనాలు జరుగుతున్నా, అరాచకశక్తులు విజృంభించడంతో శాంతిభద్రతలు క్షీణించినా పర్వాలేదు కానీ ఒక్క వివిఐపి పర్యటనలో ఏమాత్రం పొరపాటు జరిగినా తమ ఉద్యోగానికి ముప్పుతప్పదన్న భావనతోనే ప్రజాసమస్యలను విస్మరించి నేతల సేవవైపు మొగ్గు చూపుతున్నారు. అందుకే ఇలాంటి మోసాల కేసులు సాధ్యమైనంతవరకు నమోదు చేసుకోవడానికి ఇష్టపడడం లేదు. ఫలితంగా మోసాలు పెరిగిపోతున్నాయి. ఇందులో నష్టపోతున్నది, నలిగిపోతున్నది సామాన్యులే. పాలకపెద్దలు ఈ విషయంలో పటిష్టమైన చర్యలకు శ్రీకారంచుట్టాలి. అవసరం అనుకుంటే చట్టాన్ని మరింత పదునుపెట్టాలి.

బోధకులు ఎప్పుడూ తాము చెప్పింది చేయమంటారే కాని, తాము చేసినట్లుగా చేయమని చెప్పరు.



జాన్ సెల్డన్

యుద్ధంలో విజయలక్ష్మి ఒక పక్షాన్నే వరిస్తుంది. కాని, శాంతిమాత ఇరుపక్షాల వారిని గెలిపిస్తుంది.



ఎమర్సన్

## ప్రజావాక్కు



### మరోసారి టెట్ పరీక్ష నిర్వహించాలి

కొత్తగా బి.ఎడ్, డి.ఎడ్ రెండోవ సంవత్సరం పూర్తిచేసిన వాళ్లు టెట్ పరీక్ష కోసం దాదాపు నాలుగు లక్షలమంది టెట్‌పై ఆశలు పెట్టుకున్నారు. మళ్లీ తెలంగాణ టెట్ పరీక్ష కోసం గతంలో నిర్వహించిన తెలంగాణటెట్‌కి ఇతరేతర కారణాల వల్ల హాజరు కాలేకపోయారు. దాదాపు రెండు లక్షల మందివరకు విద్యార్థులు అర్హత సాధించలేకపోయారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2011 టెట్ వేశారు. మళ్లీ 2012లో టెట్ వేసిన తరువాత 2012లో డిఎస్సీ నోటిఫికేషన్ వచ్చింది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత 2016లో టెట్ జరిగింది. తరువాత 2017లో టెట్‌పరీక్ష పెట్టి టీఆర్టీనోటిఫికేషన్ ఇచ్చారు. ఐదు సంవత్సరాల తరువాత 2022మార్చి 10 టెట్ నోటిఫికేషన్ ఇచ్చారు. జూన్ 12న పరీక్ష జరిగింది. పేపర్ 1కి 3,18,044 మంది అప్లై చేసుకుంటే 1,04,078 మందికి కేవలం 32 శాతం మాత్రమే అర్హత సాధించారు. పేపర్ 2కి 2,50,897 మంది అప్లై చేసుకుంటే 1,24,535 మందికి కేవలం 49.5శాతం మంది అర్హత సాధించారు. ఈ మధ్య గురుకుల, డిఎస్సీ లాంటి నోటిఫికేషన్లు ఇస్తారని సమాచారం. ఈ నోటిఫికేషన్ల కంటే ముందు మరోసారి టెట్ నిర్వహించాలి.

-ఎన్.హారీష్, హైదరాబాద్

### కష్టాల్లో పాడి రైతులు!

రాష్ట్రవ్యాప్తంగా పశు సంవర్ధక శాఖలో ముప్పైవేల పోస్టులు భర్తీ కావల్సి ఉంది. నాలుగు సంవత్సరాలుగా ఖాళీలభర్తీకి రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టకపోవడంతో పశువులకు వైద్యం అందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మరోవైపు పశువుల బీమా బకాయిలు రూ.200 కోట్లకు చేరుకున్నాయి. సహకార పాల డైరీలకు పాలు విక్రయించే పాడి రైతులకు లీటరుకు నాలుగు రూపాయల సబ్సిడీ ఇస్తామన్న హామీ అటకెక్కించారు. దాణా, గడ్డి ధరలు పెరిగి పాడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పాడి రైతుల దుస్థితిని ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### బాల్యవివాహాలను అరికట్టాలి

ఈ మధ్య జరిగే బాల్యవివాహాలను అరికట్టేందుకు తహసిల్దార్, పోలీసు సిబ్బంది వయసు నిబంధనల కోసం జూనియర్ కళాశాలలో, డిగ్రీ కళాశాలలో అడ్మిషన్‌రికార్డులు కూడా చూసి కల్యాణ లక్ష్మి సర్టిఫికెట్ ధ్రువీకరించాలి. స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఐసిడిఎస్, మహిళా సంఘాలు యువజన సంఘాలు బాల్య వివాహాలను అరికట్టాలి. వరుడు, వధువుమధ్య వయసు తేడాలు కూడా చాలా ఎక్కువగా ఉంటున్నాయి.

-రాపాక రవీందర్, జనగాం

### కుక్కలు, కోతుల నుండి రక్షించండి!

రాష్ట్రంలో ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ప్రజలపై నిత్యం వీధి కుక్కలుదాడులు ప్రమాదకరంగా మారాయి. ఇకదేశంలో యేటా లక్షల మంది గాయాలపాలవుతూ రేబిస్‌తో వేలాది మంది చనిపోతున్నారు. ముఖ్యంగా ఆలనాపాలనా లేని పేదల పిల్లలు, ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు, స్కూల్‌పిల్లలు వాటి బారిన పడుతున్నారు. కార్లు, విమానాల్లో తిరిగేమంత్రులకు, ఈ సమస్య తీవ్రత తెలియడం లేదు. కుక్కలసంఖ్య విపరీతంగా నాలుగైదు రెట్లు పైగా పెరుగుదలకి కారణం వాటి కాన్పులో నాలుగైదు పిల్లలుపుట్టడం. గతంలో వీధికుక్కల నిర్మూలనకు ఒక న్యాయస్థానం తప్పుపట్టిందని ఇప్పుడు వాటికివేసక్టమీ చేసి యధేచ్ఛగా వదిలేస్తున్నారు. అయితే వేసక్టమీ లెక్కలు కూడా కాకుల లెక్కలవలె ఉంటాయి. నేడు వీధికొక మాంసపు దుకాణం వెలిసింది. అక్కడ మిగిలిపోయిన వ్యర్థాలతో ఈ వీధికుక్కలు కూడామాంసాహారానికి అలవాటుపడుతూ ఆహారం దొరకనివేళ పసిపిల్లలనేతమ ఆహారమని వేటకుక్కల్లా పీకి పెడుతున్నాయి. ఒకపక్క అడవుల విస్తీర్ణం తగ్గిపోతుంటే కోతులువూళ్లలోకి వచ్చి ప్రజలను గాయపరుస్తున్నాయి. ముందు పౌరులప్రాణరక్షణ ప్రభుత్వ బాధ్యత. ఆ తరువాతే జీవకారుణ్యం.

-తిరుమలశెట్టి సాంబశివరావు, నరసరావుపేట

### భూముల అమ్మకం కోర్టు ధిక్కారం కాదా?

రాష్ట్ర ప్రభుత్వం అమరావతి రాజధాని ప్రాంతంలో భూములు అమ్మకానికి పెట్టడం కోర్టుతీర్పు ఉల్లంఘన అవుతుంది. ఇప్పటికే ఆమోదించిన మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి పనులు చేపట్టకుండా ఇలా అమ్మకాలకు చర్యలు చేపట్టడం సరికాదు. సుప్రీంకోర్టు కూడా రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇవ్వని నేపథ్యంలో భూముల కొనుగోలు చేసిన వారు న్యాయపరమైన చిక్కుల్లో పడటం ఖాయం.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### పట్టభద్రులకు పరాభవం!

రాష్ట్ర శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గాలకు జరగనున్న ఎన్నికల్లో కనీసం 10వ తరగతి కూడా పాస్ కాని వారిని ఓటర్లుగా నమోదు చేయించడంసిగ్గుచేటు. దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ఠ. ఇలాంటివెకిలి, చట్ట వ్యతిరేక చేష్టలకు సహకరించిన అధికారులు తగిన మూల్యం చెల్లించుకోకతప్పదు. అసలైనఓటర్లుగానమోదైన పట్టభద్రులు తమ ఓటు ద్వారా ఇటువంటి నీతిబాహ్య చర్యలకు వ్యతిరేకంగా తీర్పునిచ్చి ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న దుష్ట శక్తులకు గుణపాఠం చెప్పాలి.

-భారతీదేవి, కర్నూలు

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విద్యార్థుల జీవితాలతో ఆటలాడొద్దు!

**రానురాను విద్యావ్యవస్థ ఎంతటి పతనావస్థకు దిగజారిపోతున్నదో జరిగిన, జరుగుతున్న సంఘటనలు అద్దంపడుతున్నాయి. దీనికి తోటు ప్రశ్నాపత్రాల లీక్‌లు, కాపీయింగ్‌ను సమర్థవంతంగా అరికట్టలేకపోతున్నారు. చదువులతల్లి సరస్వతిని నడిబజారులో విక్రయించే ఘోరస్థితికి చేరుకోవడం, చదువే జీవన్మరణసమస్యగా రాత్రింబవళ్లు కృషి చేస్తున్న విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచిస్తే హృదయం ద్రవించక తప్పదు. ఏదిఏమైనా తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలను నెరవేరుస్తూ భవితకు బాటలు వేసుకుంటూ భవిష్యత్తులో దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిన ఈ చిరుదివ్వేలు ఇలా అర్థాంతరంగా ఆరిపోవడం అత్యంత దురదృష్టకరం, బాధాకరం.**

దామెర్ల సాయిబాబ

ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి ఆరాధించి పూజించిన 'సరస్వతి'ని రానురాను అంగడి బొమ్మగా మార్చేస్తున్నారు. నేడు విద్య ఒక వ్యాపారంగా రూపాంతరం చెందింది. విద్యనే కాదు విద్యార్థులతోసహా విద్యాసంస్థలను ఏకంగా అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. కాలేజీలకు కాలేజీలే మూకుమ్మడిగా అమ్మకాల వ్యాపారం జరుగుతున్నది. ఈ రాష్ట్రం, ఆరాష్ట్రం అనికాదు. దేశమంతా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. అందులో తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. విద్యాశాఖ అసమర్థతకు, పాలకుల నిర్లక్ష్యానికి, అవినీతికి వీటన్నింటిని మించిన రాజకీయ జోక్యానికి నిదర్శనంగా విద్యావ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది. ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలేకానీ ప్రైవేట్‌బడులు లేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో ప్రైవేట్ పాఠశాలలు నడిచేవి. తెలంగాణలో 'కానిగ' బడులు అనేవారు. వాటిలో ఎలాంటి వ్యాపార ధోరణులు కన్పించేవికావు. లాభనష్టాలతో సంబంధంలేకుండా కేవలం సేవాదృక్పథంతో ఆ విద్యాసంస్థలు ప్రజలకు సేవలందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి ఆ బడులు నడిపేవారు. అందువల్ల వాటిని అరికట్టాల్సిన అవసరం లేకుండాపోయింది. అందుకే అప్పట్లో చట్టాల అవసరం తలెత్తలేదు. మారిన పరిస్థితుల్లో పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు, కొందరు అధికారుల అవినీతి, వీటన్నింటిని మించికొందరు నేతలు నీతులు వల్లిస్తున్నా విద్యావిధానంలో నానాటికీ రాజకీయ జోక్యం పెరగడంతో అందుకు రెట్టింపు స్థాయిలో ప్రభుత్వ విద్యలో నాణ్యత దిగజారిపోయింది, దిగజారిపోతున్నది. దీనికితోడు మమ్మీ, డాడీ చదువులపై మోజు పెరగడంతో దాన్ని ఆసరాగా తీసుకొని లాభసాటి వ్యాపారంగా మార్చుకున్నారు. బీదాబిక్కి జనం సైతం ప్రైవేట్ విద్యకోసం ఆరాటపడుతున్నారు. ఏమాత్రం ఆర్థికవసతులు లేక మరో దారిలేని వారు విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాటపడుతున్నారు. గత రెండు, మూడు దశాబ్దాలుగా మండల కేంద్రాలకు, ఆ తర్వాత మారుమూల గ్రామాలకు సైతం విద్యావ్యాపారం విస్తరించింది. మరొక పక్క తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలోఉంచుకొని మిగిలినవన్నీ పక్కకు పెట్టి ఆకోణంలో అడుగులు వేస్తున్నారు. తమ పిల్లలను చదివించుకోవడమే తమ జీవిత లక్ష్యంగా భావిస్తున్నారు. అందుకుకోసం తల్లిదండ్రులు చేస్తున్న త్యాగాలు చూస్తుంటే విస్తుపోవాల్సివస్తున్నది. పిల్లల చదువుల కోసమే పల్లెల నుంచి పట్టణాలకు వలసవచ్చి వాచ్‌మెన్‌లుగానో, లేక రోజువారీ కూలీలుగానో మరో ఏదైన చిన్నాచితక జీవనోపాధి చూసుకొని ఆ వచ్చే కొద్దిపాటి జీతంలోనే జాగ్రత్తగా పొదుపుచేసుకొని ఫీజులు కడుతున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా చదువు అంటే ఇంజినీరింగ్, మెడిసిన్ అనే ధ్యేయంగా ఏడెనిమిది తరగతుల నుంచే అధికశాతం విద్యార్థులు ఈ చదువుల్లో మునిగి తేలుతున్నారు. ప్రభుత్వం ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. ప్రభుత్వ పథకాలు, ఆశయాలు, కాగితాలవరకు బాగానే ఉంటాయి. ఆచరణకు వచ్చేసరికి అసలు సమస్యలు ప్రారంభమవుతాయి.

ప్రాథమిక విద్యపరిస్థితి అలావుంటే ఇంటర్మీడియేట్ విద్య మరింత ఆందోళనకరంగా తయారైంది. విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించేది ఈ దశలోనే. ఇంటర్ విద్య ఉన్నత విద్యకు పునాది లాంటిది. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలుపడే కీలకదశ ఇదే. అందుకే ఈ స్థాయిలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎంతో జాగ్రత్తలు తీసుకుంటారు. పిల్లలకు నాణ్యమైన చదువులు చెప్పించేందుకు తలతాకట్టుపెట్టి లక్షలాది రూపాయలు తెచ్చి వెచ్చిస్తున్నారు. విద్యార్థులు కూడా ఇళ్లు, ఒళ్లు పట్టించుకోకుండా ఒక తపస్సు మాదిరి ఈ రెండేళ్లపాటు అహర్నిశలు కష్టపడుతున్నారు. శక్తికిమించిన శ్రమ చేస్తున్నారు. ఆ చదువుల కోసమే ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్న విద్యార్థులు ఎందరోఉన్నారు. అటు యాజమాన్యాలు పెట్టేఇబ్బందులు, ఇటు తల్లిదండ్రులు పడుతున్న కష్టాలు చూడలేక మధ్యలో అడకత్తెరలాగా నలిగి ఆత్మహత్యలు చేసుకుంటున్నవారు వందల సంఖ్యలో ఉంటు న్నారు. మొన్న హైదరాబాద్ శివారులో ప్రైవేట్ జూనియర్ కళాశాలలో మనోధైర్యాన్ని నింపాల్సిన గురువులే సూటిపోటి మాటలతో వేధించి అవమానపరచడంతో బంగారు భవిష్యత్ ఉన్నసాత్విక్ అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. తాను ఎందుకు ఆత్మహత్య చేసుకుంటున్నది వివరంగా లేఖరాసి,

ఒక్క మాట

ఎవరు బాధ్యులో స్పష్టంగా వివరించి తనువు చాలించాడు. ఆ లేఖ పోలీసులకు లభించడంతో ఆ అధ్యాపకులపై కేసు నమోదు చేసి అరెస్టుచేసి జైలుకు పంపారు. ఆ తర్వాత మొన్న నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏడోతరగతి చదువుతున్న బాలిక తరగతి గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. చదువుల్లో వెనుక బడిందని ఉపాధ్యాయులు వేధించడం వల్లనే మనస్తాపంతో తమ కుమార్తె బలవన్మరణానికి పాల్పడిందని తల్లిదండ్రులు ఆరోపించారు. తమకోసం తల్లిదండ్రులు పడుతున్న కష్టాలు, మరోకపక్క చదువుల ఒత్తిడి తట్టుకోలేక దేశవ్యాప్తంగా ఇలా వేలాది మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఆ మధ్య కేంద్ర హోంశాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2011 నుండి 2016 వరకు నలభైతొమ్మిదివేల రెండువందల ఇరవై తొమ్మిది మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. దేశంలో ప్రతి గంటకు సగటున ఒకవిద్యార్థి బలవన్మరణానికి పాల్పడుతున్నారని జాతీయ నేరగణాంకాల విభాగం ఇటీవల పార్లమెంటుకు వెల్లడించింది. పరీక్షల ఒత్తిడి, యాజమాన్యాల వ్యవహారశైలితోపాటు కుటుంబ సమస్యలు, అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు, ప్రేమ వ్యవహారాలు లాంటివి కూడా తోడవుతున్నాయి. విద్యార్థుల ఆత్మహత్యలు ప్రధాని నరేంద్రమోడీని సైతం కదిలించాయి. పరీక్షల ఒత్తిడి ఎలా తట్టుకొని బయటపడాలనే విషయాన్ని తెలియచేస్తూ 'ఎగ్జామ్ వారియర్స్' అనే పుస్తకాన్ని రాశారు. విద్యార్థులు పరీక్షల ఒత్తిడి ఎలా జయించాలో అనే విషయాన్ని ఆ పుస్తకంలో వివరించారు. ప్రధానేకాదు ఎందరో మేధావులు, విద్యార్థులను ఈ ఒత్తిడి నుంచి బయటపడేసేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అయినా ఏ మాత్రం తగ్గడం లేదు. పోటీ పెరిగే కొద్దీ ఆ స్థాయిలో ఒత్తిడి పెరిగి ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. మరొకపక్క ప్రభుత్వ కళాశాలల్లో దేశవ్యాప్తంగా వేలాది అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తాత్కాలిక అధ్యాపకులతో నడుస్తున్న కాలేజీలు మరి కొన్ని. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో ఏర్పడిన అవినాభావ సంబంధమేమోకానీ వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వ కళాశాలలను ఒక వ్యూహం ప్రకారం కుంటుపడేస్తున్నారేమోననే భావన కలిగేలా పరిస్థితి దర్శనమిస్తున్నది. ఇంటర్ విద్యాబోధనను, పరీక్ష నిర్వహణను పర్యవేక్షించాల్సిన ఇంటర్‌బోర్డు నిర్వాకంతో విద్యార్థుల తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ప్రభుత్వరంగంలో ప్రమాణాలు ఏస్థాయిలో పడిపోతున్నాయో అంతకు రెట్టింపు స్థాయిలో ప్రైవేట్ రంగం నాణ్యత పెంచినట్లు నమ్మించి కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నాయి. ఇంటర్మీడియేట్ రెండేళ్లకు పది నుంచి పదిహేను లక్షలరూపాయలు వసూలు చేసే యాజమాన్యాలు పుట్టుకొచ్చాయి. ఒక ఇంటర్‌స్థాయిలోనే తెలుగు రాష్ట్రాల్లో దాదాపు ఇరవైవేల కోట్ల రూపాయలకుపైగా వ్యాపారం జరుగుతున్నట్లు అనధికార అంచనా. ప్రభుత్వ నిబంధనలను కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు పాటించవు. కొన్నికార్పొరేట్ యాజమాన్యాలు అయితే విద్యాశాఖనే శాసించే స్థాయికి ఎదిగిపోయాయి. నిర్దిష్టమైన ఫీజులు వసూలుచేయాలని చట్టవిరుద్ధంగా ఏరూపంలో ఫీజులు పెంచి వసూలుచేసినా చర్యలు తప్పవని పాలకుల హెచ్చరికలను పట్టించుకునే పరిస్థితుల్లో కొన్ని యాజమాన్యాలు లేవు. కళాశాలల్లో ఉండాల్సిన క్రీడామైదానాలు, సైన్స్‌ల్యాబ్‌లు, లైబ్రరీలు, మరుగుదొడ్లు, సరిపడ వెలుతురు, గాలి, ఉండేలా నిబంధనలను రూపొందించారు. వీటిని పాటించేవారికే అనుమతులివ్వాలన్నారు. కానీ ఎన్నో జూనియర్ కాలేజీలు గాలి, వెలుతురు లేని గదుల్లో నిబంధనలకు వ్యతిరేకంగా లెక్కకు మించి కుక్కుతున్నారు. ఆటస్థలాల సంగతి దేవుడెరుగు. కాలుమోపడానికి ఖాళీస్థలం లేని ఎన్నో కాలేజీలు ఉన్నాయి. రానురాను విద్యావ్యవస్థ ఎంతటి పతనావస్థకు దిగజారిపోతున్నదో జరిగిన, జరుగుతున్న సంఘటనలు అద్దంపడుతున్నాయి. దీనికి తోడు ప్రశ్నాపత్రాల లీక్‌లు, కాపీయింగ్‌ను సమర్థవంతంగా అరికట్టలేకపోతున్నారు. చదువుల తల్లి సరస్వతిని నడిబజారులో విక్రయించే ఘోరస్థితికి చేరుకోవడం చదువే జీవన్మరణసమస్యగా రాత్రింబవళ్లు కృషి చేస్తున్న విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచిస్తే హృదయం ద్రవించక తప్పదు. ఏదిఏమైనా తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలను నెరవేరుస్తూ భవితకు బాటలు వేసుకుంటూ భవిష్యత్తులో దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిన ఈ చిరుదివ్వేలు ఇలా అర్థాంతరంగా ఆరిపోవడం అత్యంత దురదృష్టకరం, బాధాకరం. ●

# పనిగంటల పెంపు సమర్థనీయమేనా!

ఆళవందార్ వేణు మాధవ్

నాలుగు లేబర్ కోడ్‌లను బలవంతంగా అమలులోకి తెచ్చేందుకు కేంద్రప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను దేశవ్యాప్తంగా కార్మికులు వ్యతిరేకిస్తున్నారు. అదే సమయంలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ల ప్రయోజనాలను ప్రోత్సహించేందుకు వివిధ చట్టాలను సవరిస్తున్నాయి. 22 ఫిబ్రవరి 2023న కర్ణాటక ప్రభుత్వం ఫ్యాక్టరీల చట్టం (కర్ణాటక సవరణ) బిల్లు 2023 అనే అటువంటి సవరణ బిల్లును ఆమోదించింది. మనదేశంలో నిత్యం శ్రామికుల పట్ల జరుగుతున్న దాడికి ఇది ఉదాహరణ. పాలకపక్షం లేదా సంకీర్ణం కొన్ని బిల్లులను ఆమోదించాలని నిర్ణయించిన తర్వాత, కొంతమంది ఎన్నికైన సభ్యులు వ్యతిరేకించినా, వ్యతిరేకించకపోయినా అది ఆమోదించబడుతుంది. ఈ కొత్త చట్టం పూర్తిగా కార్మిక వ్యతిరేక, పెట్టుబడిదారీ అనుకూల స్వభావాన్ని తెలియచేస్తుంది. రోజువారీ పని గంటలను తొమ్మిది నుండి పన్నెండు గంటలకు పెంచాలని, గరిష్టంగా వారానికి 48గంటలు పని చేయాలని ఈ బిల్లునుసమర్థిస్తూ కర్ణాటక లా, పార్లమెంటరీ మంత్రి శాసనసభలో మాట్లాడుతూ రోజుకు 12 గంటలు పని చేయడం తప్పనిసరి కాదు. అయితే యజమాని, ఉద్యోగి పరస్పరం అంగీకరించాలి. ఏ కార్మికుడైనా పని చేస్తే మొత్తం 48 గంటల పాటు వరుసగా నాలుగు రోజులు, అప్పుడు కార్మికులు మూడు రోజుల జీతం వీక్లీ ఆఫ్ పొందుతారని వెల్లడించడం జరిగింది. కార్మికుల, యాజమాన్యం పరస్పర అంగీకారం వాస్తవానికి ఉనికిలో లేదని కార్మికులందరికీ బాగా తెలుసు. చట్టం నిజమైన ఉద్దేశం చాలా స్పష్టంగా, కార్మికులను రోజుకు 12 గంటలు పని చేయమని చట్టబద్ధంగా బలవంతం చేయడానికి కంపెనీలు రేటు కంటే రెట్టింపు వేతనాలు చెల్లించాలి. కంపెనీలకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఇప్పుడు కార్మికుల ఓవర్‌టైమ్ వేతనాలు తగ్గించబడతాయి. కర్మాగారాలు, కార్యాలయాలలో రాత్రిషిఫ్టులలో పనిచేసేందుకు కూడా చట్టం మహిళలను అనుమతిస్తుంది. సాధారణంగా మహిళా ఉద్యోగుల



ప్రయోజనాలకు, తమ పరిరక్షణకు సంబంధించి లా చూపించాలని ప్రభుత్వం భావిస్తోందని మంత్రి అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని హైకోర్టు కూడా ఆదేశాలు ఇచ్చింది. ప్రభుత్వం ఈ సవరణను కోరడానికి అసలు కారణాలను చట్టం, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి వెల్లడించారు. మహిళలకు పనిగంటలపై పరిమితులు ఉన్నాయి. దీన్ని సడలించాలని సాఫ్ట్‌వేర్ పరిశ్రమతోసహా ప్రతి చోటా ప్రభుత్వంపై చాలా ఒత్తిడి వచ్చింది. మహిళల భద్రతపై కర్ణాటక ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధను ప్రదర్శించేందుకు చట్టంలో కొన్ని నిబంధనలు చేశారు. దానిప్రకారం యజమానులు ఉంచాల్సిన భద్రతా చర్యల సుదీర్ఘ జాబితాకు లోబడి మహిళలు రాత్రి 7నుండి ఉదయం ఆరు గంటల మధ్య పనిచేయవచ్చు. లైంగిక వేధింపు చర్యలను నిరోధించడం లేదా పని ప్రదేశాలలో యజమాని లేదా ఇతర బాధ్యతగల వ్యక్తుల విధి అని చట్టం నిర్దేశిస్తుంది. రాత్రి షిఫ్టులలో మహిళా కార్మికులకు వారి ఇళ్ల నుండి, తిరిగి రావడానికి యజమానులు రవాణా సౌకర్యాన్ని అందించాలి, ప్రతి రవాణా వాహనంలో సిసిటివి, జిపిఎస్ అమర్చాలని చెప్పారు. మహిళలపై హింసపెరుగుతున్న నేపథ్యంలో ఈ నిబంధనలన్నీ కేవలం మాటలకు పరిమితం. పగటిపూట కూడా మహిళలు తమ పని ప్రదేశాలలో సురక్షితంగా లేరన్నది వాస్తవం. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే డేటా, ఇతర అధికారిక నివేదికల ప్రకారం, కర్ణాటకలో మహిళలపై నేరాలకు సంబంధించి నమోదైన కేసుల సంఖ్య గణనీయంగా పెరిగింది. 2019లో మహిళలపై నేరాలకు సంబంధించి నమోదైన మొత్తం కేసుల సంఖ్య 13,828 కాగా, 2021 నాటికి 14,468కి పెరిగింది. కొత్త చట్టం మొత్తం కార్మికుల ప్రయోజనాలకు గాని, మహిళా కార్మికులకు గాని ప్రయోజనం చేకూర్చేది కాదని చాలా స్పష్టంగా అర్థమైంది. నాలుగు అపఖ్యాతి పాలైన లేబర్ కోడ్‌లను అమలు చేయడానికి కేంద్రం చేస్తున్న ప్రయత్నాలను వ్యతిరేకిస్తూనే వివిధ రాష్ట్రప్రభుత్వాలు తీసుకుం టున్న కార్మికవ్యతిరేక చర్యలపట్ల కార్మికులు జాగ్రత్త వహించాలి. ●

# అవినీతి నేతలు జవాబు ఇవ్వాల్సిందే!

సభావాట్ కళ్యాణ్

దేశంలో ఇప్పుడు అక్రమాలకు, అన్యాయాలకు పాల్పడుతున్నది కేవలం రాజకీయనేతలు మాత్రమే. వారే అవినీతిలో కూరుకుపోతున్నారు. అధికారం చేపట్టిన ఏడాదిలోనే రాజమందిరాలు నిర్మించుకోవడం, కోట్లు కూడబెట్టడం, అక్రమాలకు పాల్పడడం చూస్తున్నాం. ఇలా అక్రమ సంపాదనలో మునిగి తేలుతూ ఎన్నికల్లో డబ్బులు పెట్టి ఓట్లను కొల్లగొడుతూ అధికార దర్పం వెళ్లదీస్తున్నారు. ఒకరని చెప్పడానికి లేదు. అన్నీ ఒకేతాను ముక్కలు. అక్రమాలపై నిలదీస్తే ఎదురుదాడి చేయడం అలవాటు చేసుకున్నారు. మోడీ అక్రమాల గురించి ఆధారాలుంటే నిలదీయాల్సిందే. బిజెపి నేతల అక్రమాలు ఉన్నా నిలదీయాల్సిందే. సోషల్ మీడియా ప్రస్తుతం చురుకుగా ఉంది. చీమ చిటుక్కుమన్నా కోడై కూస్తోంది. ఈ క్రమంలో ఎవరి అక్రమాలను వేలెత్తి చూపినా వాటి నుంచి బయటపడేందుకు విచారణలను ఎదుర్కోవాలి. కడిగిన ముత్యంలా బయటపడాలి. అంతేగానీ ఇడి, సిబిఐ, ఐటిలను తిడుతూ అధికార పార్టీ బిజెపిపై దండెత్తి తమ అక్రమాలను కప్పిపుచ్చుకోవడం కుదరదు. మొన్నటికి మొన్న కర్ణాటకలో ఓ బిజెపి ఎమ్మెల్యే తనయుడు లక్షలు లంచంగా తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయాడు. మీడియా ఏకి పారేసింది. బిజెపిని తూర్పారా బట్టింది. అలాగే ఎపి సిఎంగా ఉన్న జగన్ తనతండ్రి అధికారాన్ని అడ్డంగా పెట్టుకొని చేసిన అక్రమాలకు జైలులో ఉండివచ్చారు. ఆ కేసులేమీ తొలగిపోలేదు. ఎప్పటికైనా విచారణ ఎదుర్కోవాల్సిందే. లాలూప్రసాద్ యాదవ్, తృణమూల్ మంత్రుల, ఆప్ నేతలు అంతా కూడా అక్రమ సంపాదనలో దొరికిన వారే. లిక్కర్‌స్కామ్ ఇంకా నేరం రుజువు కాలేదు. అయితే ఆరోపణలు మాత్రమే వస్తున్నాయి. ఈ క్రమంలో ఎమ్మెల్సీ కవితను గతంలో ఓమారు విచారించారు. మరోమారు విచారించేందుకు రంగం సిద్ధం చేశారు. అయినంత మాత్రాన ఇడినో, సిబిఐనో విమర్శించడం తగదు. ఇలాంటి చర్యలతో బిజెపి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలపై సిఎం కెసిఆర్‌ను, బిఆర్‌ఎస్ పార్టీని లొంగ తీసుకోవడం కుదరదని బిజెపి తెలుసుకోవాలంటూ కవిత చేసిన వ్యాఖ్యలు ఆమె హుందాతనాన్ని దెబ్బతీసేవిగా ఉన్నాయి. సిఎం కెసిఆర్ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని ప్రకటించిన నేపథ్యంలో దానిని వదులుకోమని ఎవరూ చెప్పడం లేదు. దేశ అభ్యున్నతి కోసం గొంతెత్తుతాం. ప్రజావ్యతిరేక ప్రభుత్వానికి తెలంగాణ ఎప్పటికీ తలవంచబోదని ఢిల్లీలో ఉన్న అధికార కాంక్షపరులకు గుర్తుచేస్తున్నాను. ప్రజల హక్కులకోసం ధైర్యంగా పోరాటం చేస్తామని కవిత చెప్పడంలో అర్థంలేదు. తనపై వచ్చిన కేసులను తెలంగాణతో ముడిపెట్టి తెలంగాణ తలవంచబోదని చెప్పడంలో అర్థంలేదు. యావత్తు తెలంగాణకు కవిత ప్రతినిధి ఏమీకాదు. అందువల్ల తమాయించుకుని మాట్లాడాలి. తెలంగాణ తలవంచదు కనుకనే పోరాటం చేసింది. అందుకే కేసులు ఎదుర్కోవడం వేరు, అధికార బిజెపిని నిలదీయడంవేరు. ఈ రెండు విషయాలు వేర్వేరని కవిత గుర్తించాలి. అవినీతి కేసులో విచారణ వేరు, రాజకీయ పోరాటం వేరు. నిజానికి ఉమెన్స్ డే రోజు కెసిఆర్ కూతురు, ఎమ్మెల్సీ కవితకు ఈడి నోటీసులు రావడంపై రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇదే అంశంపై ఇప్పుడు సర్వత్రా చర్చలు సాగుతున్నాయి. ఏ ఇద్దరు కలిసినా ఇదే అంశంపై మాట్లాడుకుంటున్నారు. ఎందుకంటే లిక్కర్ స్కామ్ బయటకు వచ్చినప్పుడే కవిత అరెస్ట్ తప్పదన్న సంకేతాలు వచ్చాయి. ఈ క్రమంలో ఒకవేళ అరెస్ట్ చేస్తే పరిస్థితి ఏంటనేదానిపై ఇప్పుడు జనం చర్చించుకుంటున్నారు. అంతేకాదు బిఆర్‌ఎస్ నాయకులు కేంద్రప్రభుత్వంతోపాటు దర్యాప్తు సంస్థల తీరును తప్పుపడుతున్నారు. మోడీకి మూడిందని కొందరు అంటున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు తెలంగాణ ఆడబిడ్డ, ఎమ్మెల్సీ కవితకు నోటీసులు జారీ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని మంత్రులు మండిపడుతున్నారు. కేంద్రప్రభుత్వం తప్పిదాలను ప్రశ్నిస్తున్నందుకే ఎమ్మెల్సీ కవితను టార్గెట్ చేశారని అంటున్నారు. నిజానికి లిక్కర్ స్కామ్ విచారణకు విమర్శకు పొంతనలేదు. ఈ విషయం మంత్రులు కూడా తెలుసుకోవాలి. కొంతమంది బిఆర్‌ఎస్ నేతలు మరోలా మాట్లాడుతున్నారు. ఈ కేసు నుంచి కడిగిన ముత్యంలా తిరిగి వస్తారని దీమా వ్యక్తం చేస్తున్నారు. చట్టం తనపని తాను చేసుకుపోతుందంటూ మరికొందరు నాయకులు చెబుతున్నారు. నిజానికి కవిత తనకు ఎలాంటి సంబంధంలేదని, కడిగిన ముత్యంలా వస్తే తప్పులేదు. ఆమెకు జనం బ్రహ్మరథం పడతారు. నిజానికి ఢిల్లీ లిక్కర్‌స్కామ్ కేసు తెలుగు రాష్ట్రాలలోనే కాదు యావత్ దేశాన్నే కదిలిస్తోంది. ఇదే కేసులో ఎపికి చెందిన వైఎస్ఆర్‌సిపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడు రాఘవరెడ్డి ఇప్పటికే అరెస్ట్ అయ్యారు. దీంతో ఎపిలో కూడా దీనిపై చర్చ సాగుతోంది. వైసిఆర్‌సిపి సైతం ఆచితూచి స్పందిస్తోంది. ఎపి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ ఇప్పటివరకు ఈ అంశంపై స్పందించలేదు. ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవిత పేరు తెరపైకి వచ్చిన దగ్గర నుంచి బిజెపితోపాటు కాంగ్రెస్ విమర్శలు ఎక్కుపెడుతోంది. రేపో మాపో కవిత అరెస్ట్ తప్పదనే ప్రచారం జరిగింది. ఇదే అంశంపై బిఆర్‌ఎస్, బిజెపి మధ్య మాటల యుద్ధం కూడాకొనసాగుతోంది. లిక్కర్ స్కామ్ కేసులో తన పేరు రావడంతోనే కవితకు, మహిళా రిజర్వేషన్ బిల్లు గుర్తుకురావడం హాస్యాస్పదంగా ఉందంటూ సెటైర్లు వేస్తోంది. దీనికి బిఆర్‌ఎస్ గట్టిగానే కౌంటర్ ఇస్తోంది. ప్రస్తుతం మెజార్టీసభ్యులు పార్లమెంటులో బిజెపికి ఉన్నందున ఇదే సమయంలో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించేలా చూడాలని మోడీసర్కారుపై ఒత్తిడి తెస్తోంది. మహిళ రిజర్వేషన్లపై పోరాటం చేస్తే తప్పులేదు. కవితను అంతా అభినందిస్తారు. కానీ లిక్కర్ స్కామ్‌లో వస్తున్న ఆరోపణలపై ఇప్పటి వరకు కవిత ఎక్కడా ఒక్కమాట కూడా మాట్లాడలేదు. నిప్పులేనిదే పొగరాదు. ఈ విషయం కవితకు తెలియందికాదు. ఇప్పటికే ఈ కేసుల్లో అరెస్ట్ అయిన వారితో, విచారణను ఎదుర్కొంటున్నవారితో వివరాలను రాబట్టిన తరువాత ఇడి కవితకు నోటీసులు ఇచ్చింది. ఇది గమనించి మాట్లాడాలి. ఎందుకంటే కవితను గతంలోనే ఓమారు ఇడి విచారించింది. ఆ విషయం మరచిపోరాదు. ●

## మున్సిపాలిటీ ఉద్యోగుల బకాయి జీతాలు
# 3,53,50,000 విడుదల



యానం మార్చి 10, ప్రభాతవార్త:
యానం నియోజకవర్గం యానం మున్సిపాలిటీలో పనిచేస్తున్న ప్రస్తుత ఉద్యోగులు విశ్రాంత ఉద్యోగుల బకాయి జీతాలు రూ.3,53,50,000 పుదుచ్చేరి ప్రభుత్వం విడుదల చేసినట్లు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పుదుచ్చేరిలో శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22 - 23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏప్రిల్ నుండి జనవరి వరకు మొత్తం నిధులు మంజూరైనట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ద్వారా నిర్ణీత సమయంలో బిల్లులు సిద్ధం చేసి డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అకౌంట్స్ అండ్ ట్రెజరీస్ కు పంపాలని ఆయన కోరారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




## పారిశుధ్యంపై
# స్పెషల్ డ్రైవ్

- 15 రోజుల్లో మెరుగుపడాలి,లేదంటే చర్యలు తప్పవు
- కార్పొరేషన్ కమిషనర్ రమేష్

కాకినాడ సిటీ, మార్చి 10,(ప్రభాతవార్త): క్లీన్ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా ప్రజలకు మరిన్ని మెరుగైన పారిశుధ్య సేవలు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ కే.రమేష్ చెప్పారు. 15 రోజుల్లో పరిస్థితి మెరుగుపడకపోతే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం ఏడిసి సి హెచ్ నాగ నరసింహారావు తో కలిసి పారిశుధ్యం పై కమిషనర్ సమీక్షించారు. హూపర్ టిప్పర్ వాహనాలు సక్రమంగా ఇళ్ల వద్దకు వెళ్లకపోవడం, కొంతమంది కార్మికులలో నిర్లిప్తత, పర్యవేక్షణా లోపం వల్ల అనేక చోట్ల ప్రజలు చెత్తను రోడ్లపై వేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని కమిషనర్ చెప్పారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి పారిశుధ్య విభాగంలో అనేక పాలనా సంస్కరణలు చేపడు తున్నప్పటికీ ఆశించిన ఫలితాలు రావడం లేదన్నారు. ముఖ్యంగా ఇళ్ల వద్దకే వెళ్లి చెత్తను సేకరించే హూపర్ టిప్పర్ వాహనాలు ఇకపై మధ్యాహ్నం ఒంటిగంట వరకూ సేవలందించాల్సిందేనని స్పష్టం చేశారు.

- మిగతా 6 లో..

## వేసవిలో తాగునీటి ఎద్దడి
# రాకూడదు

- కలెక్టర్ హిమాన్ను శుక్లా అధికారులకు కలెక్టర్ ఆదేశం

7 లో..



## వీడిన మర్డర్ మిస్టరీ

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గం

7 లో..



## పెన్షనర్స్ సమస్యలపై
# కేబినెట్‌లో చర్చిస్తా

- మంత్రి విశ్వరూప్

**అమలాపురం, మార్చి10,ప్రభాతవార్త** : పెన్షనర్స్ సమస్యలపై రాష్ట్రకేబినెట్ లో చర్చిస్తామని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోషియేషన్ , రాష్ట్ర సంఘం పిలుపు మేరకు డాబిఆర్ అంబేత్కర్ కోనసీమజిల్లా అమలాపురం బ్రాంచ్ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు మంత్రిని కలసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సమస్యలు అన్నీ అడిగి తెలుసుకొని రాబోవు కేబినెట్ సమావేశంలో పెన్షనర్స్ కు సంబందించిన అంశాలపై చర్చిస్తానని, తమ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఈనెలాఖరుకు కొన్ని సమస్యలు పరిష్కరించ బడతాయని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం ముమ్మిడివరం శాసనసభ్యులు పొన్నాడ సతీష్ కుమార్ ని కలసి తమ డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం సమర్పించారు. అన్ని అంశాలపైనా డిమాండ్లవారీగా చర్చించి పెన్షనర్స్ అంటేసీనియర్ సిటిజన్స్ పట్ల ఎంతో గౌరవమని,

⏭ తరువాయి 6లో..



## పరీక్షల్లో విజయం సాధించడం సులభం

⏭ ఆలయ ఈవో ముదునూరి

**అయినవిల్లి, మార్చి 10 ( ప్రభాత వార్త )** : పరీక్షలో విద్యలో భాగమని, సరైన అవగహన ఉంటే వాటిల్లో విజయం సాధించడం సులభమని అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారి ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు పేర్కొన్నారు.ఈనెల 15 నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు జరగనున్న పరీక్షల నేపథ్యంలో విద్యార్థినీ విద్యార్థులు విజయం సాధించాలనే లక్ష్యంతో అయినవిల్లిలో

⏭ తరువాయి 2లో..

## వాలంటీర్లు గృహసారధులే
# ప్రభుత్వ రదశారధులు

- ఎమ్మెల్యే జక్కంపూడి



సీతానగరం మార్చి 10 ప్రభాతవార్త : గృహసారధులే సంక్షేమ రద సారధులని రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా అన్నారు. మండలంలో చినకొండేపూడి బాలాజీ థేయటర్ వద్ద ఏర్పాటు చేసిన వాలంటీర్లు గృహసారధులే శిక్షణా సమావేశం జరిగింది. వారినుద్దేశించి ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయనంత సంక్షేమం అభివృద్ధి గత నాలుగేళ్ళ కాలంలో ప్రజలకు అందించామని అన్నారు. పార్టీలకు కులాలకు అతీతంగా అభివృద్ధి ఫలాలు అట్టడుగు స్థాయి ప్రజలకు అవినీతికి తావు లేకుండా

- తరువాయి 6లో..



## పర్పుల్ లేన్ మొదటి వార్షికోత్సవ పోస్టర్ ఆవిష్కరించిన సిటీ ఎమ్మెల్యే
# ద్వారంపూడి

**కాకినాడ రూరల్ , మార్చి 10 (ప్రభాతవార్త)** : స్థానిక వెంకట్ నగర్ కాకినాడ స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పర్పుల్ లేన్ అధికార ప్రతినిధి వార వినోద్ ఆధ్వర్యంలో శనివారం సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, సి.వై.ఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డా.మూర్తి రాజు చేతుల మీదుగా పర్పుల్ లేన్ మొదటి వార్షికోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ద్వారంపూడి చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పర్పుల్ లేన్ చేస్తున్న సేవలు అభినందనీయం అని వారి ద్వారా ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సి.వై.ఫ్. ఇంటర్నేషనల్ డైరెక్టర్ మూర్తి రాజు మాట్లాడుతూ ఉద్యోగాలు లేక బాధ పడుతున్న యువతకు పర్పుల్ లేన్ లో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు సంపాదించేకునే మార్గం చూపించడం పట్ల అభినందనలు వ్యక్తం చేసారు. పర్పుల్ లేన్ అధికార ప్రతినిధి వార వినోద్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ఎంతోమంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని మీడియాతో తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్పుల్ లేన్ సి.ఈ.ఓ సంతోష్, మేనేజింగ్ డైరెక్టర్స్ భవాని ప్రసాద్, మనోజ్, వైసిపి నాయకులు జాంగా గగారిన్, క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు జాషువ గిరి , విల్సన్ , జోయెల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్తును కాపాడేందుకు యువత,
# ఉద్యోగులు ముందుకు రావాలి

చంద్రబాబు జూమ్ మీటింగ్ లో మాజీ ఎమ్మెల్యే బండారు



**రావులపాలెం, మార్చి 10 (ప్రభాతవార్త)** : దేశానికి వెన్నెముక లాంటి యువత, న్యాయాన్ని కాపాడే న్యాయవాదులు, ప్రాణం పోసే డాక్టర్లు, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే ఉపాధ్యాయులు తదితర ఉద్యోగులు ప్రస్తుత రాష్ట్రంలోని పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రాన్ని కాపాడేందుకు తమవంతు సహకారం అందించాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందరావు కోరారు. నిరుద్యోగ యువత, లాయర్లు, డాక్టర్లు, ఉపాధ్యాయులతో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం జూమ్ యాప్ ద్వారా నిర్వహించిన వర్చువల్ సమావేశంలో భాగంగా రావులపాలెం కాపు కళ్యాణ మండపంలో బండారు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశమయ్యారు. చంద్రబాబు ప్రసంగాన్ని భారీ స్క్రీన్ పై తిలకించారు.

⏭ తరువాయి 6లో..

# కోడి పందాలు పై దాడి 5 గురు వ్యక్తుల అరెస్టు

**ముమ్మిడివరం మార్చి 10 ప్రభాతవార్త :** ముమ్మిడివరం మండలం చింతపల్లి లంక శివార్లలో కోడిపందాలు నిర్వహిస్తున్న శిబిరంపై పోలీసులు దాడి చేసి ఐదు వ్యక్తులను తీసుకున్నారు చింతపల్లి లంక వద్ద కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో ముమ్మిడివరం ఎస్సై కే సురేష్ బాబు తన సిబ్బందితో దాడి చేసి ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రెండు కోడి పుంజులు 25 వందలు నగదు రెండు కోడికత్తులు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# అదాని ఆర్థిక అక్రమాలపై విచారణ చేపట్టాల్సిందే



**అమలాపురం రూరల్, మార్చి10 (ప్రభాతవార్త):** పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు పిలుపు మేరకు ఆదాని ఆర్థిక అక్రమాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ అమలాపురం రూరల్ మండలం బండారులంకలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ప్రధానమంత్రి మోడీ, ఆదాని చీకటి ఒప్పందాలను బయట పెట్టడమే కాకుండా వారి ఆస్తులపై విచారణ చేపట్టాలని నినాదాలు చేశారు. ఎల్ఐసి, ఎస్బిఐ ఆస్తులను పరిరక్షించాలని కోరారు. బిజెపి ప్రభుత్వ పాలనలో ఆదాని పెట్టుబడులను ఆపాలని డిమాండ్ చేశారు. అతనికి లబ్ధి చేకూరేలా ప్రధానమంత్రి మోడీ సహకరిస్తున్నారని, దీనివల్ల ప్రజలు ఎంతో నమ్మకముతో దాచుకున్న డిపాజిట్లు గల్లంత్తయ్యే పరిస్థితులు తలెత్తుతున్నాయని మండిపడ్డారు. ఎల్ఐసి, బ్యాంకులపై ప్రజలు విశ్వాసం కోల్పోయే స్థితికి బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిందని కాంగ్రెస్ నాయకులు ధ్వజమెత్తారు. బిజెపి ప్రభుత్వం గద్దె దిగాలని నినాదాలు చేశారు. పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు సైతం తక్షణమే తగ్గించాలన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ అయితాబత్తుల సుభాషిణి, రూరల్ మండల అధ్యక్షులు కుడుపూడి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి, నాయకులు తోపెల్ల సుబ్రహ్మణ్యం, సుగ్గు ప్రసాద్, మొల్లేటి వెంకటేశ్వరరావు, మహమ్మద్ షెకీల, ఈతకోట సోమరాజు, పులుసుగంటి ప్రకాష్, అయితాబత్తుల కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అపరాల విత్తనాలు రాయితీపై

# రైతులకు అందించాలి



**అల్లవరం, మార్చి 10, ప్రభాత వార్త:** మండలంలోని రైతులు అపరాల సాగు చేసుకునేందుకు విత్తనాలు రాయితీపై అందించాలని వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు ఉండ్రు సుదర్శన్ రావు సూచించారు. అల్లవరం రైతు భరోసా కేంద్రం వద్ద సుదర్శన్ రావు అధ్యక్షతన మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ ఉండ్రు సుదర్శన్ రావు మాట్లాడుతూ రైతులకు వేసవి అపరాల ఆయన మినుము, పెసర, పిల్లి పెసర, విత్తనాలు రాయితీపై సరఫరా చేయాలన్నారు. మండల అధ్యక్షులు ఇళ్ళ శేషగిరిరావు మాట్లాడుతూ ప్రస్తుతం వంతుల వారి విధానం ద్వారా సాగునీటి సరఫరా జరుగుతుందన్నారు. ఈరోజు సాయంత్రం నుండి నాలుగు రోజులు పాటు అల్లవరం మండలం సాగునీటి సరఫరా ఉంది కావున రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయ అధికారి ఎన్. వి.వి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ-పంట నమోదు అయిన రైతుల జాబితాలను రైతు భరోసా కేంద్రాల వద్ద ప్రదర్శించడం జరిగిందని రైతులకు తప్పులు ఏమైనా ఉండుంటే రైతు భరోసా కేంద్రం వద్ద వ్యవసాయ సహాయకులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎన్.ఎస్.ఎస ప్రసాద్, పశుసంవర్ధక శాఖ అధికారి శివరామకృష్ణ, బోర్డు సభ్యులు మొల్లేటి సాయిబాబు,కోపనతి వెంకటేశ్వరరావు, రేవు సుదర్శన్ రావు, నిమ్మకాయల చంద్రశేఖర్, ఏఈవో శివ మోహన్, రైతులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్తును కాపాడేందుకు యువత, ఉద్యోగులు ముందుకు రావాలి

ఈ సందర్భంగా బండారు చంద్రబాబుతో వర్చువల్ గా మాట్లాడారు. జగన్ ప్రభుత్వం పంచాయతీలు, స్థానిక సంస్థలను పూర్తిగా దివాలా తీయించి కరెంటు బిల్లులు కూడా కట్టలేని పరిస్థితికి తీసుకొచ్చారన్నారు. చంద్రబాబు ఇచ్చిన సలహాలను, సూచనలను పాటించి రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్ది, సమస్యలతో సతమతమవుతున్న ప్రజలను కాపాడే యాగంలో యువత, ఉద్యోగులు పాలుపంచుకోవాలని కోరారు. యువతకు ఉపాధి కల్పించడంలో అధికార ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని, ఎటుచూసినా గంజాయి మత్తులో యువత జోగుతోందని, ఈపరిస్థితి రాష్ట్రానికి ఏమాత్రం మంచిది కాదని అన్నారు. క్రైమ్ రేటు పెరిగి పోతుందని తద్వారా యువత భవిష్యత్తు నాశనమవుతుందని బండారు ఆవేదన వ్యక్తం చేసారు. చంద్రబాబు మాట్లాడుతూ సమాజంలో డాక్టర్లు, లాయర్లు, టీచర్ల బాధ్యత ఎంతో ముఖ్యమైనదని అలాంటి వారిని కూడా జగన్ ప్రభుత్వం భయభ్రాంతులకు గురి చేస్తోందని, అయినప్పటికీ ఎవరూ భయపడవద్దని మీ తరపున పోరాడేందుకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ వెన్నుదన్నుగా వుంటుందని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగురైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, గుత్తుల పట్టాభిరామారావు, మేడపాటి కాసురెడ్డి, మసాబత్తుల ఆనందరావు, కాసా విజయ సాగర్, బండారు సత్తిబాబు, మైగాపుల గురవయ్య, అధికారి నాగు, పడాల బులి కొండారెడ్డి, జక్కంపూడి వెంకటస్వామి, పార్టీ నాయకులు, , నిరుద్యోగ యువత, డాక్టర్లు, లాయర్లు, ఉద్యోగులు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్

**మొదటి పేజీ తరువాయి**

వాటిపై పనిచేసే డ్రైవర్ల పనితీరు కూడా మారాలని, ఆ మేరకు కాంట్రాక్టు పొందిన ఏజెన్సీ ప్రతినిధులతో వెంటనే సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితి చక్కదిద్దాలన్నారు. కొన్నిచోట్ల రెగ్యులర్, ఔట్సోర్సింగ్ సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కావడం లేదన్న ఫిర్యాదులు ఉన్నాయన్నారు. అటువంటి వారిని గుర్తించి షోకాజ్ నోటీసులు ఇవ్వడం, అవసరమైతే తొలగించడం వంటి చర్యలు తీసుకుంటామన్నారు. మెరుగైన పారిశుధ్య నిర్వహణ కోసం డస్ట్ బిన్లు,పుష్ క్యాట్, వాహనాల మరమ్మతులకు సంబంధించి అవసరమైన ప్రతిపాదనలను వెంటనే అందజేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ 15 రోజుల్లో పారిశుధ్యం పై మార్పు కనిపించాలని కమిషనర్ స్పష్టం చేశారు. అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు మాట్లాడుతూ కొన్నిచోట్ల హూపర్ టిప్పర్ వాహనాలు డ్రైవర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం, పారిశుధ్య విభాగం లో పర్యవేక్షణ లోపంపై అనేక ఫిర్యాదులు ఉన్నాయని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే విషయంలో పారిశుధ్య విభాగం మరింత క్రియాశీలకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని డ్రైన్ లలో పూడిక తీత పనులు మరింత వేగవంతం చేస్తున్నామన్నారు. ప్రజలు కూడా సహకరించి చెత్తను ఇళ్లకు వచ్చే పారిశుధ్య కార్మికులకు,హూపర్ టిప్పర్ వాహనాలకు మాత్రమే అందజేయాలని కోరారు. సమావేశంలో నగరపాలక సంస్థ ఆరోగ్య అధికారి డాక్టర్ పృథ్వీ చరణ్, డి ఈ మాధవి, శానిటరీ సూపర్వైజర్లు జిలాని, రాంబాబు, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## "ఎడ్యుస్కిల్స్ వర్చువల్ ఇంటెన్షిప్"

# దేశంలో 'ప్రగతి' 2వ ర్యాంకు

### ప్రగతి ఛైర్మన్ పరుచూరి కృష్ణారావు




**గండేపల్లి మార్చి 10 (ప్రభాతవార్త) :** ఎడ్యుస్కిల్స్ వర్చువల్ ఇంటెన్షిప్ లో తమ కళాశాల భారతదేశంలో 2వ ర్యాంకు సాధించిందని ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు తెలిపారు.భారత దేశంలో 59500 మందికి పైగా విద్యార్థులు 14 రాష్ట్రాలలోని 155 హైయర్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్స్ నుండి పాల్గొనగా వాటిలో మొత్తం 2150 మంది ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు 4 విశిష్ఠ విభాగాలలో ఇంటెన్ షిప్ పూర్తి చేసుకోవడం వలన తమ కళాశాల 2 వ స్థానంలో నిలచిందని అని పేర్కొన్నారు.వాటిలో మొత్తం 575 మంది ఎడబ్ల్యూయూ అకాడమి, 261 మంది డేటా ఎనలైటిక్స ప్రోసెస్ ఆటోమేషన్ ఇంటెన్షిప్ అండర్ అట్రెక్స్, 71 మంది మైనింగ్ ప్రోసెస్ అండర్ సెలోనిస్, 455 మంది సైబర్ సెక్యూరిటి అండర్ లో అల్టో, 369 రోబోటిక్స్ ప్రోసెస్ ఆటోమేషన్ అండర్ బ్లు ప్రిసమ్ జూనిపర్ అందచేస్తున్న మరో రెండు ఉప విభాగాలైన నెట్ వర్కింగ్, నెట్వర్క్ క్లౌడ్ లో 419 మంది తమ కళాశాల విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఇంటెన్షిప్ పూర్తిచేసుకున్న విద్యార్థిని, విద్యార్థులకు కళాశాల చైర్మన్ తమ అభినందనలు,.

# పరీక్షలో విజయం సాధించడం సులభం : ఆలయ ఈవో ముదునూరి

ఎస్ ఎన్ వి ఆర్ కాళాశాలలో విఘ్నేశ్వర స్వామి వారి అభిషేకం పెన్నలను శుక్రవారం కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు శుక్రవారం అందజేసారు.ఈసందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఇఓ సత్యనారాయణ రాజు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల పట్ల భయాన్ని విడనాడాలని అన్నారు.ఏ పరీక్షకు సిద్ధమయ్యే వారైనా మొదట వారి బలాలు, బలహీనతలను ఒక పేపర్ మీద రాసుకోవాలని సూచించారు. బలహీనమైన వాటిలో పట్టు సాధించడానికి తక్షణమే ప్లాన్ వేసుకోవాలని, భయం వీడాలని తెలిపారు. అవసరమైతే సీనియర్లు, ఉపాధ్యాయుల సలహాలు తీసుకోవాలని తెలిపారు. ఏ పరీక్షకు సిద్ధమవుతున్నారో దానికి సంబంధించిన సిలబస్‌ను క్షుణ్ణంగా తెలుసుకుని ఆ సిలబస్‌లో బలహీనంగా ఉన్నవాటి కోసం ఒక ప్రణాళిక వేసుకుని, ఆయా సబ్జెక్టులను కాన్సెప్ట్ ఓరియంటేషన్‌తో చదవాలన్నారు. ఇదే సమయంలో రాయబోయే పరీక్షకు ఉన్న కాలవ్యవధి ఒక అంచనా వేసుకుని దానికి తగ్గట్లు ప్రిపరేషన్ ప్లాన్, టైం టేబుల్‌ను రూపొందించుకోవాలని తెలిపారు.రాయబోయే పరీక్ష లేదా పరీక్షల్లో సబ్జెక్టులవారీగా ప్రిపరేషన్ చేయాలని కోరారు. ఉదయం కొంత కష్టమైన సబ్జెక్టు, మధ్యాహ్నం కొంత ఈజీ సబ్జెక్టును, రాత్రి రివిజన్ , మధ్యస్థంగా ఉండే సబ్జెక్టులను చదువుకునేలా ప్లాన్ వేసుకోవాలని, అంతేకాకుండా ఒకటి కంటే ఎక్కువ పరీక్షలకు ప్రిపేరవుతుంటే ఆయా పరీక్షల్లో ఉండే కామన్ సబ్జెక్టులు,సిలబస్‌కు అనుగుణంగా ప్రిపరేషన్ స్ట్రాటజీని రూపొందించుకోవాలని తెలిపారు.అనంతరం ఫ్లిక్ నైన్ ఫిలింస్ వారు అందించిన వాటర్ కూలర్ ను ఆలయ చైర్మన్ నంబూరి వెంకన్న బాబు రాజు ప్రారంభించారు.ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రబీలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు

# సమాయత్తం కావాలి

- ఏప్రిల్ 1 నుంచి ధాన్యం కొనుగోలు చేసే విదంగా చర్యలు చేపట్టాలి
- కలెక్టరు డా. కె. మాధవీలత



**రాజమహేంద్రవరం మార్చి 10, ప్రభాత వార్త బ్యూరో :** రబీ సీజన్లో రైతులు సాగు చేసే పంటను 329 అర్బికె ల్లోని 239 కొనుగోలు కేంద్రాల ద్వారా 4.56 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కై సమన్వయ శాఖలకు దిశా నిర్దేశం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత పేర్కొన్నారు.శుక్రవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టరు మాధవీలత రబీ సీజన్ ధాన్యం కొనుగోళ్ల పై మార్కెటింగ్, పౌర సరఫరాలలు, వ్యవసాయ, ట్రాన్స్ పోర్టు, మార్కెటింగ్, కోపరేటివ్ అధికారులు, మిల్లర్సుతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2022-23 రబీ సీజన్ లో 4,55,845 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని ఈ మేరకు జిల్లాలో 329 ఆర్బీకేల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేపట్టాన్నారు. మార్చి 20 వ తేదీన షెడ్యూలు, ఏప్రిల్ 1వ తేదీ నుంచే కొనుగోలు చేసేందుకు అధికారులు కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలన్నారు. ఇందుకు సంబందించి టెక్నికల్ అసిస్టెంట్లు, వీఏవోలు ఇతర సిబ్బందిని ఆయా పిపిసీ సెంటర్లలో నియమించాలన్నారు. ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా ప్రక్కా ప్రణాళికతో గన్నిబ్యాగ్సు, హామాలీలు, ట్రాన్స్ పోర్టు వాహనాలు, ముందుగానే సిద్దం చేయాలన్నారు. గన్నీ బ్యాగ్స్ సమస్య తలెత్తకుండా వారం వారం ముందుగానే ఎన్ని అవసరమో నిర్ధారించి, ఏవరికి ఎన్ని సరఫరా చేసామన్న గోనే సంచుల వివరాలను యాప్ లో నమోదు చేయాలన్నారు. ఇందుకు గాను 80 లక్షల గోను సంచులు అవసరం ఉంటుందని అంచనా కు రావడం జరిగిందని తెలిపారు. ఏ అర్భికే కొనుగోలు కేంద్రం ఏ మిల్లుకు ట్యాగ్ (అనుసంధానం) చెయ్యడం జరిగిందో మిల్లుల వారీగా క్షేత్ర స్థాయి అధికారులకు తెలియ చెయ్యడం జరిగిందన్నారు. రాజమండ్రి డివిజన్ పరిధిలో రాజానగరం, అనపర్తి, రంగంపేట, బిక్కవోలు, కొవ్వూరు డివిజన్ పరిధిలో కొవ్వూరు, చాగల్లు మండలాల్లో వరి కోతలు ముందగానే ప్రారంభమవుతాయన్నారు. ధాన్యం తేమ శాతాన్ని నిర్ధారించే ప్రక్రియలో జిల్లాలోని 19 తాహశీల్ధారు కార్యాలయాల్లో మాయిచ్యూర్ మిషన్ అందుబాటులో ఉంచాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి, ఎస్. మాధవ రావు, డి ఎస్ వో పి. ప్రసాద్ రావు డియం సివిల్ సప్లై ఏ.కుమార్, ఆర్డీవో కే.ఎస్.యం.వి. కృష్ణారావు, మార్కెటింగ్ అధికారి యం. సునీల్ వినయ్, ఎఫ్ సీఐ. డివిజన్ల మేనేజరు కె.ఎస్.ఎన్.మూర్తి, రైస్ మిల్లర్సు అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ. దొరయ్య, వైస్ ప్రెసిడెంట్ కె.వి.వి.ఎస్. శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ సమస్యలపై కేబినెట్‌లో చర్చిస్తా

వారి అనుభవాలు సమాజానికి అత్యవసరమైన న్యాయమైన డిమాండ్లు తమ ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఎంఎల్ఏ పొన్నాడ తెలిపారు. అలాగే జిల్లా కలెక్టర్ బిజీగా వుండడంతో ఏవోని కలసి డిమాండ్లతో కూడిన రిప్రజెంటేషన్ అందజేశారు.ఈ కార్యక్రమంలో అసోషియేట్ అధ్యక్షులు యం సాయి వరప్రసాద్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి కేకెవి నాయుడు, ట్రెజరర్ శ్రీ జె యస్ శర్మ , రంకిరెడ్డి కాశీ విశ్వనాథ్,ఎ.రామకృష్ణ ,కె రామకృష్ణ , మహబూబ్ షహీరా , మంత్రిప్రగడ అప్పారావు, మంగిపూడి శ్రీరామ చంద్రమూర్తి,శ్యామ్ కుమార్ , కె సుబ్రహమణ్యం, జి డి నరోత్తమ రాజు , యన్ జనార్ధన రావు ప్రభుతులు పాల్గొన్నారు.

# వాలంటీర్లు గృహసారథులే ప్రభుత్వ రదశారథులు

## ఎమ్మెల్యే జక్కంపూడి

ప్రజలకు అందించిన ఘనత వాలంటీర్లదని అన్నారు. ఇప్పటివరకూ అందించిన సంక్షేమం ఫలాలు అందించిన తీరు రాబోయే రోజుల్లో ప్రజలకు వివరించాల్సిన భాద్యత ఇటీవల ఎంపిక చేసిన గృహ సారధులదని అన్నారు. గృహసారధులు తమ వద్ద ఉన్న కిట్ లో ప్రభుత్వంపై ప్రజల అభిప్రాయం ఆయా కుటుంబాలకు చేకూరిన ఫలాలు ప్రజలకు తెలియజెప్పడం గృహసారధుల భాద్యత అన్నారు. నియోజకవర్గంలో ప్రధాన పనులు అనగా ప్రధాన రహదారి, రైతుల సమస్యలు, బ్రిడ్జి పనులు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వంటి శాశ్వత ప్రాతిపదికన పరిష్కరి స్తోన్నమని అందువల్ల రహదారి పనులు జూలై నాటికి ఒకపక్కనైనా ప్రజలకు అందుబాటులో తీసుకొస్తామని అన్నారు. నియోజకవర్గంలో బ్లేడ్ బ్యాచ్ అనే అంశాన్ని ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయని ఎక్కడ ఎవరు ఏ విధమైన అసాంఘిక కార్యకలాపాలు కు పాల్పడిన సహించేది లేదన్నారు. పార్టీ కార్యకర్తలు నాయకులు వాలంటీర్లు గృహ సారధులు అందరూ రాబోయే ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు ఇప్పటివరకు అందించిన సంక్షేమం అభివృద్ధి రాబోయే రోజుల్లో కొనసాగాలన్న జగనన్న ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలని అందుకోసం అందరూ పూర్తి సమన్వయంతో పని చేద్దామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జోత్స్న జెడ్పిటిసి భర్త చల్లమల్ల సుజిరాజు నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ గద్దె వెంకటకృష్ణ చౌదరి మండల వైసీపీ కన్వీనర్ గంట శ్రీనివాసరావు కో కన్వీనర్ హరిబాబు వైకాపా నాయకులు వాలంటీర్లు గృహసారథులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నిరసన

**ముమ్మిడివరం మార్చి 10 ప్రభాతవార్త :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్బిఐ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు రాష్ట్రంలో గత మూడున్నర ఏళ్లుగా చీకటి పాలన సాగుతుందన్నారు న్యాయవ్యవస్థ పట్ల గౌరవం లేకుండా రాజ్యాంగం పట్ల విశ్వాసం లేకుండా వ్యవహరిస్తున్నారన్నారు ఎస్సీ ఎస్టీ మైనార్టీలను కేవలం ఓటు బ్యాంక్ గానే చూస్తున్నారన్నారు ప్రత్యేక హోదాను కేంద్రం నుండి సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం దేశాన్ని పూర్తిగా ప్రైవేటీకరణ చేసి దేశ సంపదలను ఒక్కరు ఇద్దరికీ దారా దత్తం చేస్తున్నారన్నారు దీనికి ముందు సావిత్రిబాయి పూలే వర్ధంతిని ముమ్మిడివరం జై బుద్ధ పార్క్ లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వడ్డీ నాగేశ్వరరావు పెనుమత్స జగప్ప రాజు ముసిని రామకృష్ణారావు డాక్టర్ దేవరపల్లి రాజేంద్రప్రసాద్ డబ్ల్యు జె బాబు కడలి సత్యనారాయణ గుబ్బలరవితో పాటు పలువురు పాల్గొన్నారు





ఆర్.ఓ.పి నెం 2350/2014-52.
తేదీ: 10-03-2023.

పురపాలక సంఘ కార్యాలయం,
రామచంద్రపురం,

**సీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలము నోటీసు**

రామచంద్రపురం పురపాలక సంఘ పరిధిలో కొబ్బరి, మామిడి, పనస, చింత, ఉసిరి మొత్తము 190 చెట్లు ఫలసాయం. అనుభవించే హక్కు 3 సంవత్సరముల కాలమునకు మరియు 32 నెంబర్లు మున్సిపల్ షాపులు 3 సం॥ముల కాలమునకు నెలసరి అద్దె పద్ధతిపై, రోజు వారి మార్కెట్ మరియు జంతు వధశాల సం. వ కొలమునకు ఆశీలు వసూలు చేసుకొను హక్కు నాకు ది 17-03-2023 తేదీ: ఉదయం 11.00 లకు బహిరంగ వేలం మరియు సీల్డ్ టెండర్ కమ్ ఆక్షన్ నిర్వహించబడును. కావున, వేలములో పాల్గొనే వ్యక్తులు ఇతర సమాచారం ఆఫీసు పని వేళలలో మున్సిపల్ రెవెన్యూ సెక్షన్ నందు తెలుసుకొనవచ్చును.

**కమీషనరు**
రామచంద్రపురం పురపాలక సంఘం,

ఆర్.ఒ.సి. నెం. 321/98/ఎ1

నగరపాలక సంస్థ, కాకినాడ
తేది. 7-03-2023

**వేలం నోటీసు**

కాకినాడ నగరపాలక సంస్థకు చెందిన అరట్లకట్ల సమ్మర్ స్టోరేజి ట్యాంకు నాలుగు గట్ల పై పచ్చగడ్డి కోసుకొని చెట్ల ఫలసాయం అనుభవించు హక్కునకు సామర్లకోట వద్ద గల సాంబమూర్తి రిజర్వాయర్ ఆవరణలో పచ్చగడ్డి కోసుకొనే హక్కునకు 3 సంవత్సరములు కాలపరిమితి అనగా ది.01-04-2023 నుండి ది.31-03-2026 వరకు లీజునకు ఇచ్చుటకు గాను కమీషనరు వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే కానీ ఈ క్రింది తేదీలలో ఈ క్రింది ప్రదేశములలో బహిరంగ వేలము నిర్వహించబడును.

| వ.నెం. | వేలం అంశము | వేలం తేదీసమయం | వేలం నిర్వహించు ప్రదేశము |
|---|---|---|---|
| 1. | అంటుకట్ల సమ్మర్ స్టోరేజి ట్యాంకు నాలుగు గట్ల పై పచ్చగడ్డి కోసుకొని చెట్ల ఫలసాయం అనుభవించు హక్కునకు | ది. 17-03-2023 శుక్రవారం గం॥11.00లకు | కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయము నందు |
| 2. | సామర్లకోట వద్ద గల సాంబమూర్తి రిజర్వాయర్ ఆవరణలో పచ్చగడ్డి కోసుకొనే హక్కునకు | ది.17-03-2023 శుక్రవారం గం॥11.00 లకు | కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయము నందు |

షరతులు:
1). అరట్లకట్ల సమ్మర్ స్టోరేజి ట్యాంకు నాలుగు గట్ల పై పచ్చగడ్డి కోసుకొనే హక్కునకు మరియు చెట్ల ఫలసాయం. అనుభవించు హక్కునకు పాటలో పాల్గొనదలచిన వారు రూ.20,000/- లు డి.డి.రూపంలో ప్రథమ ధరావత్తుగా చెల్లించి రూ.50,000/- లు బ్యాంకు గ్యారంటీ లేదా సంబంధిత ప్రభుత్వ అధికారి వారిచే ప్రోపర్టీ సాల్వెన్సీ సమర్పించవలెను.
2). నగరపాలక సంస్థకు చెందిన సాంబమూర్తి రిజర్వాయర్ ఆవరణలో పచ్చగడ్డి కోసుకొనే హక్కునకు పాటలో పాల్గొనదలచిన వారు రూ.10,000/-లు డిడి రూపంలో ప్రథమ ధరావత్తుగా చెల్లించి పాటలో పాల్గొనవలెను.
3). పాట పూర్తి అయిన తదుపరి ఏ సంవత్సరమునకు ఆ సంవత్సరము ముందుగా లీజు సొమ్ము చెల్లించి తదుపరి మాత్రమే ఫలసాయము మరియు గడ్డి కోసుకొనుటకు అనుమతించబడును.
4). మిగిలిన వివరములు కార్యాలయ పనిదినములలో రెవెన్యూ విభాగము నందు తెలుసుకొన వచ్చును.

**కమీషనరు** (FAC)
నగరపాలక సంస్థ, కాకినాడ



## వైద్య సేవలు పొందుతూ ఉపాధ్యాయుడు మృతి

**రాజవొమ్మంగి, మార్చి 10, ప్రభాతవార్త :** అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం డివిజన్, రాజవొమ్మంగి గ్రామంలో అంబేద్కర్ నగర్ జి.పి.యస్ పాఠశాల లో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు వజ్రపు చిన్నబ్బాయి అనారోగ్యంతో కాకినాడ ప్రభు త్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతూ 9 తేదీన రాత్రి చనిపోయారు. అంత్యక్రియలు రాజవొమ్మంగిలో జరిగాయి భార్య ఇద్దరు పిల్లలు సంతానం ఉన్నారు. ఉపాధ్యాయుని కుటుంబాన్ని యుటిఎఫ్ నేతలు పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి పైడిమల్లు,పొట్ట బోయిన రమణ, మిరియాల రమేష్ బాబు, ఉదయ్, సోర్లం రాజబాబు, మఠం శేఖర్, య స్. టి.యు నేత బోడారపు కృష్ణ సంతాపం తెలిపారు.



## అమలాపురం టౌన్ సీఐగా శేఖర్ రెడ్డి ?

**అమలాపురం టౌన్, మార్చి 10 ప్రభాతవార్త :** అమలాపురం పట్టణ సీఐ గా ద్వారంపూడి దుర్గా శేఖర్ రెడ్డి ని నియమించినట్లు సమాచారం.. ఆయన గతంలో అయినవిల్లి మండలం సబ్ ఇనస్పెక్టర్ గాను మరియు రాజోలు సిఐ గాను పనిచేశారు. ప్రస్తుతం ఆయన అమలాపురం ఎస్ బి సీఐ గా పని చేస్తున్నారు. ఇప్పటి వరకు పట్టణ సీఐ గా పనిచేస్తున్న కొండలరావు ఏ సి బి కి బదలి అవుతున్నా దృష్ట్యా , ఈ మేరకు ఉన్నతాధికారుల ఆదేశాలు ఉత్తర్వులు జారీ కానున్నాయని సమాచారం.

## అగ్నిప్రమాద భాదితులకు పూర్వ విద్యార్థుల సహాయం

### కామరాజుపేట హైస్కూల్ ఓల్డ్ స్టూడెంట్స్ సహాయం



**గోకవరం, మర్చి 10 ప్రభాత వార్త :** గోపవరం మండలం. కామరాజుపేట గ్రామంలో అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన భాదితులకు పూర్వ విద్యార్థులు సహాయం అందించారు.. గోకవరం మండలం కామరాజుపేట గ్రామంలో దుర్గా కాలనీలో వారం రోజుల క్రితం అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో సర్వం కోల్పోయారు. ఇందులో ఇంటిలోని వస్తువులను అన్నిటిని కోల్పోయిన చీపురుపల్లి దేవి కుటుంబానికి కామరాజుపేట జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, 1998-99 చెందిన కొంతమంది పూర్వ విద్యార్థులు తమ వంతుగా వంట సామాగ్రి, వంట సరుకులు, 13వేల రూపాయలు క్యాష్ అందజేశారు ..ఎక్కడెక్కడో ఉన్న విద్యార్థులు అందరూ కలిసి ఈ మొత్తాన్ని కనెక్ట్ చేసి ఈరోజు బాధితురాలు చీపురుపల్లి దేవికి అందజేశారు.. ఈ కార్యక్రమంలో కడియాల సతీష్, దిండి నరేష్, కరణం సూరిబాబు పాల్గొన్నారు.

## గాదరాడ పోలేరమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే రాజాసతీమణిరాజశ్రీ

**కోరుకొండ మార్చి 10 (ప్రభాతవార్త) :** కోరుకొండ మండలం గాదరాడ గ్రామంలో శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లిని రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు జగ్గంపూడి రాజా సతీమణి రాజశ్రీ, ఆయన సోదరి సింధు,లు పోలేరమ్మను దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేయించుకుని, మొక్కులు తీర్చారు. ఈ జాతర మహోత్సవాలు ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా జరిగే విధంగా ఆలయ కమిటీ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అరిబోలు చిన్నబాబు, పాలం నాగ విష్ణు, తోరాటి శ్రీను, చీరల శివ సుబ్రహ్మణ్యం, మామిడి సత్తిబాబు, కందికట్ల జైకర్, కందికట్ల రాజశేఖర్, వడ్డాది వరలక్ష్మి, చీరల పోలీసు, తదితర నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# వేసవిలో త్రాగునీటి ఎద్దడి రాకూడదు

**• కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులకు కలెక్టర్ ఆదేశం**



**అమలాపురం కలెక్టరేట్, మార్చి10, ప్రభాతవార్త :** జిల్లాలో త్రాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా వేసవి కార్యాచరణ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు పరచాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థానిక కలెక్టరేట్ నుండి శుక్రవారం ఆయన వివిధ మండలాలకు చెందిన ఎంపీడీవోలు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, పంచాయతీ అధికారులుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వేసవి సీజన్ త్రాగునీటి కార్యాచరణ ప్రణాళిక అమలు విధి విధానాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రాగునీటి ఎద్దడిని అధిగమించేందుకు ఎంపీ డీవోలు పంచాయితీ, ఆర్డబ్ల్యూ ఎస్ సిబ్బంది పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికలను రచించి అమలు పరచాలని ఆయన స్పష్టం చేశారు. గ్రామాల్లో మంచినీటి పథకాలకు సంబంధించి రిపేర్లు పైప్ లైన్ లో స్థితిగతులు వేసవి స్టోరేజ్ ట్యాంకులు నింపడం, వేసవిలో ఉష్ణోగ్రతలు పెరిగి పవర్ కట్ సమయంలో జనరేటర్లు ఏర్పాటు వంటి ప్రత్యామ్నాయ కార్యక్రమాలపై గత ఏడాది ఏ ఏ గ్రామాలకు ట్యాంకుల ద్వారా త్రాగునీరు సరఫరా చేసింది ఆయన ఈ సందర్భంగా ఆరా తీసి గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా గతంలో కాంట్రాక్టర్ల కు జనరేటర్లు ఏర్పాటుకు సంబంధించి ఉన్న బకాయిలను ఏ మేరకు విడుదల చేశారు, పెండింగ్ బకాయిలు ఉన్నాయని ఆయన ఆరా తీసి బకాయిలు ఉన్నట్లయితే వాటి చెల్లింపులకు నిధులు తమను కోరాలని సూచించారు. గ్రామాల్లో రక్షిత మంచినీటి పథకాలలో నీటి నిల్వలు లేనప్పుడు ఇబ్బందులు ఏర్పడుతుంటాయని అటువంటి సమయంలో ప్రత్యామ్నాయ మార్గాలైన బోర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయాలని కలెక్టర్ శుక్లా సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిపిఓ, డ్వామా పిడి ఎస్ మధుసూదన్, ఆర్డబ్ల్యూ ఎస్ ఇంజనీర్లు పద్మనాభం, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ దినోత్సవ సభను జయప్రదం చేయండి

**జగ్గంపేట మార్చి 10 ప్రభాతవార్త ఈనెల 14న :** మచిలీపట్నంలో జరగబోయే జనసేనపార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవం సభ విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి బుదిరెడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మచిలీపట్నంలో జరగబోయే పదవ ఆవిర్భావ దినోత్సవమం చాలా ప్రత్యేకమైనదని పవన్ కళ్యాణ్ ముఖ్య అథిదిగా పాల్గొని విలువైన సందేశం ఇస్తారని రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జనసేన పార్టీని ప్రజల్లోకి ఏవిధంగా ముందుకు తీసుకొని వెళ్ళలో దిశానిర్దేశం చేస్తారని అన్నారు. ఈ సభ కోసం రాష్ట్రంలోని జనసేన నాయకులు, జనసైనికులు, యువత, వీరమహిళలు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారన్నారు. ఆయన ఇచ్చే సూచనలు మన మందరం గ్రామ గ్రామాన ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని ప్రతి గ్రామం నుండి మన జనసేన సైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలి అన్నారు. మన నియోజకవర్గం నుండి మూడు గంటలు వ్యవదిలో మచిలీపట్నం చేరుకోగలమని కావున వేలాది సంఖ్యలో మన నియోజకవర్గం నుండి ఈ



కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి కూడా పెద్ద ఎత్తున జనసేన నాయకులు, వీరమహిళలు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొనలని బుదిరెడ్డి శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండల అధ్యక్షుడు ఉలిసి అయిరాజు, జగ్గంపేట జనసేన పార్టీ నాయకులు పాలిశెట్టి సతీష్, బీడీలు రాజబాబు, గ్రంధి సుబ్రహ్మణ్యం, ఏనుగుపల్లి శ్రీనివాసు, ఈపి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# వీడిన మర్డర్ మిస్టరీ

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గం**

**రాయవరం, రూరల్, మార్చి10, (ప్రభాతవార్త) :** రాయవరం శివారు ఫిబ్రవరి 24వ తేదీ ఉదయాన్నే గడ్డివాములో తగలబెట్టిన మహిళ మృతదేహానికి సంబంధించి నిందితులను అదుపులోనికి తీసుకుని శుక్రవారం రామచంద్రపురం డిఎస్పి బాలచంద్రారెడ్డి మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘటన జరిగిన నాటినుండి రాయవరం పోలీసులు మూడు బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం జల్లెడ పట్టారని, ముఖ్యంగా ఈ కేసు విషయంలో గ్రామ మహిళా పోలీసుల పాత్ర కీలకమైందని సంఘటనా స్థలంలో దొరికిన చెప్పులు, సర్వీసులు వైర్ల ఆధారంగా దర్యాప్తు కొనసాగిస్తూ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా కనిపించకుండా పోయారా అన్న కోణంలో దర్యాప్తు చేశారని ఆయన అన్నారు. అనంతరం మాచవరం గ్రామానికి చెందిన ద్వారంపూడి గంగరాజు కుమార్తె కొవ్వూరి సత్యవేణి ఫిబ్రవరి 23వ తారీకు ఇంటికి రాలేదన్న విషయం వారి దృష్టికి రావడంతో ఆరా తీయగా అదే గ్రామానికి చెందిన నల్లమిల్లి ఉమామహేశ్వర రెడ్డి, అతని తమ్ముడు వెంకట సత్యనారాయణ రెడ్డిలు సంఘటన జరిగిన రోజు నుండి కనిపించకపోవడం, గత రెండు సంవత్సరాలుగా క్రితం వితంతువైన సత్యవేణిని వారి ఇరువురు వేధిస్తున్న సందర్భంలో గ్రామ పెద్దలు పిలిచి మందలించారన్న విషయాన్ని తెలుసుకున్నారు. పరారీలో ఉన్న వీరు ఇరువురిని గురువారం మధ్యాహ్నం చెల్లూరు గ్రామం శివారు



కళ్యాణమండపం దగ్గరలో గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లుగా పోలీసులు తెలియజేశారు అనంతరం వారిని విచారించగా తమను గ్రామ పెద్దలు మందలించడంతో సత్యవాణి పై కోపం పెంచుకున్నామని ఫిబ్రవరి 23వ తారీకు అర్ధరాత్రి సత్యవేణిని మానభంగం చేసి, గొంతు నులిమి చంపేశామని అనంతరం ఆమె మెడలో ఉన్న బంగారు వస్తువులు తీసుకుని ఎవరూ లేని సమయం చూసి గడ్డిమేట్లో శవాన్ని కాల్చివేసినట్లుగా ఉమామహేశ్వరరెడ్డి, సత్యనారాయణరెడ్డి లు అంగీకరించారన్నారు. ఈ సమావేశంలో డిఎస్పి బాలచంద్రారెడ్డిసిహెచ్ ఏసు కుమార్, సత్యనారాయణ, సీఐ శివ గణేష్, ఎస్సై ఎస్విఎస్ఎన్ సురేష్, మహిళా పోలీసులు

## కార్పోరేట్ శక్తుల చేతిల్లోకి దేశ సంపద

**అంబాజీపేట, మార్చి 10, ప్రభాతవార్త :** కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి దేశ సంపదను పెట్టి దేశాన్ని ఆర్థికంగా బలహీనపరిచేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఎద్దేవా చేశారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు పి.గన్నవరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ) కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నియోజవర్గ ఇన్చార్జి ములపర్తి మోహన్రావు, పీసీసీ సభ్యులు మాచవరపు శివన్నారాయణలు మాట్లాడుతూ ప్రజా ధనాన్ని, దేశ సంపదను అదానికి దోచుపెడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలను




ప్రధాని మోదీ మోసం చేస్తున్నారన్నారు. ఎస్బీఐ, ఎల్ ఐ సీ ఆస్తులను దారాదత్తం చేయడం దారుణమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆదుర్తి నారాయణమూర్తి, కొల్లి సరోజిని,అప్పన రామకృష్ణ, యడ్ల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



## నాఫెడ్ కేంద్రాలను ప్రారంభించి కొబ్బరి రైతులను ఆదుకోండి

**మామిడికుదురు.మార్చి10 ప్రభాతవార్త :** నాఫెడ్ కేంద్రాలను ప్రారంభించి కొబ్బరి రైతులను ఆదుకోవాలని మామిడికుదురు మండల బిజెపి కిసాన్ మోర్చా నాయకులు శుక్రవారం రాజ్యసభ సభ్యులు జి.వి.ఎల్. నరసింహారావు ను విశాఖపట్నం లో కలసి వినతి పత్రం అందించారు. స్థానిక భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా నాయకులు, కోనసీమ కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ యాజమాన్యంతో కలసి కొబ్బరి రైతులు,కొబ్బరి ఆదారిత పరిశ్రమపై ఆదారపడిన నిర్వాహకుల సమస్యలపై ఆయనకు సవివరంగా విన్నవించి, రాతపూర్వక పత్రాన్ని ఇచ్చామని నాయకులు తెలిపారు. అందుకు అనుగుణంగా ఆయన సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారన్నారు.నాఫెడ్ కేంద్రాలు తెరిపించి 1000 కొబ్బరికాయలు రూ.15000లు ధర, కొబ్బరి క్వింటా రూ.15000 నుండి రూ 20000 లు రైతులకు వచ్చే విదంగా చూడాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్,ఎఫ్.పి.ఓ. చైర్మన్ వేగి వెంకటేశ్వరరావు, బిజెపి రాష్ట్ర కోకోనట్ కన్వినర్ గనిశెట్టి అరవింద్, జిల్లా కిసాన్ మోర్చా ఐటీ సెల్ కన్వినర్ కటికిరెడ్డి తమ్మయ్యనాయుడు, యెనమదల వెంకట రమణ ఎమ్మెల్సీ ని కోరారు.

## రాష్ట్ర సీనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీల పోస్టర్ ఆవిష్కరించిన ఎంఎల్సీ కుడుపూడి



**అమలాపురం,మార్చి10,ప్రభాతవార్త :** రాష్ట్ర సీనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీల పోస్టర్ను ఎంఎల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు అమలాపురం లో ఆవిష్కరించారు.ఈనెల 11మరియు 12 తేదీల్లో స్థానిక జిల్లా పరిషత్తు బాయ్స్ హై స్కూల్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ మరియు హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ స్పోర్ట్స్ క్లబ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలోజరగనున్నాయి.ఈ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చెల్లుబోయిన శ్రీనివాసరావు నేతృత్వంలో రాష్ట్ర స్థాయి సీనియర్ మెన్ అండ్ ఉమెన్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్షిప్ - 2023 పోటీలను నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ చైర్మన్, ఎంఎల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు ప్రకటించి ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు మట్టపర్తి నాగేంద్ర ముంగరి ప్రసాదు, గంగుమళ్ల దొరబాబు, మట్టపర్తి సముద్రం, చిక్కం రాజబాబు, వాసంశెట్టి నరేష్, పవర్ లిఫ్టర్ మట్టపర్తి నాగేంద్ర, శోభన బాబు, జిమ్ కోచ్ కంకిపాటి వెంకటేశ్వరరావు క్రీడాకారులు పాల్గొన్నారు.

## పంట నమోదులో అభ్యంతరాలుంటే తెలపాలి

### ఏడిఏ రామమోహన్రావు

**అంబాజీపేట, మార్చి 10, ప్రభాతవార్త :** పంట నమోదుకు సంబంధించి సామాజిక తనిఖీ నివేదికను ఆయా గ్రామాల ఆర్బీకేల వద్ద ప్రదర్శిస్తామని, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని పి.గన్నవరం ఏడీఏ ఎస్.జె.వి.రామమోహనరావు అన్నారు. అంబాజీపేట మండల వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ అధ్యక్షతన సలహా మండలి సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ వంటలపై డ్రోన్లతో మందుల పిచికారి ఎంతో మేలు జరుగుతుందన్నారు. డ్రోన్లను 40 శాతం రాయితీపై ప్రభుత్వం అందిస్తుందన్నారు. రైతులు గ్రూపులుగా ఏర్పడి డ్రోన్లను రాయితీపై పొందవచ్చన్నారు. మండలంలోని శివారు ప్రాంత భూములకు సాగు నీరు అందక వరిచేలు ఎండిపోతున్నాయని, సక్రమంగా సాగునీరు అందేలా అధికారులకు కృషి చేయాలని రైతులు కోరారు.ఈ సమావేశంలో మండల వ్యవసాయాధికారి సీహెచ్.డి.విజయ్ కుమార్, ఏఈఓ డి.దుర్గారావు,రైతులు మట్టపర్తి బాలాజీ, దేవరపల్లి చినబాలయోగి తదితరులు పాల్గొన్నారు.





## వార్డు పోలింగ్ స్టేషన్ ముసాయిదా పబ్లికేషన్

**ముమ్మిడివరం మార్చి 10 ప్రభాతవార్త :** ముమ్మిడివరం నగర పంచాయతీ 12 వ వార్డు పోలీస్ స్టేషన్ ముసాయిదా తుది జాబితా శుక్రవారం విడుదల చేశారు ముమ్మిడివరం నగర పంచాయతీ 12వ వార్డు కౌన్సిలర్ భీమవరం విజయ్ కుమార్ మృతి చెందడంతో ఆ వార్డు ఎన్నిక అనివార్యమైంది జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదేశాల మేరకు ఆ వార్డు పోలింగ్ స్టేషన్ పబ్లికేషన్ శుక్రవారం ప్రకటించారు 12వ వార్డులో జంగా వారి పేట మల్లాయపాలెం సోమలమ్మ చెరువుగట్టు ప్రాంతాలకు చెందిన 971 మంది ఓటర్లు ఉన్నారు వీరు ఓటు హక్కును వినియోగించుకునేందుకు మల్లయ్య పాలెం ఎంపీపీ పాఠశాల లో పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశారు దీనిపై ఏ విధమైన ఫిర్యాదులు రాకపోవడంతో ఫైనల్ ముసాయిదా పబ్లికేషన్ ప్రకటించారు దీని కాపీలను జిల్లా కలెక్టర్ ఆర్డిఓ ముమ్మిడివరం తాసిల్దార్ నగర పంచాయతీ మండల పరిషత్ సబ్ పోస్ట్ ఆఫీస్ సబ్ రిజిస్టర్ కార్యాలయాలతో పాటు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు రాజకీయ పార్టీల కార్యాలయాలు వద్ద అందుబాటులో ఉంచినట్లు నగర పంచాయతీ కమిషనర్ జి లోవరాజు తెలిపారు.



## ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాలు

**అమలాపురం రూరల్, మార్చి10, (ప్రభాతవార్త):** ప్రభుత్వ పాఠశాలలు, భవిత సెంటర్లలో చదువుతున్న ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శిబిరాలను నిర్వహించిందని సమగ్ర శిక్ష జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎం కమల కుమారి అన్నారు. సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో అమలాపురం జిల్లా ప్రజా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ఉపకరణాల ఎంపిక శిబిరానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, భవిత సెంటర్లలో చదువుతున్న ప్రత్యేక అవసరాల గల పిల్లలకు ఉపకరణాలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని వివరించారు. వీరి కోసం ప్రత్యేక శిబిరాలు సైతం ఏర్పాటు చేసి పిల్లలకి అవసరమయ్యే ఉపకారణాలను డాక్టర్ల సమక్షంలో గుర్తించడం జరిగిందన్నారు. మొత్తం 220 మంది ప్రత్యేక అవసరాల గల పిల్లలు ఈ శిబిరానికి హాజరయ్యారన్నారు. అంతేకాకుండా 54 మంది పిల్లలకు బస్ పాస్ సౌకర్యం కూడా కల్పించామని విద్యాశాఖ అధికారిణి కమల కుమారి చెప్పారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి గుబ్బల సూర్య ప్రకాశరావు, ఎంఏకే భీమారావు, ఐ ఇ కోఆర్డినేటర్ వీర వెంకట సత్యనారాయణ, బొరుసు వివి సుబ్రహ్మణ్యం, దొండపర్తి రమేష్ బాబు, పిల్లి రాంబాబు,హెచ్ ఎం లు అడబాల మహాలక్ష్మి , రాజరాజేశ్వరి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రెహమాన్, సీఆర్పీలు ఎం శ్రీనుబాబు, త్రినాధరావు, నాగమల్లేశ్వరరావు, నాగన్న, అనూష, గోపాల్ ,కుమారి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన సదస్సు

**కాకినాడ సిటీ, మార్చి 10,(ప్రభాతవార్త) :** స్థానిక ఆర్టీసీ డిపో నందు ఆర్టీసీ డ్రైవర్లకు రహదారి భద్రత మరియు రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ యం. రవీంద్రనాథ్ బాబు ఆదేశాలపై కాకినాడ ట్రాఫిక్ డిఎస్పీ యం. వెంకటేశ్వ రరావు , ట్రాఫిక్ 2 స్టేషన్ ఇన్స్పెక్టర్ డి. యస్. చైతన్య కృష్ణ ల నేతృత్వంలో ట్రాఫిక్ ఎస్ఐ యం. ఏసుబాబు ఇతర ట్రాఫిక్ అధికారులు ,సిబ్బందితో కూడిన బృందం స్థానిక ఆర్టీసీ డిపో నందు సంస్థ డ్రైవర్లకు అవగాహన సదస్సును నిర్వహించినారు. ఈ అవగాహన శిబిరంలో కాకినాడ జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, ఆర్టీసీ బస్సుల సంబంధిత రోడ్డు ప్రమాదాలు, ఫుట్ బోర్డు ప్రయాణ ప్రమాదాలు గూర్చి హైవేలో బస్సులు నిలుపుదల వలన జరిగే ప్రమాదాలు, అతివేగంగా డ్రైవింగ్ చెయ్యడం వలన జరిగే ప్రమాదాలు , ట్రాఫిక్ సిగ్నల్స్ , ట్రాఫిక్ రూల్స్ పై డ్రైవర్లకు అవగాహన కల్పించినారు. ఈ అవగాహన సదస్సు లో ఆర్టీసీ కాకినాడ డిపో మేనేజర్, ట్రాఫిక్ సూపరవైజర్లు మరియు మెకానిక్ సిబ్బంది పాల్గొన్నారు.




# శ్రీవాగ్దేవి స్కూల్ కి "బెస్ట్ స్కూల్" అవార్డ్



**అమలాపురం,మార్చి10,ప్రభాతవార్త :** ఇటీవల విడుదలైన కెఎస్ఓ,కెఏఓ కాంపిటేటివ్ ఎగ్జామ్ ఫలితాలలో శ్రీ వాగ్దేవి స్కూలు విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.

10వ తరగతి చెందిన జి. శ్రీ వెంకటేష్, 9వ తరగతికి చెందిన యస్. శశ్రుతి, కె.మహాశ్రీ లు జాతీయస్థాయిలో 5వర్యాంకు తో పాటు నగదు బహుమతిని, 9వ తరగతికి చెందిన పి. రేష్మిత 7వ ర్యాంకు, 8వతరగతికి చెందిన సిహెచ్.

శరణ్య 8వర్యాంకు, 7వ తరగతి చెందిన వై.వెంకటేష్ గౌడ్ 9వ ర్యాంకులతో పాటు నగదు బహుమతిని గెలుచు కున్నారు. వీటితో పాటు కెఎస్ఓ జాతీయ స్థాయిలో 20లోపు 5ర్యాంకులు,కెఏఓ జాతీయ స్థాయిలో 20లోపు 10 ర్యాంకులు శ్రీ వాగ్దేవి స్కూలు విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ డా శ్రీరామచంద్రమూర్తి, డైరెక్టర్ పి. భరత్, హెచ్ఎం పి. సుబ్రహ్మణ్యం అభినందించారు.

ఈ సందర్భంగా క్వెస్ట్ ఒలంపియాడ్ ఫౌండేషన్ వారు శ్రీవాగ్దేవి స్కూల్ ప్రిన్సిపాల్ సేవల్ని, అంకితభావాన్ని, విద్యార్థుల్ని చైతన్యపరచే విధానాన్ని గుర్తించి, జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించే విద్యార్థుల్ని రూపుదిద్దుతున్న నిపుణతకు, విద్యార్థుల మేధను పెంపొందిస్తూ, విద్యపట్ల సరైన అవగాహన కల్పిస్తూ, విద్యార్థుల్ని బహుముఖ ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే విద్యా విధానాల రూపకల్పనకు, వాటిని అమలుపరచే కార్యదక్షతకు అభినందిస్తూ క్వెస్ట్ ఒలంపియాడ్ డా శ్రీరామచంద్రమూర్తి ని బెస్ట్ ప్రిన్సిపల్ అవార్డుతో సత్కరించారు.

విజయవంతంగా ఉత్తమ ప్రదర్శనతో, అద్భుతమైన ఫలితాలతో దిగ్విజయంగా నిర్వహింపబడుతున్న శ్రీవాగ్దేవి స్కూలు పనితీరును అభినందిస్తూ, యాజమాన్యాన్ని ప్రశంశిస్తూ శ్రీవాగ్దేవి పాఠశాలకు "బెస్ట్ స్కూల్" అవార్డు ప్రధానం చేయడంపై పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది హర్షం వ్యక్తంచేసారు.

# జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవంను విజయవంతం చేయాలి

## ఉమ్మడి తూర్పు జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు

**అంబాజీపేట,మార్చి 10, ప్రభాతవార్త :** ఈనెల 14న కృష్ణాజిల్లా మచిలీపట్నంలో జరిగే జనసేన పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవ మహాసభను విజయవంతం చేయాలని ఉమ్మడి తూర్పు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక కొర్లపాటివారిపాలెంలోని కమ్యూనిటీ భవనంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొమ్మేటి సాయికృష్ణ అధ్యక్షతన మండల జన సైనికుల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జనసేన పార్టీ ఏ కార్యక్రమం తలపెట్టినా ప్రజల్లో స్ఫూర్తిదాయంగా ఉంటుందని, ప్రతి జన సైనికుడు పవిత్ర కార్యక్రమంగా భావించే పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేసి, చరిత్రలో నిలిచిపోయేలా ప్రతీ జన సైనికుడు కృషి చేయాలన్నారు. ప్రభుత్వంలో జరుగుతున్న అక్రమాలను అవినీతిని అడ్డుకోవడంలో జనసేన పార్టీ ముందుంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సుంకర పేరయ్యనాయుడు, కొర్లపాటి వెంకటేశ్వరరావు, అరిగెల సూరిబాబు, పితాని రామకృష్ణ, బండారు అబ్బులు,మైపాల తాతాజీ, మట్టపర్తి సోమేశ్వరావు, కొప్పినీడి సాయిసూర్య, ఎర్రంశెట్టి జగదీష్, తోట బాబి, మంచాల నోకేష్, బోనగిరి వెంకటేశ్వరరావు, రవణం విజయ్, బీర సూర్యా ప్రకాశరావు, కుసుమ శ్రీకాంత్, చిల్లి రాజు,ఎర్రశెట్టి నాగేంద్ర చింతపల్లి సీతారాం ప్రసాద్, దిగుమర్తి చిట్టిబాబు,తోట లక్ష్మీ నారాయణ,మట్టపర్తి రమేష్, కె సతీష్ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా దుర్గ మీనాక్షి ఆలయ వార్షికోత్సవం

## విశేషంగా పాల్గొన్న భక్తులు

**శంఖవరం మార్చి 10 ప్రభాతవార్త :**

కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా విరాజిల్లుతున్న శ్రీ దుర్గా మీనాక్షి అమ్మవారి ఆలయ 42వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు.సీతంపేట గ్రామం లో వేంచేసి ఉన్న శ్రీ దుర్గ మీనాక్షి అమ్మవారి ఆలయంలో ఆలయ పురోహితులు సతీష్ కుమార్ శర్మ అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు . వివిధ రకాల పుష్పాలతో అలంకరించిన తీరు తో అమ్మవారు దేదీప్యమానంగా భక్తులకు దర్శనం ఇచ్చారు .ఆలయ వ్యవస్థాపక చైర్మన్ తులసి గుర్రప్ప కుమారులు ఆనందరావు సత్యం చే అమ్మవారికి కుంకుమ పూజ అష్టోత్తర పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. గ్రామస్తులు తో పాటు పరిసర గ్రామాల నుండి మహిళలు భక్తులు విశేష సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకునే ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ 1981 పాల్గొనమాసం బహుళ విదియ నాడు కీర్తిశేషులు తులసి గుర్రప్ప దుర్గాలమ్మ చేతుల మీదుగా అమ్మవారిని ప్రతిష్టించారని ఆనాటి నుండి దినదిన అభివృద్ధి చెంది భక్తులు కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా పేరొందిందని అన్నారు సాయంత్రం గ్రామానికి చెందిన భజన బృందం భక్తి గీతాలను ఆలపించారు సీతంపేట కత్తిపూడి గ్రామానికి చెందిన సర్పంచులు కొల్లు వెంకట సత్యనారాయణ తోట నాగజ్యోతి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కింద వేంచేసిన కనకదుర్గ అమ్మవారి పూల అలంకారం విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో కోదండ రామం ఓరుగంటి సత్యనారాయణ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# సర్కార్ ఎక్స్ ప్రెస్ పుదుచ్చేరి వరకు పొడిగింపు

## పుదుచ్చేరి అసెంబ్లీలో కేంద్రానికి కృతజ్ఞతలు

**యానం మార్చి 10, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానం కాకినాడ నుంచి చెంగల్ పట్టు వరకు నడిచే సర్కార్ ఎక్స్ ప్రెస్ ను పుదుచ్చేరి వరకు పొడిగించేలా నిర్ణయం తీసుకున్నందుకు శుక్రవారం అసెంబ్లీలో స్పీకర్ ఆర్ సెల్వం, ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కేంద్రప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాల యానాం వాసుల కల నెరవేర్చినందుకు ఆ దిశగా తనతో పాటు విశేషకృషిచేసిన ఎల్జి తమిళసై సౌందరాజన్, స్పీకర్ సెల్వం, రాజ్యసభసభ్యుడు సెల్వగణపతి, బిజెపి జనరల్ సెక్రటరీ బిఎల్ సంతోష్ ల తో పాటు విధాన నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు యానాం ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. గత కొన్నేళ్లుగా ఢిల్లీ వెళ్లినప్పుడల్లా సర్కార్ పుదుచ్చేరివరకు పొడిగించాలని అనేక సార్లు స్పీకర్ సెల్వం. రాజ్యసభసభ్యుడు సెల్వగణపతి తో కలిసి రైల్వేమంత్రిత్వశాఖకు అనేక సార్లు వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. ఈ మేరకు సర్కార్ పొడిగింపుకు కృషిచేసిన అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



**స్పీకర్ సెల్వంకు ఎమ్మెల్యే అశోక్ సత్కారం:** సర్కార్ పొడిగింపులో కృషిచేసిన స్పీకర్ ఆర్ సెల్వం ను పుదుచ్చేరి అసెంబ్లీ లో ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఘనంగా సత్కరించారు. అనంతరం స్పీకర్ సెల్వం మాట్లాడుతూ సర్కార్ పొడిగింపుకు యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్అశోక్ పట్టువదలకుండా చేసిన విశేషకృషి ఫలితమే ఈ విజయమని ప్రశంసల వర్షం కురిపించారు.

**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# ఫొటోగ్రఫీలోనూ ముందంజ



**వేలాదిమందిని స్మైల్ ప్లీజ్ అంటూ తన కెమెరాలో బంధించి క్లిక్‌మనిపించే ఈమె జీవితంలో పెను విషాదాలే ఎక్కువ. కెమెరా గురించి చాలామందికి అవగాహనలేని కాలంలోనే ఈమె కెమెరా చేత పట్టి పిల్లలను చదివించారు. కష్టాలెన్నెదురైనా ధైర్యంగా నిలబడి, మూడు దశాబ్దాలుగా ఫొటో స్టూడియో నిర్వహిస్తున్న నవనీతం స్ఫూర్తి గూర్చి తెలుసుకుందాం..**

మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చారు నవనీతం. నర్సింగ్ చదివి సేవలందించాలని ఆమె కల. కుటుంబనేపథ్యంతో తన కల నెరవేరలేదు. రైల్వే పరీక్షల్లో ర్యాంకు సాధించినా సంప్రదాయమంటూ ఇంట్లోవాళ్లు బయటికి అడుగువేయనివ్వ లేదు. తమిళనాడులోని పెరంబూర్‌కు చెందిన నవనీతానికి పెళ్లై ఇద్దరు మగపిల్లలు, కూతురు పుట్టారు. భర్త సంపాదనకు తోడుగా నిలవాలని అనుకునేవారీమె. అంతలోనే అనారోగ్యంతో భర్త చనిపోయాడు. దాంతో ఆర్థిక ఇబ్బందులు మొదలయ్యాయి. ముగ్గురు పిల్లలు చదువు కళ్ల ముందు కనిపించేది. దాంతో సోదరుడివద్ద ఫొటోస్టూడియోలో శిక్షణ తీసుకోవడం ప్రారంభించారీమె. సందేహాలను పెద్ద కొడుకువద్ద అడిగి తెలుసుకునేవారు. ఫొటోలు తీయడం, డెవలప్ చేయడం నేర్చుకొని, పెరంబూరులో 1991లో రెయిన్‌బో స్టూడియో ప్రారంభించారు. అప్పటికి పెద్దోడు డిగ్రీ రెండో ఏడాది చదువుతూ, వివాహాది శుభకార్యాలను షూట్ చేసి వచ్చే వాడు. అయితే అనుకోని సంఘటన ఆమె జీవితంలో మరోసారి పెను విషాదాన్ని నింపింది. స్నేహితులతో కలిసి విహారయాత్రకు వెళ్లిన కొడుకు ఓ నదిలో ప్రమాదవశాత్తూ మునిగి ప్రాణాలు కోల్పోయాడు. భర్త చనిపోయిన కొన్నాళ్లకే పెద్ద కొడుకు మరణం ఆమెను కుంగదీసింది. కొడుకు సాయం లేకపోయేసరికి ఇంటి అద్దె కట్టడానికీ ఇబ్బందులు మొదలయ్యాయి. ఎలాగైనా కష్టాలను దాటి, మిగతా ఇద్దరినైనా చదివించాలనే లక్ష్యం ఆమెను తిరిగి స్టూడియో కొనసాగించేలా చేసింది.

**సాంకేతికత నేర్చుకొని....** టెక్నాలజీ కొత్త పోకడలనూ ఎప్పటికప్పుడూ అందిపుచ్చుకుంటున్నారు నవనీతం. 'నా చిన్నకొడుకు కొత్తగా వచ్చే టెక్నిక్స్‌ను నేర్పాడు. ఎప్పటికప్పుడు నన్ను నేను అప్‌డేట్ చేసుకొంటూ. గతంలో రోల్ కెమెరాలో ఫొటోలు తీసినప్పుడు మొదట కడిగి ఆ తర్వాత ప్రింట్ తీయాలి. ఇప్పుడు డిజిటల్ కెమెరాతో తీసే ఫొటో ప్రింట్ చేసేముందు ఎడిట్ చేయాలి. కొత్తగా పెళ్లైనవారు వస్తే కొత్త కొత్త ఐడియాలతో ఫొటోలు తీస్తుంటా. అవి వారికి చాలా నచ్చుతాయి. 32 ఏళ్లుగా ఫొటోగ్రాఫర్‌గా ఉంటూ చెన్నైలోనే ద ఓల్డెస్ట్ కెమెరా వుమెన్‌గా పేరు తెచ్చుకున్నా. నా వయసువారందరూ గుడి, గోపురం అంటూ పర్యటిస్తుంటారు. తెలిసినవారు కొందరు నన్ను దీంట్లోంచి బయటకు రావొచ్చు కదా అంటారు. ఈ స్టూడియో నాకు ఆలయంలాంటిది. ఉదయం 9.30కు తెరిస్తే రాత్రి 10 గంటల వరకు పని చేస్తుంటా. అత్యవసరానికి ఫొటో కావాలంటే రెయిన్‌బో స్టూడియో నిత్య తెరిచే ఉంటుందనే నమ్మకం విని యోగదారులకుంటుంది. అలా అందరూ ప్రశంసిస్తుంటే సంతోషం అనిపిస్తుంది. నావద్ద ఫొటోలు తీసుకున్నవారు పెళ్లైన తర్వాత, పిల్లలతో కలిసి మా స్టూడియోకు వస్తుంటారు. అలా దక్షిణ భారతదేశంలోని కేరళ, బెంగళూరు వంటి పలు ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చినప్పుడల్లా నావద్ద కొచ్చి ఫొటోలు తీయించు కుంటారు. ఇప్పటివరకు వేలాదిమందిని ఫొటోలు తీశా. కొత్తగా వచ్చినవారు స్టూడియోలో నన్ను చూసి మీరు ఫొటో తీయగలరా అని అనుమానంగా అడుగుతారు. తీసిన తర్వాత ఫొటో చూసి ప్రశంసించి మరీ వెళతారు' అని అంటున్న 66 ఏళ్ల నవనీతం నేటి తరానికి, 'కష్టాలెన్నెదురైనా అనుకున్న లక్ష్యాన్ని చేరుకొనే వరకు వెనకడుగేయొద్దు. ధైర్యంగా ముందడుగు వేయాల'ని సలహానిస్తారు. యువతతో పోటీ పడుతోన్న నవనీతం కథ అందరికీ స్ఫూర్తిదాయకం కదూ..



# బాధ్యతలను పంచేద్దాం ..

**ఇంటి పనులంటూ ఉదయం లేచిన దగ్గర్నుంచీ సతమతమైపోతాం. ఆఫీసుకెళ్లే సమయానికి అందరికీ అన్నీ సమకూర్చాలంటే ఎంత హడావుడి. కొంత ముందస్తు సన్నద్ధత చేసుకోండిలా.. మీ పనికి సులువే..**



**ప్రణాళిక వేసుకుందాం..** ఉదయాన్నే చేయాల్సిన వంట, ఇంటి పనుల గురించి ముందు రోజే ఓ ప్రణాళిక సిద్ధం చేసు కుంటే సరి. రోజూ చేయాల్సిన వాటిని, తరచూ మర్చిపోయే వాటిని ఓ పుస్తకంలో రాసి పెట్టుకుంటే మరీ మంచిది. సమయానికి చేయాల్సిన పనులు మర్చిపోకుండా ఉంటాం. రోజూ చేసే పనులతో విసుగు అని పించినప్పుడు నచ్చిన పాటలు పెట్టుకొని పనిని ఆస్వాదిస్తూ చేయండి పనీ అయిపోతుంది. రోజంతా ఉల్లాసంగా కూడా ఉంటుంది.

**ముందురోజూ రాత్రే..** ఉదయాన్నే హడావుడిగా కూరగాయలు తరగటం వల్ల ఎన్ని సార్లు చేతులు కట్ చేసుకుంటాం? పనీ ఆలస్యమవుతుంది. అలాకాకుండా కూరగాయల్ని ముందు రోజు రాత్రే తరిగి మూత బిగుతుగా ఉన్న డబ్బాలో వేసి ఫ్రిజ్‌లో పెట్టండి. సెలవు రోజుల్లో వారానికి సరిపడా టిఫిన్‌కి పిండి రుబ్బి ఫ్రిజ్‌లో పెట్టుకుంటే మిగిలిన రోజుల్లో కంగారు ఉండదు. రోజూ వేసే ఇడ్లీ, దోశ బోర్ అనిపించినా రాగి లేదా గోధుమపిండిలో కాస్త పెరుగు, ఉల్లిపాయ, పచ్చిమిర్చి క్యారెట్ తరుగు వేసి దోశలు వేస్తే పనీ తేలిక అవుతుంది. పిల్లలూ ఇష్టంగా తింటారు. రాగి పిండితో ఇడ్లీ వేయడం తేలిక, ఆరోగ్యానికి కూడా మంచిది. ఆఫీసుకి వెళ్లేముందు హ్యాండ్‌బ్యాగు సర్దుతూ కూర్చుంటే సమయం వృథా అవుతుంది. ముందు రోజు రాత్రే కావల్సినవన్నీ బ్యాగులో సరుకోవడం, ఉయానికి కావల్సిన దుస్తులూ పక్కన పెట్టుకోవడం చేస్తే కంగారుండదు.


**పంచేద్దాం...** అన్ని పనులూ మన నెత్తిన వేసుకోవటం వల్లే హడావుడి, శారీరక శ్రమ కూడా. ఇంట్లో మిగిలిన వారు చేయగలిగిన పనులు.. ఉతికిన దుస్తులు ఆరబెట్టడం, మడత పెట్టడం, మొక్కలకి నీళ్లు పోయటం లాంటి చిన్న చిన్న పనులు కుటుంబ సభ్యులకు చెప్పండి. పని సులువవుతుంది. పిల్లలకైతే ఇంటిని అందంగా తీర్చిదిద్దేందుకు కొన్ని సలహాలు ఇచ్చి దగ్గరుండి వారితో చేయించే ప్రయత్నం చేసి చూడండి. ఉదాహరణకు ఫ్లవర్‌వాజుల్లో పూలు మార్చడం లాంటివి.

వారి లంచ్ బాక్సులు, వాటర్ బాటిల్స్ వారితోనే సర్దించండి. ఉత్సాహంగా చేస్తారు. అదనంగా కుటుంబంతో అనుబంధం కూడా పెరుగుతుంది. ❑

# వెన్నంటే కళ..
# హైనెక్ బ్లౌజ్ డిజైన్స్

ఇంట్లో నిత్యం మన కళ్ల ముందు కనిపించే వస్తువులను పెయింటింగ్ రూపంలో చూసే ఉంటారు. అదే ఎంబ్రాయిడరీ వర్క్‌తో ఎలా ఉంటాయో ఈ బ్లౌజ్ డిజైన్స్ చూస్తే తెలిసిపోతుంది. క్యాలెండర్, కుట్టుమిషన్, రేడియో, కుండల దొంతర.. ఇలా మన కళ్ల ముందు కనిపించే వస్తువులనే కుట్టుపనితో అందమైన డిజైన్లుగా రూపుకట్టవచ్చు చీర కట్టుకు ప్రత్యేక కళ తీసుకురావచ్చు.


















## చెలి చిట్కా

చెత్తబుట్టలో బ్యాక్టీరియా చేరి దుర్వాసన రాకుండా ఉండా లంటే బుట్ట అడుగు భాగం లో కొంచెం బొరాక్స్ పొడి వేయాలి. ❑

## ఆరోగ్య భాగ్యం

# ఎడిహెచ్‌డి లేదా ఎడిడి



డాక్టర్. కె.ఉమాదేవి,
తిరుపతి

దీన్నే సచేతన ఏకగ్రతా లోపం అంటారు. ఇది పిల్లల్లో కన్పించే న్యూరో డెవలప్‌మెంటల్ డిస్ ఆర్డర్ అని చెప్పవచ్చు. ఇది పిల్లల్లో 3-7 సంవత్సరాల మధ్య కన్పించి యుక్తవయస్సు వరకు, ఒక్కోసారి పెద్దయ్యే వరకు కన్పిస్తుంది. ప్రతి పదిమందిలో ఒక్కరికి కన్పిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా 11% మంది పిల్లల్లో, యుఎస్‌లో 8.4% పిల్లల్లో, 2.4% పెద్దల్లో కన్పిస్తుంది. అబ్బాయిల్లో రెండు రెట్లు ఎక్కువగా కన్పిస్తుంది. మెదడు యొక్క సాధారణ అభివృద్ధిలో క్రమరహిత్యం కావడమే దీనికి కారణం దీనివల్ల పిల్లల్లో ఏకగ్రతాలోపం, నిలకడలేమి ఉంటుంది.

**కారణాలు :** చాలా కారణాలు దీనికి దోహదం చేస్తున్నాయి. జెనిటిక్ ప్రాబ్లమ్స్ ఉన్నప్పుడు, వంశంలో ఎవరికైనా ఉన్నప్పుడు, ప్రసవ సమయంలో కలిగే ఇబ్బందులు, తల్లి గర్భిణీగా ఉన్నప్పుడు ఆల్కహాల్, సిగరెట్స్ త్రాగడం, డ్రగ్స్ వాడడం వల్ల పుట్టుబోయే పిల్లల్లో ఎడిహెచ్‌డి లక్షణాలు కన్పిస్తాయి. మెదడు దెబ్బతినడం, మెదడులోని ఫ్రాంటల్ లోబ్‌కు రక్త ప్రసరణ తక్కువ కావడం, నెలలు నిండకుండా పుట్టే పిల్లలు, బరువు తక్కువగా ఉండే పిల్లలు, మెదడులోని నార్‌ఎడ్రి నలిన్ వంటి న్యూరోట్రాన్స్ మీటర్స్‌లో మార్పులు రావడం, కాన్పు కష్టం, కావడం, గర్భిణీల్లో అధిక రక్తపోటు, డయాబెటిస్ వంటి వ్యాధులున్నప్పుడు మెదడుకు గాయాలుకావడం ఎడిహెచ్‌డి కల్గడానికి గల కారణాలపై ఇప్పటికి పరిశోధనలు జరుగుతున్నాయి. వ్యాధి తీవ్రతను, లక్షణాల్ని బట్టి మైల్డ్, మెండరేట్ సివియర్ అని 3 రకాలుగా విభజించవచ్చు. హైపర్ ఆక్టివిటీ రెండు సంవత్సరాల లోపు పిల్లల్లో సహజం, అదే 4-5 సంవత్సరాల వయస్సు పిల్లల్లో అయితగే కొంత అసహజం, పిల్లల్లో ఏకగ్రతా లోపం 'అటెన్షన్ డిఫిసిట్ ) నిలకడలేమి (హైపర్ ఆక్టివిటీ) దుడుకు స్వభావం (ఇంపల్సి లిటీ) అని 3 రకాలుగా విభజించి వ్యాధిలక్షణాల్ని గుర్తించడమైనది.

**రకాలు :** ఏకగ్రతా లోపం : ఏ పని యందు ఆటపాటల యందు శ్రద్ధ ఉండదు. వీరు చేసే పనిలో తప్పులు కన్పిస్తాయి. ఓపిక ఉండదు. ఏ పని చేసినా సగమే చేస్తారు. స్కూల్‌కి సరిగా పోరు, హోంవర్క్ చేయరు. ఏకాగ్రత కోల్పోతారు.

**నిలకడ లేమి:** కుదురుగా ఒకచోట కూర్చోలేరు. నిల బడలేరు. ఎప్పుడూ హడావిడిగా ఉంటారు. మౌనంగా ఉండరు. అసహజంగా, అసహనంగా ఉంటారు.

**దుడుకు స్వభావం :** ఆగలేకపోవడం, పనుల్లో తొందర, తనకు సంబంధం లేని, విషయాల్లో తలదూర్చ డం అల్లరి, చదువులో వెనుకబడి ఉండడం వంటివి ఉంటాయి. 20-25% మంది పిల్లల్లో మాత్రమే పెద్దవారైన తర్వాత కూడా ఇది కొనసాగితే దాన్ని ఆడల్ట్ ఎడిహెచ్‌డి అంటారు. ❑



# అటుకులు, ఎగ్ పోహా



**కావాల్సినవి..**

గుడ్లు -2, అటుకులు-1 కప్పు (ముందుగా నీళ్లలో కిడిగి, తొట్టె లో వేసుకుని వడకట్టుకోవాలి)
నూనె-సరిపడా, కరివేపాకు రెమ్మలు-2, ఉల్లిపాయ ముక్కలు, టొమాటో ముక్కలు, క్యాప్సికమ్ ముక్కలు 1 టేబుల్ స్పూన్ చొప్పున, పసుపు-మిరియాల పొడి-కొద్దికొద్దిగా ఉప్పు -తగినంత , కొత్తిమీర తరుగు - గార్నిష్ కోసం

**ఎగ్ పోహ తయారీ విధానం ...**

ముందుగా స్టవ్ ఆన్ చేసుకుని కళాయిలో 2 లేదా 3 టేబుల్ స్పూన్ల నూనె వేసుకుని వేడి చేసుకోవాలి. అందులో ఉల్లిపాయ ముక్కలు వేసుకుని బాగా వేగిన తర్వాత టొమాటో ముక్కలు, క్యాప్సికం ముక్కలు వేసుకుని గరిటెతో తిప్పుతూ ఉండాలి. అవన్నీ బాగా వేగిన తర్వాత.. కళాయి మధ్యఓ ఖాళీ చేసిగుడ్లు పగలగొట్టి వేసుకుని.. పసుపు సొనను బాగా కలపాలి. ఆమ్లెట్‌లా 2 నిమిషాలు చిన్న మంట మీద ఉడికించి.. తర్వాత గరిటెతో అటూ ఇటూ కదిలిస్తూ.. ఇప్పుడు క్యాప్సికం మిశ్రమంతో కలిపి వేయించాలి. అనంతరం కారం, పసుపు, మిరియాల పొడి వేసుకుని తిప్పాలి. తర్వాత అటుకుల్ని వేసుకుని మరోసారి తిప్పి కొత్తిమీర, సరిపడా ఉప్పు వేసుకుని గరిటెతో తిప్పుతూ ఉండాలి. ఆ కళాయిపై మూతపెట్టి 5 నిమిషాల పాటు చిన్న మట మీద ఉడికిం చాలి. అనంతరం వేడివేడిగా ఉన్నప్పుడే సర్వ్ చేసుకుంటే సరిపో తుంది. ❑

# స్వామివారి మేల్కొలుపు

సుప్రభాత సేవను విశ్వరూప సేవ అని కూడా అంటారు. తెల్లవారు జామున సుప్రభాత సేవ జరగడానికి ముందు గొల్ల మిరాశిదారుడు వెళ్లి అర్చకులను, జీయంగార్లను దివిటీల వెలుగులో ఆలయం వద్దకు తీసుకురావడం సంప్రదాయం. అదే సమయంలో ఆలయ అధికారులు కూడా వస్తారు. ఆలయ అధికారులు, భద్రతా సిబ్బంది వారి స్థానాలలో చేరిన తరువాత భక్తులను ఆలయంలోకి అనుమతిస్తారు. అదే సమయంలో వేదపండితులు, అర్చకులు, జీయంగార్లు, అన్నమయ్య వారసులు బంగారు వాకిలి వద్దకు చేరుకుంటారు. అందరి సమక్షంలో గొల్ల మిరాశిదారుడు రాత్రి వేసిన సీళ్లను తొలగించి, తాళాలతో ఆలయం తలుపులు తీసి అర్చకులు, జీయంగార్లను తీసుకుని ఆలయంలోపలికి వెళ్తారు. పూర్వకాలంలో భక్తులను కూడా లోపలకి అనుమతించేవారట. అన్నమయ్య వంశస్థులు పాటలు పాడుతూ వుంటే భక్తులు నృత్యం చేసేవారు. రుత్విజులు వేదం చదువుతూ వుంటే స్వామివారికి మేల్కొలుపు జరిపేవారట. అటు తరువాత ఈ సంప్రదాయంలో మార్పు వచ్చింది. బంగారు వాకిలి తలుపులు తీసి గొల్ల మిరాశిదారుడు అర్చకులు, జీయంగార్లను లోపలికి తీసుకువెళ్లాక తలుపులు వేసేస్తారు. బంగారు వాకిలి ముందు నుంచే వేదపండితులు సుప్రభాతం పఠిస్తే, అన్నమయ్య వంశీకుల గానం చేస్తారు. ఇలో సమయంలో లోపల అర్చకులు, జీయంగార్లు గర్భాలయంలో దీపాలు సరిచేసి, కొత్తగా దీపాలు వెలిగించి స్వామివారి దోమతెరను తొలగింఇ ఉయ్యాలపై పవళజంచిన స్వామివారిని మేల్కొలిపి భోగ శ్రీనిఆసమూర్తిని స్నపన మండపం నుంచి గర్భగృహంలోకి జీవస్థానానికి చేరుస్తారు. స్వామివారు పవళజంచిన పరుపు, మచాలను గొల్ల బయటకు తీసుకువచ్చి సబేరా గదికి తరలిస్తారు. స్వామివారికి ఆవు పాలు, వెన్న నైవేద్యంగా సమర్పించి కర్పూర హారతిని ఇవ్వడంతో బంగారు వాకిలి తలుపులు తెరుస్తారు. అప్పటికి సుప్రభాత పఠనం పూర్తవుతుంది. ఆ సమయంలో జరిగేవి రెండు సేవలు, ఒకటి మేలుకొలుపు సేవ అఇయతే రెండవది భక్తులకు స్వామివారి విశ్వరూప దర్శనం. ❑

ఆధ్యాత్మికం

# నీ కోసం. నువ్వు !

**ప్రత్యేమైన రోజుల్లో కొంతమంది ఒంటరిగా ఉన్న ఏవో ఆలోచిస్తూ ఉంటారు. మనసు లోని ప్రేమను వ్యక్తం చేయడం కదా! నా మీద నాకెంత ప్రేమ' అని ఆలోచించుకోండి. స్వీయ ప్రేమ వ్యక్తీకరించుకుంటూ.. కాస్త దృష్టి పెట్టేయండిలా..**

- ఎవరికోసమో కాకపోయినా ఎన్నో సందర్భాల్లో అందంగా కనిపించాలని తెగ ప్రయత్నించేస్తుంటాం కదా! అదే చేయండి. కాకపోతే చర్మ సంరక్షణకి ప్రాధాన్యమివ్వాలి. రోజూలా హడావుడిగా కాకుండా కాస్త సమయం తీసుకొని మృదువుగా ముఖాన్ని శుభ్రం చేయండి. నచ్చిన దాంతో స్క్రబ్ చేసి, షీట్ మాస్క్ లేదంటే అందుబాటులో ఉన్న పండ్లతో మాస్క్ వేసేయండి. కడిగేశాక ప్రేమగా మాయిశ్చరైజర్ మసాజ్ చేస్తున్నట్టుగా రాయండి. అద్దంలో చూసుకుంటే మనసులో 'ఎంత అందంగా ఉన్నా' అనిపించిందా ఫర్లేదు.. వినిపించేలా బయటికి అనేసేయండి.
- చాక్లెట్లు ఇష్టమా? కొనుక్కోండి. బరువు, డైట్ అన్న ఆలోచనలు వచ్చేస్తాయేమో! డార్క్ చాక్లెట్. హెర్బల్ టీ, ఆరోగ్యకరమైన స్నాక్స్ వంటివి తెచ్చేసుకోండి. ఆరోగ్యం గురించి పట్టించుకోవడమూ ప్రేమను వ్యక్తం చేయడమే.
- మనసుకి ఎంతో నచ్చినవీ.. ఖర్చు ఎక్కువ అని భారంగా పక్కన పడేసిన సందర్భాలు బోలెడు కదూ! ఆ అసంతృప్తికి ఈసారికి చెక్ పెట్టేయండి. కావాలంటే నెలవారీ బడ్జెట్‌లో మిగతా వాటిని తగ్గించుకోవాలి. నచ్చింది దక్కిందన్న ఆనందంలో ఆ మాత్రం సర్దుకోలేమా ఏంటి.
- 'నాలో నాకు నచ్చినవి) అని ఓ మూడు అంశాలను కాగితం మీద పెట్టేయండి. వ్యక్తిత్వం, సృజనాత్మకత ఏదైనా కావొచ్చు. ఓటిచ్చేయండి. ఇటీవల మీకు మీరే శభాష్ అనిపించిన సంఘటనేదో గుర్తుచేసుకోండి. లేదూ సాధించాలి అనుకుంటున్న దాన్ని రాసేయండి. మీ బలం బయటపడుతుంది లేదూ లక్ష్యం ఏర్పడుతుంది.
- నచ్చింది చేసేయాలి అని నియమం పెట్టుకోండి. మంచి సినిమా, నచ్చిన పుస్తకం చదవడం, మెచ్చిన దుస్తులు వేసుకోవడం, స్నేహితులతో గడపడం.. ఏది చేయాలనిపిస్తే అది చేసేయండి. మనసు ఎంత ఉల్లాసంగా మారుతుందో! అయితే ఈ రోజుకే మాత్రం పరిమితం చేయొద్దు. ఇక నుంచీ ప్రతినెలా ఓ నియమంలా కొనసాగించాలి మరి.






# ఇది ఎవరూ కాదనలేని నిజం...

**ఆదివారం జరగబోయే ఆస్కార్ ఈవెంట్ కోసం ఎంటర్‌టైన్‌మెంట్ టు నైట్‌ప్రోగ్రామ్ హోస్ట్ యాష్ క్రాసన్ మెగాపవర్‌స్టార్ రామ్ చరణ్‌ను ఇంటర్వ్యూ చేశారు. ఈసందర్భంగా 'నాటు నాటు' పాట సాధించిన ఘనత గురించి చరణ్‌ప్రస్తావించారు. అలాగే దర్శకధీరుడు రాజమౌళితో వర్క్‌చేయటం తనకెలాంటి అనుభూతినిస్తుందో కూడ ఆయన వివరించారు. ఇదే ఇంటర్వ్యూలో మన వెర్సటైల్ యాక్షన్ హీరో చరణ్ ఆస్కార్ ఈవెంట్‌లో పాల్గొనాలనుకునే సెలబ్రిటీల పేర్లను వెల్లడించారు. తనకెంతో ఇష్టమైన ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఇద్దరు ఫిల్మ్‌మేకర్స్ పేర్లను తెలిపారు. ఈ ఇంటర్వ్యూలో చరణ్ ఇంకా ఏమన్నారంటే.. ఆయన మాటల్లోనే..**

– నాటు నాటు సాంగ్ కేవలం ఆర్‌ఆర్‌ఆర్ మూవీలోని పాట మాత్రమే కాదు. ఇది అందరి పాట.. ప్రజలందరూ మెచ్చిన పాట.. భిన్న సంస్కృతులకు చెందిన వేర్వేరు వయసుల కు చెందినవారు పాటలోని సాహిత్యం అర్థం కానప్పటికీ తమ పాగా స్వీకరించారు. పాట బీట్ పుట ట్యాపింగ్‌గా అందరూ మెచ్చేలా ఉంది. జపాన్ నుంచి యుఎస్ వరకు ప్రతి ఒక్కరూ పాటను ఇష్టపడ్డారు. దీన్నంతా మూడో వ్యక్తిగా నేను గమనిస్తూనే ఉన్నాను. ఇది ఎవరూ కాదనలేని నిజం.. ఇంత కంటే గొప్పగా ఏదీ కోరుకోను..

–ఉక్రెయిన్‌లోని ప్రెసిడెంట్స్ ప్యాలెస్ ముందు వారం రోజులపాటు నాటు నాటు.. పాటను రిహార్సల్స్ చేశాం.. అక్కడి ప్రెసిడెంట్ కూడ ఓ నటుడే .కాబట్టి ఆయన అక్కడ షూటింగ్ చేసుకుంటామనే మా అభ్యర్థనను మన్నించారు. పాట చిత్రీకరణ లో నూట యాభై మంది డ్యాన్సర్లు సెట్‌లో పాల్గొన్నారు.. ఇంకా 200 మంది యూనిట్ సభ్యులున్నారు.. ఈ పాటను చిత్రీకరించటానికి 17 రోజుల సమయం పట్టింది.. డాన్స్ చేసే క్రమంలో చాలా రీటేక్స్ తీసుకున్నాం.. నేనైతే నాలుగు కిలోల బరువు తగ్గిపోయాను. ఆ కష్టం గురించి ఇపుడలా లోచించినా నా కాళ్లు వణుకుతాయి..

– నా నుంచి , నా సహ నటుడు (ఎన్టీఆర్) నుంచి ఎలాంటి అవుట్‌పుట్ రావాలనే దానిపై మా దర్శకుడు రాజమౌళి చాలా చాలా జాగ్రత్తలు తీసుకునేవారు.. మా డానన్స మూమెంట్స్ లయబద్ధత, ప్రతి ఫ్రేమ్ పర్ఫెక్ట్‌గా ఉండాలని మా డైరెక్టర్ చాలా పర్టిక్యులర్‌గా ఉండేవారు.. ఆయన ఆ సమయంలో మమ్మల్ని ఎంత హింస పెట్టినా దానికి తగ్గ ఫలితం దక్కింది.. (నవ్వుతూ).. నేను రాజమౌళిగారితో ఎపుడు పనిచేసినా నా బ్రెయిన్‌ని స్విచ్ఛాఫ్ మోడ్‌లో పెట్టేసుకుంటాను. ఎందుకంటే ఆయన మనసులో ఏముందో మనం ఊహించలేం.. అలాగే ఆయన పనిలో ఆయన చాలా నిష్ణాతుడు.. ఓ టెక్నీషి యన్‌గా తనకేం కావాలో బాగా తెలుసు.

– కేట్ బ్లాంచెట్, టామ్ క్రూయిజ్, వంటి వారి సినిమాలను చూస్తూ పెరిగాను.. టామ్‌క్రూయిజ్ చాలా గొప్ప వ్యక్తి... ఆయనతో కలిసి పనిచేసే అవకాశం వస్తే చాలా గొప్ప.. ఆయనెంతో స్ఫూర్తిదాయకమైన వ్యక్తి.

**త్వరలోనే జరగబోతున్న ఆస్కార్ అవార్డ్స్ కార్యక్రమం సంధ్బంగా ఎగ్జయిటెడ్‌గా ఉన్నాను.. అలాగే తెలియని నెర్వస్‌నెస్ ఉంది. ఓ నటుడిగా అక్కడ ఉంటానో లేక ఫ్యాన్‌బాయ్‌గా ఉంటానో తెలియటం లేదు.. ఎందుకంటే నేను ఎవరినైతే చూస్తూ పెరిగాను వారందరినీ అక్కడ చూడబో తున్నాను. అది తలుచుకుంటుంటేనే చాలా ఎగ్జయిటింగ్‌గా అన్పిస్తుంది..**

– ఆస్కార్‌న అవార్డుకి మా సంగీత దర్శకులు ఎంఎం కీరవాణిగారు అర్హులు.. ఆయన తన రంగంలో 27 ఏళ్లుగా పయనిస్తు న్నారు.. ఇన్నేళ్లకు ఆయనకు ఆస్కార్ అవార్డు వస్తుంది.. కీరవాణిగారికి సపోర్ట్ చేయటానికి ఓ కుటుంబంలాగా మేమంతా ఇక్కడకు వచ్చాం..

–ఆర్‌ఆర్‌ఆర్ గొప్ప కళాత్మక చిత్రం. దీని పరంగా మాకు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రేమ, అభినందనలుదక్కాయి.. ఇపుడేదైతే దక్కుతుందో అదంతా అదనం.. మేం ఈ క్షణాలను ఆస్వాదిస్తున్నాం.. మక్కా ఆఫ్ సినిమా అయిన హాలీవుడ్ మమ్మల్ని రసీవ్ చేసుకున్న తీరు ఎంతో గొప్పగా ఉంది.. మారు సహృదయంతో ఆదరించారు. మంచి సినిమా కు భాషతో పనిలేదు. ఆర్‌ఆర్ ఆర్ అందుకు ఒక మంచి ఉదాహరణ.. ఇలాంటి గొప్ప క్షణాల్లో నా దర్శకుడు రాజమౌళి గారితో భాగమైనందుకు ఎంతో గొప్పగా ఆనందంగా ఉంది.

–భిన్న సంస్కృతులతో కూడిన ఆడియెన్స్ ఎంతగానో ఇష్టపడే ఫ్రాంచేజీ చిత్రాల్లో నేను భాగం కావాలనుకుంటున్నాను.. ఇపుడు సినిమా గ్లోబల్ అయ్యింది.. సినిమాకున్న హద్దులన్నీ చెరిగిపో తున్నాయి.. ఇలాంటి సినీ గ్లోబలైజేషన్ సమయంలో నేను సినీ ఇండస్ట్రీలో ఉండటం అదష్టంగా భావిస్తున్నాను..నేను హాలీవుడ్‌లో చాలా మంద ఇదర్శకులతో కలిసి పనిచేయాలనుకుంటున్నాను.. వారిలో జెజె అబ్రమ్స్ ఒకరు. క్వెంటిన్ టరాన్టినో నాకు ఎంతో ఇష్టమైన దర్శకుడు. ఆయన డైరెక్టు చేసిన వార్ మూవీ ఇన్‌గ్లోరి యస్ బాస్టర్డ్స్ నాకు ఆల్ టైం ఫేవరేట్ మూవీ... ఆయన నాపై ఎంతో ప్రభావాన్ని చూపారు. ఈ దర్శకులు వారితో పనిచేసే నటులకు సవాలు విసురుతుంటారు.

## తెలుగులో కాజల్ అగర్వాల్ 'ఘోస్టీ'

అగ్ర హీరోయిన్ కాజల్ అగర్వాల్, సీనియర్ హీరోయిన్ రాధిక శరత్‌కుమారన, కోలీవుడ్ నటుడు యోగిబాబు ప్రధాన తారాగణంగా రూపొందిన తమిళ చిత్రం 'ఘోస్టీ' . కళ్యాణ్ దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ తీసుకొస్తోంది.. ఉగాది సందర్భంగా తెలుగు, తమిళ భాషల్లో ఈచిత్రం విడుదల కానుంది.. ఉగాదికి సినిమా విడుదల కానున్న సందర్భంగా గంగ ఎంటర్‌టైన్ మెంట్స్ అధినేత మాట్లాడుతూ, ఘోస్టీలో కాజల్ అగర్వాల్ ద్విపాత్రాభినం చేస్తున్నారని అన్నారు. పోలీసు, హీరోయిన్.. రెండు పాత్రల్లో ఆమె కన్పించను న్నారని అన్నారు. రెండిటి మధ్య చాలా వ్యత్యాసం ఉంటుందన్నారు. ఆత్మలకు, కాజల్ పాత్రలకు సం





బంధం ఏమిటనేది ఆసక్తికరంగా ఉంటుందన్నారు. ప్రేక్షకులను కడు పుబ్బా నవ్వించటంతోపాటు ఉత్కంఠ కు గురిచేసేచిత్రమన్నారు. సామ్ సిఎస్ సంగీతం మెయిన్ పిల్లర్‌గా పేర్కొన్నారు.. త్వరలో ఈచిత్రం తెలుగు ట్రైలర్‌ను విడుదల చేయను న్నామని పేర్కొన్నారు. ఈ చిత్రంలో షార్ట్‌ఫిల్మ్ తీయాలనుకునే ఔత్సాహిక దర్శకుడిగా యోగి బాబు నటిస్తు న్నారు.. తనతోపాటు స్నేహతుల ను మణిరత్నం అసిస్టెం ట్లుగా కాజల్ అగర్వాల్‌కు పరిచయం చేసుకుంటారు.. హీరోయిన్ దగ్గరకు వెళ్లబోయి పోలీసు దగ్గరకు వెళతారు. యోగిబాబు మాత్రమే కాదు.. చాలా మంది ఆ విధంగా కన్ఫ్యూజ్ అవు తారు.. హీరోయిన్ అనుకుని దగ్గరకు వచ్చిన వాళ్లతో నేను పోలీస్ అని చెబుతూ కాజల్ ఒక్కటి పీకడం వంటి సన్నివేశాలుంటాయి.. ఇందులో కెఎస్ రవికుమార్ గన్స్‌ను డీల్‌చేసే మాఫియా పాత్రలో కన్పించనున్నారు..

## వాళ్లిద్దరూ ఒకటయ్యారట!

### సోషల్‌మీడియాలో నరేష్ ట్వీట్!



సీనియర్ నటుడు నరేష్, నటి పవిత్ర వ్యవహారంపై కొంతకాలంగా జరుగుతున్న ప్రచారాన్ని నిజం చేస్తూ ఆయన మరోసారి వివాహ బంధంలోకి అడుగు పెట్టారు.. పవిత్రా లోకేష్‌ను వివాహం చేసుకున్నట్టు ఆయన ట్వీట్ చేశారు. ఒక పవిత్రం బంధం, రెండు మనసులు మూడు ముళ్లు, ఏడడుగులు మీ ఆశీస్సులు కోరుకుంటూ పవిత్ర నరేష్ అంటూ. పోస్ట్‌చేశారు. ఈ ట్వీట్‌లో ఒక వీడియో కూడ ఉంది.. అందులో నరేష్, పవిత్ర వివాహం చేసుకున్నట్టు కన్పిస్తోంది.. బ్యాగ్రౌండ్‌లో కొంతమంది ఉన్నారు. అయితే నిజం పెళ్లా, లేదా ఏదైనా సినిమా కోసమా ..లేదావెబ్‌సిరీసన కోసమా? అనేది తెలియదు.. అయితే ప్రమోషనల్ స్టంట్ అనే కామెంట్లు విన్పిస్తున్నాయి..ఇదంతా ఏదైనా సినిమానో లేక వెబ్ సిరీస్‌కు చెందిన ప్రమోషన్ స్టంట్ అయి ఉంటుందనే టాక్ కూడ లేకపోలేదు. కాగా గత డిసెంబర్ 31న తాము కొత్త అడుగులు వేస్తున్నామని చెబుతూ, లిప్‌లాక్ ఇస్తున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన సంగతి తెలిసిందే.. అది అప్పట్లో తెగ వైరల్ అయ్యింది.. ఇపుడు మరో సారి ఈ జంట సోషల్‌మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది..

## 'ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి'

సూపర్‌హిట్ చిత్రాల తర్వాత నటుడు నాగశౌర్య, దర్శకుడు శ్రీనివాస్ అవసరాల కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ ఫలానా అబ్బాయి, ఫలానా అమ్మాయి'.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. ఈ ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఫిల్మ్‌లో మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. టీజీ విశ్వప్రసాద్, పద్మజ దాసరి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. కల్యాణి మాలిక్ సంగీతం అందిస్తున్నారు..



ఈచిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. మార్చి 17న ఈచిత్రం విడుదల కానుంది.. తాజాగా ఈచిత్రం నుంచి మూడో పాటను యూనిట్ విడుదల చేసింది.. నీతో ఈ గడిచిన కాలం.. అనే పాట ఆకట్టుకుంటోంది.. ఈ పాట కూడ కనుల చాటు మేఘమా.. టైటిల్ సాంగ్ తరహాలోనే వినసొంపుగా , వినగానే నచ్చేలా ఉంది. గాయని గీతామాధురితో కలిసి కల్యాణి మాలిక్ ఈ పాటను ఎంతో అందంగా ఆలపించారు. నాయకా, నాయికలకు ఒకరిపై ఒకరకున్ననఇష్టాన్ని , ప్రేమని తెలిపేలా సాగిన నాతో ఈ గడిచిన కాలం.. సాంగ్ లిరికల్ వీడియో ఎంతో ఆకట్టుకుంటోంది. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ , విజువల్స్ కట్టిపడేస్తున్నాయి.. ప్రకృతి అందాల మధ్య వారి ప్రేమ బంధాన్ని చూపించిన తీరు మెప్పిస్తోంది.. ఈ పాటకు రఘు మాస్టర్ కొరియోగ్రఫీ వహించారు.

## రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'చిక్లెట్స్'

శ్రీనివాసన్ గురు సమర్పణలో ఎస్‌ఎస్‌బి ఫిల్మ్స్ పతాకంపై సాత్విక్ వర్మ, జాక్ రాబిన్‌సన్, మంజీరా రెడ్డి, అమీర్తా హాల్డర్ నటీనటులుగా ముత్తు ఎం దర్శకత్వంలో శ్రీనివాసనన గురు తెలుగు, తమిళ భాషల్లో నిర్మించిన చిత్రం చిక్లెట్స్.. ఈచిత్రం నుంచి విడుదలైన ఒక పాటకు, ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది.. అన్నికార్యక్రమాలను పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది.. ఈసందర్భంగా ఈచిత్రంలో రెండోపాట నా ఆశే వేవే.లు. అనే సాంగ్‌ను విడుదలచేశారు.. ఈసినిమాకు బాలమురళి బాబు చక్కటి సంగీతం అందించారు.. అందరికీ



అర్థమయ్యేలా వనమాలి రాసిన లిరిక్స్‌కు సింగర్ సౌమ్య మాధవన్ చాలా చక్కగా ఆలపించారు. నిర్మాత శ్రీనివాసన్ గురు మాట్లాడుతూ, ఈ పాటను వింటుంటే చాలా క్లాసీగా ఇంట్రెస్ట్‌గా చాలా కొత్తగా అన్పిస్తుందన్నారు. తక్కువ సమయంలో ఈ పాటకు మంచి స్పందన రావటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈసినిమా కథ విషయానికొస్తే.. ఇపుడున్న జనరేషన్ అందరూ వారిక ఏం కావాలి..ఏది వద్దు అనే వాటిపై పూర్ మెచ్యూర్డ్‌గా ఆలోచిస్తున్నారని, అందుకే 90 జనరేషన్ పిల్లలకు, 2కె జనరేషన్ పిల్లలకు ఉన్న తేడా ఏంటి. అలాగే పిల్లలకు పేరెంట్స్‌కు మధ్య జరుగు తున్న సంఘర్షణ ఏంటి అనేది మా చిక్లెట్స్ సినిమాలో చెప్పటం జరిగిందన్నారు. కుటుంబానికి నచ్చే విధంగా మంచి మెసేజ్ ఉండేలా తెరకెక్కించటం జరిగిందన్నారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న మాచిత్రాన్ని అందూ ఆదరిస్తారని కోరుకుంటున్నట్టు తెలిపారు.



## ఏంజిల్ లుక్స్

బాలీవుడ్ బ్యూటీ హ్యూమాఖురేషీ... నిత్యం సోషల్ మీడియాలో అభిమానులకు టచ్‌లోనే ఉంటుంది. ఈ భామ తాజాగా అందాల విందు వడ్డిస్తూ చేసిన ఫొటోషూట్ కాస్తా వైరలైకూర్చుంది..ఏంజిల్ తరహాలో భిన్నమైన కాస్ట్యూమ్స్‌తో అలరి స్తోందనే కామెంట్లు వచ్చిపడు తున్నాయి..ఈ ఫొటోలను ఆందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ భామ కెరీర్ విషయానికొస్తే.. దక్షిణాదిన పలు చిత్రాల్లో కన్పించి పాన్‌ఇండియా స్థాయిలో ఒకింత గుర్తింపు తెచ్చుకుంది..ప్రస్తుతం హిందీలో రెండు చిత్రాల్లో నటిస్తోంది.. అంతేకాకుండా రెండు వెబ్‌సిరీస్‌లుకూడ నటిస్తూ అలరిస్తోంది.. అందమైన ముఖకవళికలు, ఆకట్టుకునే ఫిజిక్ ఈ భామ సొంతం అనే చెప్పాలి..

## 'భీష్మ పర్వం' ప్రారంభం

చేతన్ చేను హీరోగా నూతన దర్శకుడు ప్రేమ్‌కుమార్ దర్శకత్వంలో రూపొందనున్న చిత్రం భీష్మపర్వం.. ప్రేమ్‌కుమార్, చేతన్‌చేను నిర్మిస్తున్న ఈచిత్రం పూజాకార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది.. ప్రముఖ నిర్మాత బెక్కం వేణుగోపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. ఎర్రవెల్లి భాస్కర్, ఎర్రవెల్లి ప్రవీణ్, తరుణ్‌భాస్కర్, జయశంకర్ కెమెరా స్విచ్చాన్ చేశారు. పీరియాడిక్ డ్రామాగా తెరకెక్కనున్న ఈచిత్రం కోసం రామోజీ ఫిల్మ్‌సిటీ



దగ్గరలో 40 అడుగుల కాళీ మాత సెట్ వేసి వందమంది ఫైటర్లతో భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నారు.. పిఎంకే ఇంటర్నేషనల్స్, చేతన్ చేను ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈచిత్రంలో రోషిని సహోతా హీరోయిన్‌గా నటిస్తోంది.. అనూప్ శర్మ విలన్‌గా నటిస్తున్నారు.

## 'ఇంటింటి రామాయణం'

సూర్యదేవర నాగవంశీ, మారుతి టీమ్ సమర్పణలో ఐవిఐ ప్రొడక్షన్స్ నిర్మించిన కుటుంబ కథాచిత్రం 'ఇంటింటి రామాయణం'.. వెంకట్ ఉప్పుటూరి గోపీ చంద్ యిన్నమూరి నిర్మాతలు.. నరేష్, రాహుల్ రామకృష్ణ, నవ్యస్వామి, సురభి ప్రభావతి, గంగవ్వ ప్రధానపాత్రల్లో నటించారు. ఈచిత్రానికి సురేష్ నరెడ్ల దర్శకత్వం వహించారు. కళ్యాణి మాలిక్ సంగీతం అందిస్తున్నారు.. గ్రామీణ నేపథ్యంలో మధ్య తరగతి కుటుంబ కథగా తెరకెక్కిన ఈచిత్రం నుంచి విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.. ఈచిత్రం త్వరలోనే థియే టర్లలో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమైంది.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. నిర్మాత నాగవంశీ సూర్యదేవర మాట్లాడుతూ,



డిస్ట్రిబ్యూటర్‌గా ఉన్న వెంకట్‌కి నిర్మాతగా మారమని సూచించానని, అలా మారుతిగారుని వెళ్లి కవవగా, ఆయన వీరిద్దరికీ ఇచ్చిన బహుమతి ఈసినిమా అన్నారు. మొదట దీన్ని డిజిటల్ సినిమాగా ప్రారంభించటం జరిగింద`న్నారు. అవుట్‌పుట్ చూసినతర్వాత థియేటర్‌లోఆడతుందన్న నమ్మకంతో విడుదల చేస్తున్నామని తెలిపారు. నా స్నేహితులు నిర్మాతలుగా మారి తీసిన ఈచిత్రాన్ని ఆదరిస్తారని కోరుకుంటున్నానని అన్నారు. ప్రముఖ దర్శకుడు మారుతి మాట్లాడుతూ, సురేష్ నా దగ్గర కొత్తజంట నుంచి ఐదారు సినిమాకు దర్శకత్వ శాఖలో పనిచేశాడని అన్నారు. ఆ తర్వాత దర్శకత్వ ప్రయత్నాలు మొదలుపెట్టి సురేష్ ఒక సారి కథ రాసుకున్నాను అని చెప్పాడని అన్నారు. కథ వినగానే నాకు చాలా నచ్చిందన్నారు. ఇది ప్రతి ఇంటికి, ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే కథ అన్నారు. ఇతర భాషల్లో విడుదల చేసినా ఈచిత్రానికి చక్కటి ఆదరణ లభిస్తుందన్నారు. దర్శకుడు సురేష్ నరెడ్ల, ప్రముఖ నటుడు నరేష్, రాహుల్ రామకృష్ణ, నటి నవ్యస్వామి, నిర్మాతలు వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ యిన్నమూరి తదితరులు మాట్లాడారు.

# తలసరి ఆదాయంలో తెలంగాణ టాప్

### దేశ సగటుకంటే 84.36 శాతం ఎక్కువ

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** తలసరి ఆదాయంలో 2022-23 ఆర్థిక సంవత్సరానికిగాను దేశంలోనే తెలంగాణ టాప్‌లో నిలిచింది. రాష్ట్ర తలసరి ఆదాయం 3,17,115 రూపాయలుగా నమోదైంది. ఇది దేశ సగటు కంటే 84.36 శాతం ఎక్కువ కావడం విశేషం. దేశ తలసరి ఆదాయం 1,72,000 రూపాయలుగా రికార్డయింది. జాతీయ గణాంక శాఖ వీటి వివరాలను శుక్రవారం వెల్లడించింది. తలసరి ఆదాయంలో తొమ్మిదేళ్లలో తెలంగాణ 156 శాతం వృద్ధి సాధించింది. 2014-15 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ తలసరి ఆదాయం 1,24,104 రూపాయలుగా ఉంది. ఈ తొమ్మిదేళ్లలో 1,93,001 రూపాయలకు వృద్ధి చెందింది. ఇదే సమయంలో దేశ తలసరి ఆదాయం 2014-15లో 86,647 రూపాయలు ఉండగా, 98 శాతం వృద్ధితో ఇప్పుడది 1,72,000 రూపాయలకు చేరింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరాన్ని మాత్రమే పరిగణలోకి తీసుకున్నా తలసరి ఆదాయం వృద్ధిలో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. రాష్ట్ర తలసరి ఆదాయం 41,672 రూపాయలకు పెరిగింది. ఇదే సందర్భంలో జాతీయ తలసరి ఆదాయం 21,993 రూపాయలు పెరుగుదల చోటుచేసుకుంది. కాగా కేంద్ర పాలిత ప్రాంతం గోవాను మినహాయిస్తే తలసరి ఆదాయం వృద్ధిలో తెలంగాణ అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఆతర్వాత స్థానాల్లో వరుసగా కేరళ, కర్ణాటక, చత్తీస్‌గఢ్, హర్యానా, ఒడిశా, తమిళనాడు, మహారాష్ట్ర ఉన్నాయి.

# వర్సిటీల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి



ఒయులో యుజిసి హెచ్‌ఆర్డీ భవనాన్ని ప్రారంభిస్తున్న యుజిసి చైర్మన్ ప్రొ.ఎం.జగదీశ్ కుమార్, వైస్‌చాన్స్‌లర్ ప్రొ.రవీందర్‌యాదవ్ తదితరులు

- యుజిసి చైర్మన్ ప్రొ.ఎం.జగదీశ్
- ఒయులో అన్ని హంగులతో యుజిసి హెచ్‌ఆర్‌డి భవనం ప్రారంభం

**హైదరాబాద్ (తార్నాక), మార్చి 10, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీలను బలోపేతం చేసేందుకు కృషి చేయాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించటంతో పాటు విద్య పరిశోధనల ద్వార అనేక సవాళ్లకు పరిష్కారాలు చూపాల్సిన భాధ్యత ఉందని యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ (యూజీసీ) చైర్మన్ ప్రొ.ఎం.జగదీశ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఒ.యూ ప్రాంగణంలో నిర్మించిన యూజీసీ.... మానవవనరుల అభివృద్ధి కేంద్రం (యూజీసీ హెచ్ఆర్డీ)ని వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీల్లో రెగ్యూలర్ ఫ్యాకల్టీలను నియమిం చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. అధ్యాపకులు నైతిక విలువలు సమయపాలన పాటించటం ద్వార విధ్యార్థులకు క్రమ శిక్షణ అలవడుతుందన్నారు. కేవలం తరగతి బోధనకే పరిమితం కాకుండా విద్యార్థుల మానసిక స్థితిగతులపై అధ్యాపకులు దృష్టి సారించాలని పేర్కొన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి సంప్రదాయ విద్యతో పాటు జాతీయ డిజిటల్ విశ్వవిద్యాలయాం ద్వార విధ్యార్థులకు నేరుగా విద్యను అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. యూనివర్సిటీల్లో అధ్యాపకుల నియామకానికి పీహెచ్డ్ అర్హత అవసరం లేదని యూజీసీ నెట్ అర్హత సాధిస్తే సరిపోతుందని స్పష్టం చేశారు. ఒకే దేశం ఒకే డాటా పోర్టల్ అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. కరోనా సమయంలో ఎన్నో కష్టాల కోర్చి మనవవనరులఅ అభివృద్ధి కేంద్రాన్ని నిర్మించిన ఒ.యూ పాలక వర్గాన్ని అభినం దించారు. వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ ఒ.యూలో చేపడుతున్న సంస్కర ణలను చైర్మన్ ప్రొ.జగదీశ్‌కుమార్‌కు వివరించారు. విద్యారంగానికి తెలంగాణ ముద్దు బిడ్డ ప్రొ.జగదీశ్‌కుమార్ దిక్సూచిగా నిలుస్తున్నారని వైస్‌చాన్స్‌లర్ రవీందర్‌యాదవ్ ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణ విశ్వవిద్యాలయాలకు సైతం ముఖ్య సలహాదారుగా వ్యవహరించాలని ఆకాంక్షిం చారు. విదేశీ విధ్యాలయాలతో కలిసి పనిచేస్తున్నామని దీంతో విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్య, పరిశోధనా దృక్పథం అలవడుతుందన్నారు. ఉన్నత విద్యలో ఉన్నత ప్రమా ణాలు విషయంలో రాజీపడే అవకాశం లేదని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.ఆర్.లింబాద్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.పి.లక్ష్మీనారా యణ, ప్రొ.రెడ్యానాయక్, యూ జీసీ వ్యవహారాల డీన్ ప్రొ.జి.మల్లేశం, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరాం సత్యనారాయణ, యూజీసీ హెచ్ఆర్డీసీ డైరెక్టర్ ప్రొ.స్మితా సి.పవార్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

# టిఎస్ యుటిఎఫ్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థికే మా మద్దతు

### తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జెఎసి

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** ఈ నెల 13న జరగనున్న హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్ యూటీఎఫ్ బలపరచిన పి మాణిక్‌రెడ్డికి తమ మద్దతు ఇస్తున్నట్టు తెలంగాణ ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ ప్రకటించింది. మాణిక్‌రెడ్డికి తమ మద్దతు తెలియజేస్తూ మొదటి ప్రాధాన్యత ఓటును వేయనున్నట్టు జేఏసీ కన్వీనర్ డాక్టర్ శ్రీధర్‌కుమార్‌లోధ్ తెలిపారు. శుక్రవారం నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. గతంలో కాంట్రాక్ట్ అధ్యాపకుల పోరాటాలకు టీఎస్ యూటీఎఫ్ మద్దతు నిలిచిందని.. ప్రస్తుతం ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కొనసాగుతున్న అలుగుబెల్లి నర్సిరెడ్డి కూడా యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలపై శాసనమండలిలో గళ మెత్తారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో టీఎస్ యూటీఎఫ్ అభ్యర్థి అయిన మాణిక్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్టు శ్రీధర్ తెలిపారు.

# ఉరేసుకుని సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య

**వికారాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** అనంతగిరి అటవీ ప్రాంతంలో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వికారాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కడప జిల్లా మైదుకూరుకు చెందిన శ్రీనివాస్‌రెడ్డి(32) హైదరాబాద్ నగరంలో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో విధులు నిర్వర్తిస్తున్నాడు. గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో సతమయ్యేవాడని, దీంతో గురువారం వికారాబాద్ మున్సి పల్ పరిధిలోని అనంతగిరి అటవీ ప్రాంతానికి బైక్‌పై వచ్చాడు. అనంతగిరిలోని నంది ఘాట్ వద్ద అటవీశాఖ వారు ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలంలో అతని బైక్‌ను పార్క్‌చేసి, ట్రెక్కింగ్ చేసి వస్తానని చెప్పి శ్రీనివాస్‌రెడ్డి అడవిలోకి వెళ్లాడు. ఎంతసేపటికీ శ్రీనివాస్‌రెడ్డి తిరిగి రాకపోవ డంతో అటవీ శాఖ సిబ్బంది అనంతగిరి అవుట్‌పోస్ట్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో అవుట్‌పోస్ట్ పోలీసులు వికారాబాద్ పట్టణ సీఐ టంగుటూరి శ్రీనుకు సమా చారం అందించడంలో వారు గాలింపు చర్యలు చేపట్టారు. శక్రవారం ఉదయం అటవీ ప్రాంతం లో ఓ చెట్టుకు ఉరివేసుకున్న స్థితిలో శ్రీనివాస్‌రెడ్డి పోలీసులకు కనిపించాడు. ఈ విషయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ టంగుటూరి శ్రీను తెలిపారు.

# న్యాయవాదులందరికీ బీమా రక్షణ కల్పించాలి

### అడ్వొకేట్ జనరల్‌ను కలిసిన బార్ కౌన్సిల్ సభ్యుడు కొండారెడ్డి

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** తెలంగాణ బార్ కౌన్సిల్‌లో నమోదు చేసుకున్న న్యాయవాదులందరికీ బీమా రక్షణ కల్పించాలని బార్ కౌన్సిల్ సభ్యులు కొండా రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన అడ్వకేట్ జనరల్ మరియు అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ బిఎస్ ప్రసాద్‌కు శుక్రవారం విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని న్యాయవాదులకు మరియు వారి కుటుంబ సభ్యులందరికీ బీమా రక్షణ కల్పించాలని కోరారు. ప్రస్తుతం ఉన్న బీమా పథకం కింద కేవలం 20వేల మంది న్యాయవాదులకు.. వారి కుటుంబ సభ్యులకు మాత్రమే కవర్ చేస్తున్నారని తెలిపారు. కానీ బార్ కౌన్సిల్‌లో 46వేల మంది న్యాయవాదులు నమోదు చేసుకున్నారని ఏజీ దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో మిగిలిన 26వేల మంది న్యాయవాదులు.. వారి కుటుంబ సభ్యులకు కూడా బీమా పథకం వర్తించేలా చూడాలని కోరినట్టు కొండా రెడ్డి తెలిపారు. అందుకు ఏజీ బీఎస్ ప్రసాద్ సానుకూలంగా స్పందించి ఈ అంశంపై బీమా అధికారులతో చర్చిస్తానని చెప్పారని తెలిపారు.

# సంక్షేమ గురుకుల పోస్టులకు నెలాఖరున నోటిఫికేషన్

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** తెలంగాణలోని సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతులు, సాధారణ గురుకులాల్లో టీచర్ పోస్టుల భర్తీకి రంగం సిద్ధమైంది. దీనికి సంబంధించి ఈ నెలాఖరు లోగా గురుకుల నియామక బోర్డు ఉద్యోగ భరీకి నోటిఫికేషన్లు జారీ చేయనుందని సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ అధికారులు వెల్లడించారు. గురుకులాల్లో అనుమతిం చిన 11,012 పోస్టులకు నోటిఫికేషన్లు జారీచేసి, రాత పరీక్ష నాటికి అదనంగా మంజూరు కానున్న మరికొన్ని పోస్టులకు అనుబంధ ప్రకట నలు ఇవ్వనున్నారు. ఇప్పటికే సంక్షేమ శాఖల గురుకుల విద్యాలయాల సం స్థలు ఉద్యోగ ప్రకటనల జారీకి అవసరమైన సమాచారాన్ని గురుకుల బోర్డుకు అందచేశాయి. మార్చి నెలాఖరుకు నోటిఫికేషన్లు జారీ చేసేందుకు అవసంమైన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రకటన వెలువడిననాటి నుండి రాత పరీక్ష నిర్వహణ తేదీకి మధ్య కనీసం నాలుగునెలల వ్యవధి ఉండాలని భావిస్తోంది.

# ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులతో సిటీ ట్రాఫిక్ చీఫ్ భేటీ




ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో జరిగిన భేటీలో పాల్గొన్న సిటీ ట్రాఫిక్ చీఫ్ గొట్టె సుధీర్‌బాబు

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ చీఫ్ గొట్టె సుధీర్‌బాబు నగరంలోని పలు కాలేజీలలో చదువుతున్న 400 మంది ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో శుక్రవారం భేటీ అయ్యారు. బేగంపేట్‌లోని ట్రాఫిక్ శిక్షణా కాలేజీలో జరిగిన వర్క్ స్టేషన్‌లో ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా సిటీ ట్రాఫిక్ చీఫ్ మాట్లాడుతూ ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు క్రమ శిక్షణతో శిక్షణ పూర్తి చేసుకుని దేశం గర్వించే విధంగా వుండాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విదా ్యర్థులు చురుకైన పాత్ర పోషించాలని కోరారు. దేశ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలలో ఏటా లక్షా 15 వేలకు పైగా మరణాలు సంభవిస్తున్నాయని, దీనివల్ల ఎన్నో వేల కుటుంబాలు తీరని క్షభను అనుభవిస్తున్నాయని, వీటిని నివారించాల్సిన అవసరం వుందని ఆయన తెలిపారు. ఇదే సమయంలో ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ట్రాఫిక్ నిర్వహణలో తాము పాలు పంచు కుంటామని తెలిపారు. ముఖ్యమైన సందర్భాలలో ట్రాఫిక్ నిర్వహణకు సంబంధించి తమ సేవలను వినియోగించుకోవాలని వారు కోరారు. దీనిపై స్పందించిన ట్రాఫిక్ చీఫ్ సుధీర్ బాబు ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ట్రాఫిక్ నిర్వహణలో పాలు పంచుకునేందుకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఇందుకుగానూ వారిని ఆయన అభినందించారు. ఈ స ందర్భంగా ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు ఆయన మెమెంటోలను అందించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ విభాగం అదనపు డిసిపి రంగారావు, ఎసిపి శంకర్‌రాజు, ఇన్‌స్పెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని కనెక్షన్లు ఉన్నా 100 యూనిట్ల ఉచిత విద్యుత్

### తమిళనాడు విద్యుత్ శాఖ మంత్రి సెంథిల్ బాలాజీ

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** ఎన్ని విద్యుత్ కనెక్షన్లు ఉన్నా వాటికి 100 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ వర్తిస్తుందని తమిళనాడు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు దీనికి సంబంధించి తమిళనాడు విద్యుత్ శాఖ మంత్రి సెంథిల్ బాలాజీ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2.6 కోట్ల మంది వినియోగదారులు తమ విద్యుత్ కనెక్షన్‌తో ఆధార్ నెంబరును అనుసంధానం చేశారన్నారు. ఇంకా 67 వేల మంది అనుసంధానం చేయాల్సి ఉందని తెలిపారు. వారి ఇళ్ల వద్దకే వెళ్లి విద్యుత్ కనెక్షన్లతో ఆధార్ అనుసంధానం చేసే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు వివరించారు. ఒకే ఆధార్ నెంబరుతో ఎన్ని విద్యుత్ కనెక్షన్లు ఉన్నా ఎటువంటి ఇబ్బందులు లేవన్నారు. కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ ప్రకటనను తప్పుగా అర్థం చేసుకుని ఒకే ఆధార్ నెంబరుతో ఎక్కువ కనెక్షన్లు కలిగిన వారికి వర్తించదనే ప్రచారం జరుగుతోందని, ఇది కరెక్టు కాదని స్పష్టం చేశారు. డీఎంకే ప్రభుత్వంలో 1.50 లక్షల మంది రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం 18 గంటలు పాటు నిరంతరాయంగా విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వం 24 గంటలు విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చి 12 గంటలు మాత్రమే సరఫరా చేసిందని ఆరోపించారు. వచ్చే ఏడాది వేసవి కాలం నుండి వ్యవసాయానికి 24 గంటల పాటు విద్యుత్ అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తేల్చిచెప్పారు. కాగా తమిళనాడులో వేసవి కారణంగా విద్యుత్ వినియోగం పెరుగుతుండటంతో ఈ నెల, ఏప్రిల్, మే నెలల్లో 1565 యూనిట్ల అదనపు విద్యుత్ పొందేందుకు టెండర్లు అహ్వానించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర అవసరాలను పరిగణలోకి తీసుకుని 2030 సంవత్సరానికల్లా విద్యుత్ ఉత్పత్తిని రెట్టింపు చేసేలా ప్రాజెక్టులు అమలు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.

# ఇన్‌ఫ్లుయెంజా వైరస్‌తో జాగ్రత్తగా ఉండాలి

### రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం
### ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** దేశంలోని ప్రజలు కరోనా నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న నేపథ్యంలో.. మరో వైరస్ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోంది. దేశంలో ఇప్పుడు ఇన్‌ఫ్లుయెంజా వైరస్ వ్యాప్తి కలవరపెడుతోంది. గత రెండు నెలలుగా దేశంలో ఈ వైరస్ కేసులు పెరుగుతుండటంతో ప్రజల్లో భయం పట్టుకుంది. ఇప్పటికే కర్ణాటక, హర్యానాలో ఒక్కొక్కరి చొప్పున మరణించడంతో ప్రజల్లో మరింత భయం మరింత పెరుగుతోంది. అయితే ప్రస్తుతం దేశంలో ఆందళన కలిగిస్తున్న ఇన్‌ఫ్లుయెంజా (హెచ్3ఎన్2) వైరస్‌తో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అయితే జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారులు చెబుతున్నారు. కొవిడ్ తరహాలోనే ఇన్‌ఫ్లుయెంజా వైరస్ లక్షణాలు ఉన్నట్టు భారత వైద్య పరిశోధన మండలి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఇటీవలనే వెల్లడించింది. దేశంలో ఈ ఇన్‌ఫ్లుయెంజా కేసులు గత రెండు, మూడు నెలలుగా పెరుగుతున్నాయని.. దీని కారణంగా అనేక మంది శ్వాసకోశ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారని వైద్యులు చెబుతున్నారు. హెచ్3ఎన్2 వైరస్‌తో బాధితులు ఆసుపత్రుల్లో చేరుతున్నారని వారు తెలిపారు. దేశ వ్యాప్తంగా ఇప్పటి వరకు 90కిపైగా ఇన్‌ఫ్లుయెంజా కేసులు నమోదైనట్లు సదరు వర్గాలు చెబుతున్నాయి. ఇన్‌ఫ్లుయెంజా వైరస్ మూలంగా జ్వరంతోపాటు తీవ్రమైన దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతాయని వైద్యులు చెబుతున్నారు. వాటితోపాటు గొంతునొప్పి, అలసట ఈ వైరస్ ప్రధాన లక్షణాలని చెబుతున్నారు. ఈ వైరస్ కారణంగా జ్వరం వస్తే 5 నుంచి 7 రోజుల్లో తగ్గిపోతున్నప్పటికీ.. దగ్గు మాత్రం సుమారు మూడు వారాల వరకు ఉంటుంది. వైరస్ కారణంగా ఆసుపత్రుల్లో చేరికలు తక్కువగా ఉన్నప్పటికీ.. జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని వైద్యులు చెబుతున్నారు. ఇప్పటికే కర్ణాటక రాష్ట్రంలో ఈ వైరస్ కారణంగా 82 సంవత్సరాల వృద్దుడు మరణించినట్టు ఆ రాష్ట్ర వైద్యాధికారి ప్రకటించారు. హర్యానాలోనూ ఒక వ్యక్తి మరణించినట్టు సమాచారం ఉన్నప్పటికీ అధికారికంగా ప్రకటించలేదు. దీంతో ఇన్‌ఫ్లుయెంజా వైరస్‌తో మరణాలు కూడా ప్రారంభమైన నేపథ్యంలో రాష్ట్రాలు ఈ వైరస్‌తో అప్రమత్తంగా ఉండాలని కేంద్రం సూచించింది. ప్రజల్లో ఈ వైరస్ ప్రభావంపై అవగాహన కల్పించాలని కూడా కేంద్రం రాష్ట్రాలకు సూచించింది.

# మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్రం ఆమోదించాలి

### తెలంగాణ ఎంప్లాయిూస్ అసోసియేషన్

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్రం ఆమోదించాలని తెలంగాణ ఎంప్లాయిూస్ అసోసియేషన్(టీఈఏ) డిమాండ్ చేసింది. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన దీక్షకు తమ సంపూర్ణ మద్ధతు తెలిపినట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చిలగాని సంపత్‌కుమార్ స్వామి, సెక్రటరీ జనరల్ జి నిర్మల తెలిపారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను కల్పించాలన్నారు. రాబోయే వేసవికాల సమావేశాలలోనే మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌కై బిల్లును ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కవిత ఒక రోజు దీక్షకు దేశవ్యాప్తంగా బీజేపీ మరియు కాంగ్రెస్ మినహాయించి మిగిలిన రాజకీయ పార్టీల నేతలు హాజరయ్యారని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందడం కొరకు మద్దతు ఇస్తామని పార్టీలు హామీ ఇచ్చాయని ఎమ్మెల్సీ కవిత చెప్పారని తెలిపారు. పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందే వరకు పోరాటం ఆగదని ఎమ్మల్సీ కవిత స్పష్టం చేశారని తెలిపారు. మహిళా బిల్లు ఆమోదం పొందాలని కోరుకుంటూ తాము తమ అసోసి యేషన్ తరపున దీక్షలో పాల్గొని మద్దతు తెలిపినట్టు సంపత్‌కుమార స్వామి స్పష్టంచేశారు.

# మహిళలపై పెరిగిపోతున్న హింస, అణచివేత




సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్

- ఫాసిజాన్ని తిప్పికొట్టాలి: ప్రొఫెసర్ హరగోపాల్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 10, ప్రభాతవార్త:** సామాజిక పునాదిలో పురుషాధిపత్యం, కులం, మతం ఆవహించి ఉండడం వల్ల మహిళలపై హింస, అణచివేత పెరిగిపోయాయని ప్రొఫెసర్ హరగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. స్త్రీని రెండోశ్రేణి పౌరురాలుగా మార్చుతున్నారని, కింది కులంపై ఆధిపత్య దాడిని ప్రశ్నించడం మొదలైందని, అయితే ఈ మధ్యస్థ కులాల వల్ల కింది కులాలపై ఆధిపత్యంతోపాటు దళితులపై దాడులు జరుగుతున్నాయని అన్నారు. మధ్యస్థ కులాలు నేడు బిజెపికి పునాదిగా మారాయని, ఈ కులాలు కిందవైపు వస్తే మార్పు వస్తుందనీ, పైకి వెళితే ఫాసీజం వస్తుందన్నారు. ప్రగతి నిరోధకమంటేనే ఫాసీజం వైపు ప్రయాణమని అన్నారు. 1992లో రథయాత్ర చేసి వేలాది మందిని మతకలహాల్లో హత్య చేశారని, బాబ్రీ మసీదును విధ్వంసం చేశారని, గుజరాత్‌లో వేలాది మందిపై 76 గంటలపాటు వీరవిహారం చేసి హత్యకు పూనుకున్నారన్నారు. సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రాయల సుభాష్‌చంద్రబోస్ 7వ వర్ధంతి సందర్భంగా 'భారతదేశం-ఫాసిస్టు ప్రమాదం' అనే అంశంపై స్మారకోపన్యాసాలు నిర్వహించారు. సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు కె.రమ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సును ప్రారంభించిన ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ సమాజంలో అన్ని రంగాలలపై జరిగే దాడిని, ప్రమా దాన్ని గుర్తించకపోతే 2024లో మోడీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే వారు రచించు కున్న కొత్త రాజ్యాంగం అమలులోకి వస్తుందని, అదే అమలైతే దేశంలో ఫాసీజమే చూస్తామ న్నారు. అందుకే ఐక్యంగా, దృఢంగా, విశాల ప్రాతిపదికపై పోరాడాలని, ఫాసీజాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్ మాట్లాడుతూ ఫాసీజం అనేది 100 సంవత్సరాల కింద యూరోప్‌లో పుట్టి వినాశనాన్ని చేసిందని అన్నారు. 1922లో ఇటలీలో పుట్టి, జర్మనీకి వ్యాపించిందని, ఈ ఫాసీజం 60 లక్షల మందిని ఊచకోచ కోసిందని అన్నారు. పాత్రికేయులు కె.శ్రీనివాస్, అఖిలభారత విద్యాహక్కుల వేదిక నేత రమేశ్ పట్నాయక్, సామాజిక విశ్లేషకులు దేవకి, రచయిత సతీష్‌చందర్, భార్గవ, సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న కొల్లేటి దామోదర్‌గుప్తా, శంకరనారాయణ, కళావిఎస్. జనార్ధనమూర్తి తదితరులు

# ధార్మిక సంస్థలను పరిరక్షించిన కృష్ణదేవరాయలు

### కొల్లేటి దామోదర్‌గుప్తా

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 10, ప్రభాతవార్త:** హిందూధర్మ సంస్కృతులను రక్షించి అభివృద్ధిచేసి సామాజిక జనజీవనం సుఖంగా సాగేలా పరిపాలించి జీవితాన్ని సార్థకం చేసుకున్న మహనీయుడు శ్రీకృష్ణదేవ రాయలు అని తెలంగాణ పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్తా అన్నారు. శుక్రవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళావేదికలో 'శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో' కార్యక్రమం గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ప్రముఖ సాహితీవేత్త శ్రీకృష్ణ దేవరాయల స్మరణీయోదయం' కార్యక్రమంలో భాగంగా జరిగిన సభకు ముఖ్యఅతిథిగా కొల్లేటి దామోదర్ గుప్తా హాజరై ప్రసంగించారు. తెలుగు అదేల అన్న దేశంబు తెలుగు, ఏను తెలుగు వల్లభుండ అని తెలుగు భాషాభిమానిగా దేశభాషలందు తెలుగు లెస్సగా పేర్కొన్న శ్రీకృష్ణదేవ రాయలు ఆ భాషకు పట్టం కట్టారని అన్నారు. రాయల వారు తాను చేసిన అనేక యుద్ధాలకు, ప్రజలు సంఘటితశక్తిగా రూపొందడానికి ప్రధానకారణం ధార్మికశక్తియే అని గ్రహించి ధార్మిక సంస్థల సంరక్షణ కోసం రాజ్యమంతటా జాగృతిని కలిగించారన్నారు. రాజ్యాన్ని ప్రజారంజకంగా పరిపాలించారన్నారు. హాస్యవధాని శంకరనారాయణ మాట్లాడుతూ పెద్దన రాసిన మనుచరిత్రను అంకితం తీసుకుని స్వయంగా ఆముక్తమాల్యద అనే ప్రబంధాన్ని రచించారని, 21 సంవత్సరాలపాటు రాజ్య పరిపాలన చేసి దక్షిణభారతదేశ చరిత్రక్ష అత్యంత క్లిష్టసమయంలో హిందూధర్మ పరిరక్షణకు ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు తిరుమాణి చంద్రశేఖర్, సంఘసేవకులు ఎస్.కల్యాణ్, గానసభ పాలకమండలి సభ్యుడు బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష ప్రభుత్వాలను కూల్చడానికి కేంద్రం కుట్రలు

- దేశంలో నయా హిట్లర్ పాలన సాగుతోంది
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు




శుక్రవారం హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూంభవన్‌లో నిర్వహించిన రాష్ట్ర సమితి సమావేశాల్లో మాట్లాడుతున్న అజీజ్‌పాషా

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోని ప్రభుత్వాలను ఎలా కూలగొట్టాలని కుట్ర చేస్తోందని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. బీజేపీకి ఎంత సేపు ఆప్ ప్రభుత్వాన్ని ఎలా కూలగొట్టాలి, తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎలా కూలగొట్టాలని చూస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చే కుట్రలో సీబీఐని, ఇడిని, ఇతర నిఘా సంస్థలను చివరకు న్యాయవ్యవస్థను ఎలా ఉపయోగించాలనే చూస్తోందని మండిపడ్డారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం ముగ్దూం భవన్‌లో రాష్ట్ర సమితి సమావేశాలు ప్రారంభమయ్యాయి. మందా పవన్ అధ్యక్షతన ప్రారంభమైన సమావేశాలు నేడు (శనివారం) కూడా కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ దేశంలో నయా హిట్లర్ పాలన కొనసాగుతోందన్నారు. ఇటువంటి దుర్మార్గమైన పాలన దేశంలో గతంలో ఎన్నడూ లేదన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన 9 ఏళ్లల్లో ఒక్క బీజేపీ వ్యక్తినైనా అవినీతి ఆరోపణలపై అరెస్ట చేశారా? అని ప్రశ్నించారు. ఎవరినైనా అరెస్టు చేస్తే చూపించాలని సవాల్ విసిరారు. మనీ లాండరింగ్ ఇతర కేసుల్లో 51 మంది బీజేపీ ఎంపీలపై ఆరోపణలు వచ్చాయని.. 78 మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదులు వచ్చాయని గుర్తు చేశారు. వారిలో ఏ ఒక్కరిపైనైనా విచారణ జరిపారా? అరెస్టు చేశారా? అని ప్రశ్నించారు. గతంలో రూ. 90 కోట్లు కూడా లేని బోఫోర్స్ కుంభకోణంలో రాజీవ్‌గాంధీ ప్రభుత్వాన్ని కూలగొట్టి విపి సింగ్ అధికారంలోకి వచ్చారని గుర్తు చేశారు. అలాగే 2జీ స్పెక్ట్రమ్ విధానాల మార్పు అయినప్పటికీ, దానిని కుంభకోణంగా బీజేపీ పెద్దఎత్తున ప్రచారం చేసి మన్మోహన్‌సింగ్ ప్రభుత్వాన్ని కూల్చేసిందని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు భారత దేశంలో లక్షల కోట్ల కుంభకోణాలు జరుగుతున్నాయన్నారు. అదానీ పేరుతో రూ. 13 లక్షల కోట్ల కుంభకోణం, విజయ్ మాల్యా, లలిత్‌మోడీ తదితరులు కుంభకోణాలు వచ్చినా ఎవరిపై విచారణలు చేసి అరెస్టులు చేయడం లేదని మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పేదలను కొట్టి పెద్దలకు మేలు చేసేలా ఉన్నాయని విమర్శించారు. పేదలకు ఇచ్చే సబ్సిడీ రూ. 5 లక్షల కోట్లు కాగా.. ఈ ఏడాది దానిని కాస్త రూ. 3 లక్షల కోట్లకు కుదించారని తెలిపారు. పేదలు జీఎస్టీ కింద రూ. 18 లక్షల కోట్లు చెల్లిస్తుండగా.. వారికి సబ్సిడీల పేరుతో ఇచ్చేది మాత్రం కేవలం రూ. 5 లక్షల కోట్లు ఇచ్చే వారన్నారు. కార్పొ రేట్ పన్నులు 30 శాతం నుంచి 22 శాతానికి తగ్గించారని గుర్తు చేశారు.

# ముగిసిన ఆసీస్ తొలి ఇన్నింగ్స్



## 480 పరుగులకు ఆలౌట్

**అహ్మదాబాద్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ నాలుగో టెస్టుమ్యాచ్‌లో ఆసీస్ తొలి ఇన్నింగ్స్ ముగిసింది. ఉస్మాన్ ఖవాజా 180 పరుగులతో చెలరేగాడు. కామెరూన్‌గ్రీన్ 114 పరుగులతో ఇద్దరూ సెంచరీలు బాదారు. భారత్ ఇక తన తొలి ఇన్నింగ్స్ ప్రారంభించింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 480 పరుగులకు ఆలౌట్ అయింది. తర్వాత ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా రెండోరోజు ఆటముగిసే సమయానికి వికెట్ నష్టపోకుండా 36 పరుగులుచేసింది క్రీజులో రోహిత్‌శర్మ 17, శుభమన్‌గిల్ 18 పరుగులతో ఉన్నారు. దీనితో ఆసీస్ కంటే 444 పరుగులు వెనకబడింది. మూడోరోజు పూర్తిగా బ్యాటింగ్‌చేస్తేనే భారత్‌కు ఎలాంటి ఇబ్బందిరాదు. ఆసీస్‌మాదిరిగా టీమిండియా బ్యాటర్లు రాణించాలి. ఉస్మాన్‌తోపాటు గ్రీన్‌కూడా ఈ మ్యాచ్‌లో సెంచరీలు బాదారు. బ్యాటింగ్‌కు పిచ్ అనుకూలంగా మారడంతో ఆసీస్ బ్యాటర్లు చెలరేగారు. ఓవర్‌నైట్ స్కోరు 255/4తో కలిపి రెండోరోజు ఆటను ప్రారంభించిన ఆసీస్ తొలి సెషన్‌లో ఒక్క వికెట్ కూడా ఇవ్వలేదు. ఈ క్రమంలోగ్రీన్‌కూడా టెస్టుల్లో తొలిసెంచరీని పూర్తిచేసాడు. ఇద్దరూ కలిసి ఐదో వికెట్‌కు ఏకంగా 208 పరుగులుజోడించారు. రవిచంద్రన్ అశ్విన్ 91/6 విజృంభించి వికెట్లు తీసాడు. కామెరూన్ గ్రీన్‌తో పాటు విలియమ్ క్యారీకూడా వెనువెంటనే పెవిలియన్‌కు చేరాడు. తర్వాత వచ్చిన స్టార్క్ కాసేపు అడ్డుగా నిలిచినా అశ్విన్ దెబ్బకు క్రీజును వీడాడు. తొలి ఓవర్‌నుంచి ఆసీస్ ఇన్నింగ్స్‌ను నడిపించిన ఉస్మాన్ ఖవాజా ఎట్టకేలకు అక్షర్‌పటేల్‌కు వికెట్ సమర్పించుకున్నాడు. డిఆర్‌ఎస్‌కువెళ్లిమరీ టీమిండియా ఫలితం రాబట్టింది. దీనితో 208 పరుగులకు ఎనిమిది వికెట్లను ఆసీస్‌కోల్పోయింది. మరో రెండు వికెట్లు తీసి ఆసీస్ జట్టును సత్వరమే ఆలౌట్‌చేద్దామని భావించిన భారత్‌కు టాడ్ మర్ఫీ 41, లయన్ 34 పరుగులతో అంతుబట్టనివిధంగా చెలరేగారు. వీరిద్దరూ తొమ్మిదో వికెట్‌కు 70 పరుగులుజోడించారు. అశ్విన్ బౌలింగ్‌లో మర్ఫీ వికెట్లముందు చిక్కాడు. చివరిలో లయన్‌కూడా అశ్విన్ బౌలింగ్‌లోనే విరాట్‌కోహ్లీ చేతికి క్యాచ్‌ఇచ్చి పెవిలియన్‌కు చేరడంతో ఆసీస్ తొలి ఇన్నింగ్స్ ముగిసింది. భారత బౌలర్లలో అశ్విన్ ఆరు, షమీ, జడేజా, అక్షర్ చెరో వికెట్‌తీసారు.




## ముంబయి ఇండియన్స్‌కు కొత్త జెర్సీ

**ముంబయి:** ఐపిఎల్ మాజీ ఛాంపియన్ ముంబయి ఇండియన్స్ వచ్చే ఐపిఎల్‌నుంచి కొత్త అవతారంలో దర్శనమిస్తున్నది. ఈ ఏడాది మరికొన్ని రోజుల్లో ఐపిఎల్ 2023 ప్రారంభం కానున్న తరుణంలో ఈక్యాష్‌రిచ్‌లీగ్ 16వ సీజన్‌కు ముందు ముంబై జట్టు తమ జెర్సీని మార్చేయాలని నిర్ణయించింది. అధికారిక ట్వీట్‌చేస్తూ తమ కొత్త జెర్సీ డిజైన్‌ను కూడా షేర్‌చేసింది. పాత బ్లూ, గోల్డ్ డిజైన్‌నుంచి మరీ డీవియేట్ కాకుండా ముంబయి ఫ్రాంచైజీ కొత్తజెర్సీని డిజైన్‌చేసింది. జెర్సీపై డార్క్, లైట్‌బ్లూ కలయికపైగోల్డ్ కలర్‌గీతలు కనిపిస్తున్నాయి. కొత్త జెర్సీతో అయినా తమ అదృష్టం మారుతుందని ముంబయి భావిస్తోంది. గత ఏడాది ఆడిన 14 మ్యాచ్‌ల్లోనే ముంబయి ఇండియన్స్ కేవలం నాలుగు మ్యాచ్‌లు మాత్రమే గెలిచింది. పాయింట్లపట్టికలో అట్టడుగు భాగాన నిలిచింది. ఇప్పటివరకూ ఐదు ఐపిఎల్ ట్రోఫీల్లో నెగ్గిన ముంబయి ఫ్రాంచైజీ ఈ సారి బలంగానే కనిపిస్తోంది. దానికితోడు రోహిత్, సూర్యకుమార్‌యాదవ్ తదితరులు మంచి ఫామ్‌లో ఉన్నారు. దీనితో తమ ఆరోట్రోఫీ ఖాయం అన్న ధీమాతో జట్టు ఉంది. జట్టులో పేసర్‌బుమ్రా ఈ ఏడాది ఐపిఎల్‌కు రాలేకపోతున్నాడు. వెన్నునొప్పికి శస్త్రచికిత్స చేసారు. ఆరునెలలపాటు ఆటకు దూరం అవుతున్న బుమ్రాతోపాటు రిచర్డ్సన్‌కూడా గాయంతో ఈసీజన్‌కు దూరం అయినట్లు ఆసీస్‌క్రికెట్‌బోర్డు తెలిపింది. కనీసం ఆరువారాలపాటు ఆటకు దూరంగా ఉంటాడని సమాచారం. తొలిమ్యాచ్‌లో ఆర్సీబీని ఢీకొట్టనున్న ముంబయి ఇండియన్స్ కొత్త జెర్సీతో హడావిడిచేయనున్నది.

## ఆసీస్ కెప్టెన్‌కు మాతృవియోగం



**సిడ్నీ:** ఆస్ట్రేలియా జట్టు కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ ఇంట విషాదం చోటుచేసుకుంది. ఆతని తల్లి మరియా కమిన్స్ కన్నుమూసారు. భారత్‌లో జరుగుతున్న బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో తొలిరెండు టెస్టుల్లో ఆస్ట్రేలియా ఓడిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌ల తర్వాత మూడో టెస్టులో కమిన్స్ ఆడలేదు. తల్లికి అనారోగ్యంతో స్వదేశం వెళ్లాడు. ఆమెపరిస్థితి విషమించడంతో నాలుగోటెస్టుకు కూడా తిరిగి రాలేదు. ఈసమయంలోనే కమిన్స్ తల్లి మరణించింది. ఈక్రమంలోనే నాలుగో టెస్టు రెండోరోజున ఆసీస్ ఆటగాళ్లందరూ చేతికి నల్లటి ఆర్మ్‌బ్యాండ్ ధరించి ఆడతారని ఆసీస్ క్రికెట్‌బోర్డు వెల్లడించింది. మరియాకమిన్స్ మరణవార్త తెలిసి మేం చాలా బాధపడుతున్నాం. ఆస్ట్రేలియా క్రికెట్‌జట్టుతరపున ప్యాట్‌కమిన్స్, ఆతని కుటుంబం, స్నేహితులకు మా సంతాపం తెలుపుతున్నట్లు ప్రకటించింది. బిసిసిఐ కూడా మరియా మరణవార్తపై స్పందించింది. భారత క్రికెట్ తరపున మరియా మరణంపై చాలా బాధపడుతున్నాం. ఈ కష్టకాలంలో ప్యాట్ ఆతని కుటుంబానికి మా సానుభూతి అని ట్వీట్‌చేసింది. కొంతకాలంగా బ్రెస్ట్ క్యాన్సర్‌తో మరియా బాధపడుతున్నది. ఇటీవలి కాలంలో పరిస్థితి మరింత దిగజారడంతో ఆమె ఆసుపత్రి పాలయింది. ఈ క్రమంలోనే భారత్‌లోజరుగుతున్న బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీనుంచి అర్థాంతరంగా ప్యాట్‌కమిన్స్ స్వదేశానికి వెళ్లాడు. ఇపుడు నాకుటుంబంతో ఉండటమే ముఖ్యం అనుకుంటున్నా. ఆస్ట్రేలియా క్రికెట్‌బోర్డు, జట్టునుంచి నాకు లభించిన మద్దతుకు కృతజ్ఞతలు నాపరిస్థితిని అర్థంచేసుకున్నందుకు ధన్యవాదాలు అన్ని కొన్నిరోజులక్రితం ప్యాట్‌కమిన్స్ తెలిపాడు.

## క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటించిన ఆసీస్ స్టార్ ఓపెనర్



**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా వెటరన్ బ్యాటర్ షాన్ మార్ష్ ఫస్ట్‌క్లాస్‌క్రికెట్, అంతర్జాతీయ వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇకపై ఆతడు కేవలం టి20 క్రికెట్‌లో మాత్రమే కొనసాగనున్నాడు. 39 ఏళ్ల మార్ష్ 2001లో వెస్ట్రన్ ఆస్ట్రేలియా తరపున ఫస్ట్‌క్లాస్ అరంగేట్రం చేసాడు. 2022లోప్రతిష్టాత్మక షెఫీల్డ్ ట్రోఫీని సారథిగా వెస్ట్రన్ ఆస్ట్రేలియాకు మార్ష్ అందించాడు. లిస్ట్ ఎ కెరీర్‌లో 177 మ్యాచ్‌లు ఆడిన మార్ష్ 44.45 సగటుతో 7158 పరుగులుచేసాడు.

26 ఏళ్ల ఫస్ట్‌క్లాస్‌కెరీర్‌లో వెస్ట్రన్ ఆసీస్‌కు ఎన్నో విజయాలను షాన్ అందించాడు. ఇక షాన్ అంతర్జాతీయ కెరీర్‌పరంగాచూస్తే ఆస్ట్రేలియా తరపున 38 టెస్టులు, 73 వన్డేలు,15టి20ల్లో పాల్గొన్నాడు. 2019లోనే టెస్టుక్రికెట్‌కు మార్ష్ గుడ్‌బై చెప్పాడు. టెస్టుల్లో ఆతడు 32.32 సగటుతో 2265 పరుగులు సాధించాడు. ఆతడి టెస్టు కెరీర్‌లో ఆరుసెంచరీలు పది అర్థశతకాలు ఉన్నాయి. అదేవిధంగా వన్డేల్లో 2773 పరుగులు, టి20ల్లో కేవలం 255 పరుగులు మాత్రమే మార్ష్‌చేసాడు. కాగా షాన్ మార్ష్‌సోదరుడు మిచెల్‌మార్ష్ ప్రస్తుత ఆస్ట్రేలియా జట్టులో కీలక సభ్యుడుగా కొనసాగుతున్నాడు.

## కొత్తజెర్సీతో గుజరాత్ టైటాన్స్



**అహ్మదాబాద్:** ఐపిఎల్ గత సీజన్ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్‌కూడా ఈసారి కొత్త జెర్సీతో సిద్ధం అవుతోంది. తమ కొత్తజెర్సీని కూడా సోషల్‌మీడియాలోప్రకటించింది. టీమిండియా స్టార్‌క్రికెటర్ హార్థిక్ పాండ్యా అద్భుత కెప్టెన్సీతో ఐపిఎల్ 2022లో గుజరాత్ అద్భుతంగా రాణించింది. ఫైనల్‌లో సంజూశాంసన్ నేతృత్వంలోని రాజస్థాన్ రాయల్స్‌తో తలపడి ట్రోఫీ నెగ్గింది. అదేజోరులో ఈ ఏడాదికూడా సిద్ధం అవుతోంది. ఈ క్రమంలోనే కొత్త జెర్సీని విడుదలచేసింది. తమ పాత బ్లూజెర్సీకే చిన్నచిన్న మార్పులుమాత్రమే చేసి విడుదలచేసింది. మా జెర్సీలో స్టార్‌పెట్టుకున్నందుకు గర్వంగా ఉంది. అందరూ ప్రేమించే జెర్సీ మా గెలిచే స్వభావాన్ని ప్రతిబింబించేలా ఉందని ఈ జెర్సీ విడుదలను చూడండి అంటూ గుజరాత్ టైటాన్స్ ఒక విడియోను సోషల్‌మీడియాలో షేర్‌చేసింది. గత ఏడాది ఐపిఎల్‌లో సూపర్‌గా రాణించిన గుజరాత్ వరుస విజయాలతో మొదటిగా నాకౌట్స్‌లోకి వచ్చింది. ఆడిన 14 మ్యాచ్‌ల్లో 10మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. తర్వాత తొలి క్వాలిఫయర్‌లో రాజస్థాన్‌ను ఓడించి ఫైనల్‌చేసింది. ఫైనల్‌లో మరోసారి రాజస్థాన్‌తో తలపడింది. ఈ మ్యా చ్‌లోట్రోఫీ గెలిచి తమ తొలిసీజన్‌లోనే ట్రోఫీ నెగ్గి చరిత్రసృష్టించింది. ఈ సీజన్తర్వాత భారత జట్టులోకూడా హార్థిక్ పాండ్యాకు కెప్టెన్‌గా గుర్తింపు లభించింది. ఈ క్రమంలోనే భారత జట్టులో రోహిత్ లేనపుడు టి20 కెప్టెన్‌గాకూడాకొనసాగాడు.


# 8యేళ్ల తర్వాత భారత్‌లో పెరిగిన బాండ్ల రాబడులు

**న్యూఢిల్లీ, మార్చి 10:** ప్రపంచవ్యాప్తంగా అదుపులోకి రాని ద్రవ్యోల్బణం కారణంగా దేశాలకు ఇబ్బందులు రోజురోజుకూ పెరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంగా సెంట్రల్ బ్యాంకులు చేపడుతున్న చర్యలు పూర్తిస్థాయిలో అనుకున్న ఫలితాలను ఇవ్వటం లేదు. ఇప్పటికే ప్రపంచంలోని అగ్రరాజ్యాలు ఆర్థిక మాంద్యం సుడిగుండంలో చిక్కుకున్నాయి. కొన్ని చిన్న దేశాలు కూడా ఇరుకున్నాయి. ప్రస్తుతం పరిస్థితులను చూస్తుంటే ఇండియా కూడా ఆర్థిక మాంద్యంలోకి జారుకుంటుందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. దీనికి సంబంధించిన సంకేతాలు మనకు అదే విషయాన్ని చెబుతున్నాయి. మే 2015 తర్వాత మొదటిసారిగా భారత్ బాండ్ ఈల్డ్ కర్వ్ ఇన్వర్ట్ కావడం ఇదే విషయాన్ని సూచిస్తోంది. 364 రోజుల ట్రెజరీ బిల్లు కటాఫ్ ఈల్డ్ క్లుప్తంగా బెంచ్‌మార్క్ 10 సంవత్సరాల బాండ్ కంటే ఎక్కువ పెరగడం ఇప్పుడు ఆర్థికవేత్తలను ఆందోళనలోకి నెడుతోంది. ఇది ఆర్థిక మాంద్యం రావడానికి ముందు కనిపించే ఒక కీలక సంకేతం. మే 2015లో యేడాది కాల పరిమితి బాండ్ 10 సంవత్సరాల బాండ్ కంటే ఎక్కువగా ట్రేడ్ అయింది. తాజాగా ఆర్‌బిఐ 364 రోజుల నోట్లను 7.48 శాతం వడ్డీ రేటుకు విక్రయించింది. అయితే 10 సంవత్సరాల బెంచ్‌మార్క్ బాండ్ రాబడి 7.26 శాతంగా ఉంది. 2032 బాండ్ ఈల్డ్ గరిష్టంగా 7.4728 శాతానికి చేరి 7.4547 శాతం రేటు వద్ద ముగిసింది. అక్టోబరు 2018 నుంచి ఇది అత్యధిక రేటు కావడం మార్కెట్‌లో ఆందోళనలకు కారణంగా మారింది. తక్కువ కాలం బాండ్లపై వడ్డీ రాబటి దీర్ఘకాలిక బాండ్ల కంటే ఎక్కువగా ఉన్నట్లయితే దానిని బాండ్ ఈల్డ్ కర్వ్ ఇన్వెర్షన్ అని అన్నారు. ప్రస్తుతం హెచ్చరికలను చూస్తుంటే భారతదేశం ఆర్థిక మాంద్యంలోకి జారుకుంటుందా అని చాలా మంది సామాన్యులు ఆందోళనకు గురవుతున్నారు. అయితే ట్రెజరీ బిల్లుల అమ్మకాలపై ఊహించిన దానికంటే ఎక్కువ కట్ ఆఫ్‌ల కారణంగా భారత దేశంలో ఇన్వెర్షన్ జరిగింది. ఇది బ్యాంకింగ్‌వ్యవస్థలో లిక్విడిటీ లోటు కారనంగా ప్రేరేపించబడిందని తెలుస్తోంది. లిక్విడిటీలో ఈ క్షీణత కారణంగా ఈల్డ్ కర్వ్ ఇన్వెర్షన్ ధోరణి మరికొంతకాలం కొనసాగే అవకాశం నిపుణుల అంచనా.




## హెచ్‌సిఎల్‌కి ప్రపంచ స్థాయి గుర్తింపు

**ముంబై, మార్చి 10:** దేశీయ టెక్ కంపెనీలు అభివృద్ధిలో దూసుకు పోతున్నాయి. అంతర్జాతీయ శ్రేణిలో సత్తా చాటుతున్నాయి. టిసిఎస్, ఇన్ఫోసిస్‌లు అగ్ర సంస్థలుగా వెలుగొందుతుండగా, తాజాగా హెచ్‌సిఎల్ కూడా ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందినట్లు సిఇఒ విజయ కుమార్ వెల్లడించారు. క్లయింట్లు, వినియోగదారులు, పెట్టుబడిదారుల ప్రయోజనాలు కాపాడేందుకు తాము అత్యధిక ప్రాముఖ్యత ఇస్తున్నట్లు చెప్పారు. పర్యావరణ, సామాజిక, పాలనలో బలమైన పనితీరు కనబరుస్తూ హెచ్‌సిఎల్ రికార్డు సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన పరిశోధన, రేటింగ్ ఏజెన్సీలచే మంచి గుర్తింపు పొందింది. ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ద్వారా ఈ మేరకు కంపెనీ ప్రకటించింది. కార్పొరేట్ సుస్థిరతను అమలు చేయడంలో సాధించిన గణనీయమైన పురోగతికి ఇది నిదర్శనమని పేర్కొంది. సాఫ్ట్‌వేర్, సేవల విభాగంలో హెచ్‌సిఎల్‌టెక్‌ని సిఎస్‌జి లీడర్‌గా ఎంఎస్‌సిఐ రేటింగ్ ఇచ్చింది. 8,500 కంపెనీలు పరిశ్రమ ఇఎస్‌సికి అనుగుణంగా ఉన్నాయా అని పరిశోధించి, రిస్క్‌లను బహిర్గతం చేసింది. నష్టాల నిర్వహణ సామర్థ్యాన్ని అంచనా వేసింది. లీడర్, యావరేజ్, లాగార్డ్‌గా రేటింగ్‌లను విభజించింది. కాగా ఈ యేడాది ఎఎ రేటింగ్‌తో హెచ్‌సిఎల్ అగ్రగామి సంస్థగా గుర్తించబడింది. గతేడాది ఎతో పోలిస్తే గణనీయమైన వృద్ధి సాధించినట్లు వెల్లడించింది. హెచ్‌సిఎల్ టెక్‌ని ఇండస్ట్రీ మూవర్‌గా ఎస్‌అండ్‌పి గ్లోబల్ సస్టైనబిలిటీ ఇయర్‌బుక్ 2023 గుర్తించింది. స్థిరమైన వ్యాపార పద్ధతులను ప్రదర్శించిన ప్రముఖ కంపెనీల జాబితాను ఈ సంస్థ నివేదిస్తుంది. 2023 ఎడిషన్ కోసం, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 61 పరిశ్రమల్లోని 7,800 సంస్థలను ఎస్‌అండ్‌పి విశ్లేషించింది. కఠినమైన కార్పొరేట్ సస్టైనబిలిటీ అసెస్‌మెంట్ ఫ్రేమ్‌వర్కుపై దాని రేటింగ్ ఆధారపడి ఉంటుంది.




## రికార్డులు సృష్టిస్తున్న వాల్‌మార్ట్

**న్యూఢిల్లీ, మార్చి 10:** అమెరికాకు చెందిన రిటైల్ వ్యాపార దిగ్గజం వాల్‌మార్ట్. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో ఈ సంస్థ తన వ్యాపారాలను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో కంపెనీ దేశీయ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌ను కొనుగోలు చేయడంతో భారీ విస్తరణ ప్రణాళికలకు శ్రీకారం చుట్టింది. అమెరికా బయట వాల్‌మార్ట్ అతిపెద్ద మార్కెట్‌గా చైనా ఉంది. అయితే ప్రస్తుతం దీనిని అధిగమించడానికి భారత్ సిద్ధంగా ఉందని వాల్‌మార్ట్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జాన్ డేవిడ్ రైనీ వెల్లడించారు. వాల్‌మార్ట్ యాజమాన్యంలోని ఫ్లిప్‌కార్ట్, ఫోన్‌పే ఉత్తేజకర మైన అవకాశాలు దేశంలో పెద్ద మార్కెట్ వాటాను కలిగి ఉన్నాయని వెల్లడించారు. ఈ యేడాది చైనాను అధిగమించి భారతదేశం ప్రపంచం లోనే అతిపెద్ద మార్కెట్‌గా అవతరిస్తుందని తాను నమ్మకంతో ఉన్నానని రైనీ వెల్లడించారు. ఇది భవిష్యత్తులో నిజంగా మంచి అవకాశమని ఆయన తెలిపారు. రానున్న కాలంలో కంపెనీకి ఆదాయ వృద్ధి చాలా వరకు ఫ్లిప్‌కార్ట్ నుంచి వస్తుందని అన్నారు. ఫిబ్రవరిలో పోస్ట్-ఎర్నింగ్ కాల్‌లో ఎగ్జిక్యూటివ్ పేర్కొన్న తర్వాత రైనీ చేశారు. చైనా గతంలో వాల్‌మార్ట్‌కు అతిపెద్ద విదేశీ మార్కెట్‌గా ఉంది. కంపెనీ ఇక్కడ 365 రిటైల్ యూనిట్లను కలిగి ఉంది. అయితే బిసిజి-ఆర్‌ఎఐ నివేదిక ప్రకారం, భారతదేశ రిటైల్ పరిశ్రమ యేడాదికి 10శాతం చొప్పున వృద్ధి చెందుతోందని వెల్లడైంది. ఇది 2023 నాటికి ఏకంగా రెండు లక్షల కోట్ల డాలర్లకు చేరుకుంటుందని వారు అంచనాలు వేశారు. కంపెనీ కేవలం భౌతిక స్టోర్లలో మాత్రమే కాకుండా ఆన్‌లైన్ స్టోర్‌లలో పురోగతి కనిపిస్తోంది. అయితే వాల్‌మార్ట్ నాల్గవ త్రైమాసికంలో నిర్వహణ ఆదాయం 72శాతం మేర తగ్గి 300 మిలియన్ డాలర్లకు పడిపోయింది.




## 18యేళ్ల తర్వాత ఐపిఒకు టాటా టెక్ !

### వాణిజ్యం

**ముంబై, మార్చి 10:** టాటా మోటార్స్ అనుబంధ సంస్థ టాటా టెక్నాలజీస్ పబ్లిక్ ఇష్యూకు రాబోతోంది. ఈ మేరకు సెబీకి ప్రాథమిక పత్రాలు సమర్పించింది. టాటా మోటార్స్ సహా మరో ఇద్దరు ఇన్వెస్టర్లు 23.6శాతం వాటాను విక్రయించేందుకు సిద్ధమయ్యారు. 2004లో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌ను పబ్లిక్ ఇష్యూకు తెచ్చిన టాటా గ్రూప్ 18 యేళ్ల తర్వాత మళ్లీ మరో సంస్థను ఐపింకు తీసుకొస్తోంది. ఐపిఒ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ కిందే జరగనుంది. టాటా మోటార్స్ 8,11,33,706 షేర్లు, ఆల్ఫా టిసి హోల్డింగ్స్ 97,16,853 షేర్లు, టాటా కేపిటల్ గ్రోత్ ఫండ్ 48,58,425 షేర్లను వదులుకునేందుకు సిద్ధమయ్యాయి. ఈ ఐపిఒ ద్వారా ఎంత మొత్తం నిధులను సమీకరించాలనుకుంటున్నది మాత్రం తెలియరాలేదు. ఇటీవలి టాటా టెక్ బైబ్యాక్ ప్రకారం కంపెనీ విలువను రూ.16,080 కోట్లుగా అంచనా వేశారు. దాని ప్రకారం, తాజా ఐపిఒ పరిమాణం రూ.3,800 కోట్ల వరకు ఉండొచ్చునని సమాచారం. జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, బిఒఎఫ్ఎ సెక్యూరిటీస్, సిటీ గ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా ఈ ఐపిఒకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. టాటా టెక్నాలజీస్ ఒక ప్రొడక్ట్ ఇంజినీరింగ్, డిజిటల్ సేవల సంస్థ. సిఇఒ వారెన్ హ్యారిస్ నేతృత్వం వహిస్తున్న ఈ సంస్థలో 11వేల మంది పనిచేస్తున్నారు. టాటా మోటార్స్, జాగ్వార్ ల్యాండ్‌రోవర్ సహా టాటా గ్రూప్‌లోని ఇతర సంస్థలకు ఇది ప్రధానంగా సేవలందిస్తోంది. టాటా టెక్నాలజీస్‌లో 2022 మార్చి 31 నాటికి టాటా మోటార్స్‌కు 72.48 శాతం వాటా ఉంది. ఆల్ఫా టిసి హోల్డింగ్స్, టాటా కేపిటల్ గ్రోత్ ఫండ్‌లకు వరుసగా 8.96శాతం, 4.48శాతం చొప్పున వాటాలున్నాయి. టాటా మోటార్స్ ఫైనాన్స్, టాటా ఎంటర్‌ప్రైజెస్, ఓవర్సీస్, జెడ్రా కార్పొరేట్ సర్వీసెస్, ప్యాట్రిక్ రేమాన్ మెక్‌గోల్డ్‌రిక్ సంస్థలకు మిలిగిన వాటాలున్నాయి.




## భారీ నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 10:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండో రోజూ నష్టపోయాయి. ఉదయం భారీ నష్టాలతో ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా అదే బాటలో పయనించాయి. బ్యాంకింగ్, స్థిరాస్తి రంగాల షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తాయి. మరోవైపు అధిక వెయిటేజీ ఉన్న హెచ్‌డిఎఫ్‌సి జంట షేర్లు, రిలయన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎస్‌బిఐ వంటి షేర్లు నష్టపోవడమూ ప్రతికూల ప్రభావం చూపింది. సెన్సెక్స్ చివరికి 671.15 పాయింట్లు నష్టపోయి 59,135.13 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 176.70 పాయింట్లు క్షీణించి 7,412.90 పాయింట్ల వద్ద ముగిసింది. టాటా మోటార్స్, ఎన్‌టిపిసి, మారుతి సుజుకీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, సన్‌ఫార్మా, టైటాన్, టెక్ మహీంద్రా, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐబ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి, రిలయన్స్ ఇండస్ట్రీస్, కోటక్‌మహీంద్రాబ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అదానీ గ్రూప్ షేర్లు శుక్రవారం మిశ్రమంగా ముగిసాయి. అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ గ్రీన్, అదానీ టోటల్ అప్పుల్ సర్క్యూట్‌ని తాకాయి. అదానీ పవర్ 4.59 శాతం పెరిగాయి. ఎసిసి, అంబుజాసిమెంట్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీవిల్మర్, ఎన్‌డిటివి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## రూ.10వేల నోట్లు ముద్రించి నిలిపివేసిన ఆర్‌బిఐ

**న్యూఢిల్లీ, మార్చి 10:** మనం చిన్నప్పటి నుంచి ఐదుపైసల కాయిన్ నుంచి 10 రూపాయల కాయిన్ వరకు చూసే ఉంటాం. ఇక నోట్ల విషయానికి వస్తే, రూపాయి నోటు నుంచి రెండు వేల రూపాయల నోటు వరకు చూశాం. ఇప్పుడు అంతకన్నా పెద్ద నోటు అంటే 10వేల రూపాయల నోటు చూడబోతున్నాం. అయితే కొన్నేండ్ల క్రితం రూ.10వేల నోటుని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ముద్రించింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఒకానొక సమయంలో ఈ నోటుని ముద్రించి మళ్లీ ఆపేసినట్లు తెలిసింది. అయినా రిజర్వ్ బ్యాంకు ఎందుకు ఆ నోటును ముద్రించింది, ఎందుకు రద్దు చేసింది, ఆ నోటు ఎప్పుడు ముద్రించారు అనే విషయాన్ని తెలుసుకుందాం. భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా 1938 సంవత్సరంలో రూ.10వేల నోటను ముద్రించింది. ముద్రించిన ఎనిమిది సంవత్సరాలకే అంటే 1946 జనవరిలో డీమోనిటైజ్ చేశారు. మళ్లీ ఎనిమిది సంవత్సరాలకు అంటే 1954 సంవత్సరంలో రూ.10వేల నోట్లను ముద్రించడం ప్రారంభించింది. 24యేళ్ల పాటు చలామణిలో ఉన్న పదివేల రూపాయల నోట్లని చివరగా 1978లో రద్దు చేశారు. ఈ నోట్లు చివరగా 1978లో రద్దు చేశారు. ఈ నోట్లు ముద్రించిన తర్వాత చిల్లర సమస్యలు, ఇతర ఆర్థిక సమస్యలు తలెత్తుతున్నాయని తెలిసి ప్రభుత్వం డీమెనిటైజ్ చేసి ముద్రణను నిలిపివేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. చాలా మంది రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కేవలం రెండు వేల రూపాయల నోటు వరకు మాత్రమే ముద్రిస్తుందని అనుకుంటారు. కానీ 1934, సెక్షన్ 24 ప్రకారం, కేవలం రూ.2, 5, 10,20,50, 100, 200, 500, 2000, 10వేల నోట్లను ముద్రించవచ్చు. అయితే ముద్రించే హక్కు ఉంది కదా అని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విచ్చలవిడిగా నోట్లను ముద్రించదు. ఆ తర్వాత ప్రభుత్వ అనుమతితో నిబంధనలను అనుసరిస్తూ కరెన్సీని ముద్రి స్తుంది. అయితే కేంద్ర ప్రభుత్వం కూడా తుదినిర్ణయం తీసుకోవడానికి ముందు ఆర్‌బిఐతో చర్చిస్తుంది. ఆర్థిక లోటు, వృద్ధిరేటు, జిడిపి ఇతర అంశాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం, ఆర్‌బిఐ ఎంత కరెన్సీ ముదించాలో నిర్ణయించుకుంటారు. ఎంత పెద్ద బ్యాంకు అయినా నోట్లు ముద్రించే విషయంలో తుది నిర్ణయం తీసుకునేది మాత్రం కేంద్ర ప్రభుత్వమే. ఇక కరెన్సీని ఎక్కువగా ముద్రిస్తే ఆర్థికవ్యవస్థ దెబ్బతింటుంది. ద్రవ్యోల్బణం రేటు గణనీయంగా పెరుగుతుంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.